ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు

fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-12-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 326, పేజీలు : 12 వెల : 6.50


## రైల్వేబోర్డు ఛైర్మన్‌గా అనిల్‌కుమార్ లహోటి

2లో

## 'కల్యాణ రాజ్య ప్రగతిపక్ష' గాలి జనార్దన్ రెడ్డి కొత్త పార్టీ



## ప్రముఖ నటుడు చలపతి రావు కన్నుమూత

### టాలీవుడ్‌లో మరో విషాదం

### నివాళులర్పించిన సినీ, రాజకీయ ప్రముఖులు

### బుధవారం అంత్యక్రియలు

**హైదరబాద్,డిసెంబరు 25,ప్రభాతవార్త:** సినిమా ఇండస్ట్రీలో మరో విషాదం నెలకొంది. సీనియర్ నటుడు తమ్మారెడ్డి చలపతిరావు (78) కన్నుమూశారు. ఆదివారంతెల్లవారుజామున హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండె పోటుతో తుదిశ్వాస విడిచారు. రెండు ≫2

## బిఎఫ్-7 తీవ్రత భారత్‌లో తక్కువే!

**హైదరాబాద్, డిసెంబరు 25:** చైనాతోపాటు ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్ బిఎఫ్ 7 వేరియంట్ తీవ్రత భారత్‌లో ఉండకపోవచ్చని సెంటర్ ఫర్ సెల్యూలార్ అండ్ మాలిక్యులార్ బయోలజీ (సిసిఎంబి) డైరెక్టర్ వినయ్ కె నంది కూరి తెలిపారు. భారత్‌లో ఇప్పటికే 'సామూహిక రోగ నిరోధకత (హెర్డ్ ≫2

## అమృత్ కాల్ మొదలైంది..

### 2022 ఎంతో అద్భుతం

### ప్రపంచంలో ఐదవ ఆర్థిక వ్యవస్థగా భారత్

### కరోనా జాగ్రత్తలు పాటించండి..

### 'మన్‌కి బాత్'లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** చైనా, జపాన్, దక్షిణకొరియా, థాయ్‌లాండ్, అమెరికాసహా పలు దేశాల్లో కరోనా వైరస్ కేసులు పెరుగుతున్నందున అప్రమత్తంగా ఉండాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్రమోడీ సూచించారు. క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకలను జరుపుకునేందుకు వెళ్తున్నవారు కరోనా బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధాని సూచించారు. మాస్కులు, ధరించడం, చేతులు కడుక్కోవడం, భౌతిక దూరంలాంటి ప్రొటోకాల్స్ పాటించాలని ప్రధాని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఈ ఏడాది చివరి మన్‌కీ బాత్‌లో ప్రధాని దేశ ప్రజలనుద్దేశిస్తూ ప్రసంగించారు.

దేశ ప్రజలకు 220 కోట్లకుపైగా వ్యాక్సినేషన్ డోసులు పంపిణీ చేయడం ద్వారా ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపును సాధించామని ప్రధాని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఐదోస్థానానికి చేరామని ప్రధాని తెలిపారు. ఎగుమతుల విషయంలోనూ 400 బిలియన్ డాలర్ల మేజిక్ ఫిగర్‌ను సాధించామన్నారు. 2022 ఎంతో అద్భుతమైన సంవత్సరమని, 75 ఏళ్ల స్వాతంత్ర్య దినోత్సవాలతో అమృత్‌కాల్ మొదలైందని, దేశం శీఘ్రగతిన పురోగమిస్తున్నదని, ప్రపంచం ≫2

# వైద్యవిద్యలో సంస్కరణలు

- ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజి
- రూ. 2050 కోట్లతో కొత్త వైద్య కళాశాలల నిర్మాణం
- విలేజి క్లినిక్‌లలో 24x 7 ప్రధాన వైద్య సర్వీసులు: సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వైద్యవిద్యారంగంలో ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపట్టింది. దాదాపు ప్రతి జిల్లాకు (పార్లమెంటరీ నియోజకవర్గం) ఒక్కటి చొప్పున వైద్య కళాశాలలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టింది. ఆధునిక వైద్య ఆరోగ్య సేవలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకునివచ్చే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నూతన వైద్యకళాశాలు,నర్సింగ్ కళాశాల నిర్మాణానికి సంబంధించి సిఎం జగన్ అధికారులకు కీలక మార్గదర్శనం చేస్తున్నారు.స్థల సేకరణతో పాటు ఇతర సాంకేతిక అంశాలను పూర్తి చేసుకుని నిర్మాణ దశకు చేరుకున్న మెడికల్ కాలేజీలను వచ్చే వైద్యవిద్యా సంవత్సరానికి అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం జగన్ ఆదేశించారు. ఈ క్రమంలో వైద్య విద్యా బోధనాస్పత్రులను రాష్ట్రం మొత్తమ్మీద ఇప్పుడున్న మెడికల్ కాలేజీలతో కలిపి 27వరకు నిర్మిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో నూతన వైద్యకళాశాలల నిర్మాణానికి రూ.2050 కోట్లుకు పరిపాలనా అనుమతులను ప్రభుత్వం ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ఎడ్యుకేషన్, రీసెర్చ్ కార్పోరేషన్ (ఏపీఎంఈఆర్‌సీ) ఏర్పాటుపై ఆర్డినెన్స్ జారీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తదనుగుణ కార్యచరణను చేపట్టింది. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రులు, నర్సింగ్ కాలేజీలను బలోపేతం చేసే చర్యలను ఈ కార్పోరేషన్ చేపడుతుంది. కొత్తవైద్యకళాశాలు, ఆస్పత్రులు, నర్సింగ్ కళాశాల నిర్మాణాన్ని ఈ కార్పోరేషన్ చేపడుతుంది. ఈ తాజా కార్యచరణపై నిత్య పర్యవేక్షణ చర్యల్లో భాగంగా సిఎం జగన్ ఆదివారం అధికారులను సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయా మెడికల్ కళాశాలలు, ఆస్పత్రుల ఆధునీకరణ పనుల్లో వేగం పెరగాలన్నారు. మనం నిర్దేశించుకున్న కాలవ్యవధిలో అవి పూర్తి కావాల్సివుందన్నారు.రూ.16000కోట్ల వ్యయం చేసి, "నాడు,నేడు" కార్యక్రమం ద్వారా ≫2

# నేటి నుంచి టీచర్ల ఆందోళన

## వేతనాలు, పెన్షన్లలో జాప్యంపై ఆవేదన

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** వేతనాలు,పెన్షన్లు చెల్లింపులో జాప్యం. సిపిఎ రద్దు హామీ అమలులో విఫలం అంశాలతో పాటు పలు ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఉపాధ్యాయులు ఎపిలో ఈ నెల 26 నుంచి శాంతియుత ఆందోళన చేపట్టానున్నారు.గతంలో ఎన్నడు లేని రీతిలో ఉద్యోగులకు వేతనాలు, పెన్షనులు ఇవ్వడంలో ఆర్థిక కారణాలు చూపి జాప్యం చేయడాన్ని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ (ఏపీటీఎఫ్) తమ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై వత్తిడిని పెంచాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే ఏపీటీఎఫ్ నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను నిర్వహించాలని ఉపాధ్యాయులకు పిలుపు నిచ్చింది.

ఈ ఆందోళనను శాంతియుతంగా జరపాలని, ఆయా జిల్లా కలెక్టర్లుకు వినతి పత్రాలు ఇవ్వాలని వెల్లడించింది.ఈ ఆందోళన దశలవారిగా ఏపీటీఎఫ్ కొనసాగిస్తోంది. ప్రభుత్వం ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలకు ముగింపు చెప్పాలని ఏపీటీఎఫ్ విజ్ఞప్తి చేస్తుంది.ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు కనీసంగా ప్రతి నెల వేతనాలు, పెన్షన్‌లు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతన్నారు. తాము శాంతియుతంగా ఆందోళన చేసే ఆలోచనలో ముందుకు అడుగులు వేస్తున్న తమపై పోలీసులు బెదిరింపు వైఖరిని అవలంభిస్తున్నారని ఎపీటీఎఫ్ నాయకులు ఆరోపించారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు ఆందోళన చేస్తామన్నారు.

# అమెరికాను కుదిపేస్తున్న మంచు తుఫాను

## 60శాతం మంది ప్రజలు అతలాకుతలం

**వాషింగ్టన్, డిసెంబరు 25:** అమెరికాను కుదిపేస్తున్న మంచుతుపాను సుమారు 60శాతం జనాభాకు తీరనికష్టాలు తెచ్చిపెడుతోంది. ఇప్పటివరకూ సుమారు 18 మంది చనిపోయారు. విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. వేలాదిమంది ఇళ్లకు, వ్యాపారసంస్థలు కూడా విద్యుత్‌లేక తీవ్రసమస్యలు ఎదుర్కొంటున్నారు. కెనడాకు సమీపంలోని గ్రేట్‌లేక్స్‌నుంచి రియోగ్రాండీ వరకూ మెక్సికో సరిహద్దు వెంబడి మరింత ఉధృతంగా ఉంది. అమెరికాలోని సుమారు 60శాతం జనాభా ఈ మంచుతుఫాను హెచ్చరికలతో సతమతం అవుతున్నారు. ఉష్ణోగ్రతలు అత్యంత కనిష్టస్థాయికి పడిపోయాయి. సుమారు 2360 దేశీయ అంతర్జాతీయ విమాన సర్వీసులు ఒక్కరోజే రద్దుచేసారు. మంచుతుపానుకు అక్కడి వాతావరణ శాస్త్రవేత్తలు బాంబ్‌సైక్లోన్‌గా పేరుపెట్టారు. వెనువెంటనే తీవ్రస్థాయి తుపానుగామారుతుందని, పెద్దపెద్ద సరస్సులువెంబడి ఏర్పడుతుందని, రానురాను విపరీతమైన మంచుతోకూడిన గాలులు వీస్తాయని హెచ్చరించింది. 29 గంటలపాటు అమెరికాలోఈ ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరా నిలిచిపోయింది. దీనితో కార్లను స్టార్ట్‌చేసి ఫోన్లను ఛార్జింగ్ చేసుకుంటున్నట్లు నివాసితులు పేర్కొంటున్నారు. నార్త్ కరోలినాలో 1.60 లక్షలమంది కష్టమర్లు విద్యుత్ లేకుండానే గడిపారు. ఇదేపరిస్థితి కొనసాగితే ఇక దైనందిన జీవితం కూడా కష్టమేనని పేర్కొంటున్నారు.






వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ హరిచందన్

## శాంతి, ప్రేమల అంతరార్థం
# తెలిపిన మహనీయుడు
### క్రీస్తును ప్రస్తుతించిన గవర్నర్ హరిచందన్

విజయవాడ, డిసెంబరు25, (ప్రభాతవార్త ప్రతినిధి): శాంతి, సమాధానం, ప్రేమ, కరుణల్లోని అంతర్యాన్ని విశ్వానికి అందించిన మహనీయుడు క్రీస్తు అని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదరులకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం రాజభవన్‌నుంచి క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రత్యేకంగా వేడుకలను చేసారు. క్రిస్మస్ ఉత్సవాల్లో భాగంగా భారీ కేక్‌ను కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, కరుణ, సహనం, ప్రేమలు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఏసు క్రీస్తు ప్రభువన్నారు. విశ్వమానవికి ఆయన మంచి శాంతి సందేశం అందించారన్నారు. ప్రజందరూ సంఘటితంగా ఉండాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ అంటే యేసు ప్రభువును జ్ఞాపకం చేసుకునే సమయమన్నారు. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలుకొలుపుతూ యేసు బోధనలు ఆదరించే సందర్భం. ధర్మం, విశ్వాసపూరితమైన గమనానికి యేసుక్రీస్తు జీవనం మనందరికీ ప్రేరణనిస్తుందన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రపంచంలో శాంతి, సామరస్యం కోసం ప్రార్థిస్తున్నాన్నట్లు తెలిపారు. కరోనా ముప్పు ఇప్పటికి పొంచి వుందన్నారు. సాంఘీక దూరాన్ని పాటించడం, మాస్కు ధరించి పండుగ జరుపుకోవాలని సూచించారు. "అందరికీ హ్యాపీ మెరి క్రిస్మస్ శుభాకాంక్షలు" గవర్నర్ గౌరవ బిశ్వభూషణ్ హరిచందన్ సందేశంలో వివరిగా పేర్కొన్నారు. జాన్‌వెస్లీ క్రీస్తు గీతాన్ని ఆలపించగా బిషప్ రాజారావు సువర్తమానం తెలిపారు.

## అమృత్ కాల్ మొదలైంది..

≫లోనే ఐదో ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ప్రధాని పేర్కొన్నారు. మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి జయంతి రోజున ప్రజలతో మాట్లాడటం తనకు ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. వచ్చే ఏడాది జి 20 సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడంతోపాటు, యోగా, ఆయుర్వేదం, తదితర అంశాలను ప్రధాని ప్రస్తావించారు. వచ్చే ఏడాది జి 20 సమావేశాలకు భారత్ ఆతిథ్యం ఇవ్వడాన్ని ఎంతో గొప్పగా భావిస్తున్నా మన్నారు. సత్యానికి సాక్ష్యం అక్కరలేదన్న నానుడిని ప్రస్తావిస్తూ..ప్రత్యక్షంగా చూసినదానికి ఎలాంటి ఆధారం అవసరంలేదన్నారు. కానీ, ఆధునిక వైద్యశాస్త్రంలో మాత్రం ఆధారాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ముంబయిలోని టాటా మెమోరియల్ కేంద్రాన్ని ప్రధాని ప్రశంసించారు. ఆ పరిశోధనా కేంద్రం చేసిన అధ్యయనంలో రొమ్ము క్యాన్సర్ నివారణలో యోగా మంచి ఫలితం ఇచ్చిందని..అయితే, దానికి శాస్త్రీయ ఆధారం లేదని ప్రధాని అన్నారు. ఇటీవల గోవాలో నిర్వహించిన ఆయుర్వేద కాంగ్రెస్‌లో తాను ఎవిడెన్స్ బేస్డ్ రీసెర్చ్ గురించి ప్రస్తావించానని ప్రధాని గుర్తు చేశారు.

# వైద్యవిద్యలో సంస్కరణలు

≫ ఆస్పత్రుల రూపురేఖల్లో మార్పులు తీసుకుని వస్తామని ప్రకటించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలనుంచి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రులు జీజీహెచ్‌లను ఆధునీకరిస్తామని తెలిపారు. ఇదే సందర్భంలో ఇప్పటికే అందుబాటులో వున్న ప్రభుత్వ వైద్యకళాశాలల రూపురేఖల్లో మార్పులతో పాటు, ఆధునిక వసతులు అందుబాటులోకి తీసుకుని వస్తామని వెల్లడించారు. నర్సింగ్ కళాశాలలను అభివృద్ధి పరుస్తామన్నారు. వైద్యవిద్యను మరింత నాణ్యతగా అందించేందుకు వీలుగా రాష్ట్రంలో మూడు వైద్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉన్నట్లు తెలిపారు. మూడు వైద్య విశ్వవిద్యాలయాలు ఉండటం వలన ఆయా ప్రాంతాల్లో వైద్యకళాశాల మానిటరింగ్‌తో పాటు, పలు ఆరోగ్య, వైద్యపరమైన ప్రయోజనాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేసారు. ప్రతి ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ స్టాండర్డ్స్‌తో 500 రకాలకుపైగా మందులు అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు ముఖ్యమంత్రి జగన్ వివరించారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు వైద్యవిద్య, సేవల అందించేందుకు వీలుగా పార్లమెంటరీ నియోజకవర్గానికి ఒక వైద్యకళాశాలను, అనుసంధానంగా బోధనాస్పత్రిని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇప్పటికే ప్రకటించారు. 24గంటలు అందుబాటులో ఉండేవిధంగా విలేజ్ క్లినిక్‌లు నిర్మిస్తున్నామని, ఇందుకు రూ.4000 కోట్లకుపైగా అవుతుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. గ్రామ స్థాయిలో మందులు అందించేందుకు ధర్మల్ బాక్సులతో కూడిన మోటారు బైకులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే ఇవి ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోకి అందుబాటులోకి వచ్చాయి. బోదకాలు, పక్షవాతం, ప్రమాదాల కారణంగా వీల్‌చైర్, మంచానికి పరిమితమైన వారికి రూ.5000లు ఆర్థిక సహాయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా అందిస్తున్నారు. క్యాన్సర్‌కు సంబంధించిన అన్ని రకాల వ్యాధులు ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వచ్చింది. ఈ క్రమంలోనే లెప్రసీ రోగులకు రూ.3000లు నెలకు అందిస్తోంది. డాక్టర్ టెలిమెడిసిన్ కార్యక్రమాన్ని ప్రారంభించి, 14410 టోల్‌ఫ్రీ నెంబరుకు మిస్డ్‌కాల్ ఇస్తే ఫోన్‌లోనే వైద్యసేవలు, ఇంటి వద్దకే మందులు అందుబాటులోకి వస్తున్నాయి. వీటన్నింటితో పాటుగా ఉద్దానంప్రాంతంలో రూ.50కోట్లుతో కిడ్నీ వ్యాధి గ్రస్తుల కోసం ప్రత్యేక వైద్యశాలను నిర్మించడంతో పాటుగా, ప్రతి జిల్లా ఆస్పత్రి, ఏరియా, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో దయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పలు పర్యాయాలు స్పష్టం చేసారు. వైద్యఆరోగ్య రంగానికి సంబంధించి భారీగా నిధులు కేటాయించి వివిధవ్యాధుల నివారణకు ఆరోగ్యశ్రీలో పలు చికిత్సల్ని అందుబాటులోకి తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందులో భాగానే అన్ని ప్రాంతాలకు వైద్యవిద్యతో పాటుగా బోధనాస్పత్రుల ద్వారా వైద్యసేవలను అందిస్తామని చెప్పారు. ఆయా వైద్యకళాశాల నిర్మాణాన్ని ఈ ఏడాదే ప్రారంభించిన నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేస్తామని స్పష్టం చేసారు. ఈ నేపథ్యంలోనే నూతనంగా నిర్మించే మెడికల్ కాలేజీ కోసం ప్రభుత్వం రూ.2050కోట్లకు సంబంధించిన పరిపాలనామోదం తెలిపిన విశాఖ జిల్లా గిరిజన ప్రాంతంలోని పాడేరులో మెడికల్ కాలేజీకి ఏర్పాటుకు రూ.500కోట్లు, కడప జిల్లాలోని పులివెందులలోని మెడికల్ కాలేజీకి రూ.500కోట్లు, గుంటూరు జిల్లా పిడుగురాళ్ళలో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రూ.500కోట్లు, కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రూ.550కోట్ల కోట్ల కేటాయించారు. పాడేరు, పిడుగురాళ్ళ, పులివెందుల వైద్యకళాశాలలకు ఒక్కొక్క దానికి ఎంబీబీఎస్ 100 సీట్లు, మచిలీపట్నం వైద్యకళాశాలకు 150 ఎంబీబీఎస్ సీట్లు కేటాయించారు. అమలాపురం, ఏలూరు, పిడుగురాళ్ళ, మదనపల్లి, ఆదోని, పులివెందుల వైద్యకళాశాలలకు స్థలాల సేకరణ పూర్తి కాగా, రూ.104.17కోట్లు కేటాయింపు పరిపాలనా అనుమతులు ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒకటి చొప్పున వైద్యకళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రకటించారు. ఇందుకు సంబంధించి మం త్రిమండలి సమావేశం ఆమోదం తెలిపింది. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలో వైద్యకళాశాల ఉండటం. బోధనాస్పత్రులు అందు బాటులోకి రావడం వలన ప్రజలకు కీలకమైన వైద్యసేవలు అందుతాయనే అభిప్రాయాన్ని ముఖ్యమంత్రి జగన్ వ్యక్తం చేసారు. ప్రతి వైద్యకళాశాలకు అనుసంధానంగా బోధనాస్పత్రులను అనుబంధంగా ఆధునిక సాంకేతిక ల్యాబ్‌లు ఏర్పాటు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఆయన వెల్లడించారు. దీనివలన క్యాన్సర్ వంటి జబ్బులు వచ్చినప్పుడు ఇక్కడే కీమోథెరపీ, రేడియేషన్ తదితర సదుపాయాలతో పాటు పలు ఆధునిక పరీక్షా విధానాలు అందుబాటులోకి తీసుకుని రావాలన్నది ప్రభుత్వ ఉద్దేశంగా తెలిపారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఆ వైద్యసదుపాయం అందుబాటులో లేక రోగికి ఇబ్బంది అయ్యిందనే పరిస్థితి ఉండకూడదనేదే ప్రభుత్వ ఆలోచనా విధానంగా సిఎం జగన్ స్పష్టం చేసారు. వైద్యకళాశాలలతో పాటు ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో అత్యాంత ఆధునిక విధానాలతో బీఎస్సీ నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేస్తామని సిఎం జగన్ ఇప్పటికే వెల్లడించారు. సీహెచ్‌సీల్లోను, ఏరియా ఆస్పత్రుల్లో డయాలసిస్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తుందన్నారు.



ఆదివారం పులివెందులలో క్రిస్మస్ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి కేకు కోస్తున్న సిఎం జగన్

## క్రిస్మస్ ప్రార్ధనల్లో పాల్గొన్న సిఎం జగన్

పులివెందుల, డిసెంబరు 25, ప్రభాతవార్త : పులివెందులలోని సిఎస్ఐ చర్చిలో ఆదివారం నిర్వహించిన క్రిస్మస్ ప్రార్ధనల్లో రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. చర్చికి విచ్చేసిన సిఎం జగన్‌కు ఉపాధ్యాయులు జివిన్ ఫ్లేకర్, త్యాగరాజు, తదితరులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం సీఎం జగన్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థనా కూటముల్లో పాల్గొన్నారు. కేకు కట్టించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. తల్లి విజయమ్మ, ఇతర కుటుంబ సభ్యులకు ఆయన కేకు తినిపించారు. క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీలు సమర్పించారు. చిన్నారులను సిఎం జగన్ ఆప్యాయంగా పలకరించారు.

## శాంతి సమాధానం కలిగి ఉండాలి: సిఎం జగన్

విజయవాడ, డిసెంబరు25, (ప్రభాతవార్త ప్రతినిధి): రాష్ట్రంలోని ప్రజలంతా శాంతిసమాధానం కలిగి ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆశామంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమాగుణం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశ లన్నారు. క్రీస్తుబోధనలు ఎప్పటికి మనుషులందరిని సన్మార్గంలో నడిపిస్తాయి అని సిఎం జగన్ పేర్కొన్నారు. ప్రజంతా ఐక్యంగా ఉండటం ఎంతో మంచిదన్నారు. సహోదరులంతా ఐక్యంగా ఉండటం ఎంతో సుందరమన్నారు. రాష్ట్ర ప్రజలందరికి మంచి జరిగేలా ఎల్లప్పుడు దేవుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.

## భారత్‌లో తక్కువే!

≫ ఇమ్యూనిటీ) వచ్చేసిందని ఆయన పేర్కొన్నారు. 'మనం ఇప్పటికే ఆతిపెద్ద డెల్టా వేవ్‌ను చూశాం. వ్యాక్సిన్లు కూడా తీసుకున్నాం. ఆ తర్వాత ఒమిక్రాన్ వచ్చింది. వెంటనే బూస్టర్ డోసులు తీసుకున్నాం. అందువల్ల అక్కడి పరిస్థితి ఇక్కడ తలెత్తకపోవచ్చు అని నందికూరి వివరించారు. అయితే, కొవిడ్ వ్యాప్తిని అడ్డుకునేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

### వారం - వర్జ్యం

26-12-2022 సోమవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
పుష్య మాసం, శుక్ల పక్షం, శార్వ మాల
తదియ ఉ.09-19; శ్రవణం రా.09-53
వర్జ్యం రా.01-37 ల 03-06
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:25/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 723241
2nd Prize Rs.7000/- 85736
3rd Prize Rs.3500/-
37774 37814 38203 44648 53562
61997 69780 84561 88125 93646
4th Prize Rs.200/-
0555 3467 3924 4128 4210 5110 5633
5674 9144 9746
5th Prize Rs.100/-
1400 1647 1976 3606 3866 5062 7153
7185 7761 8224
6th Prize Rs.50/-
0050 1579 3665 5262 6449 7703 9138
0062 1616 4053 5268 6629 7715 9272
0628 1632 4159 5288 6635 8090 9298
0651 1645 4239 5321 6666 8192 9326
0665 1830 4298 5374 6684 8223 9470
0705 2071 4448 5410 6959 8256 9520
0732 2146 4485 5471 7251 8272 9665
0888 2449 4520 5551 7255 8341 9690
1077 2499 4576 5675 7271 8407 9893
1148 2655 4830 5917 7313 8524 9950
1235 2659 4895 5925 7397 8604
1435 3131 4924 6200 7421 8665
1457 3465 5074 6271 7613 8765
1458 3587 5079 6365 7668 8843
1489 3604 5217 6440 7678 9030

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 292765
2nd Prize Rs.7000/- 85936
3rd Prize Rs.3500/-
09580 15592 17195 31851 45654
63311 68286 69655 70579 78405
4th Prize Rs.200/-
0687 0963 1728 4786 6121 6473 7199
8841 8859 9822
5th Prize Rs.100/-
0400 0502 1058 3876 5184 6116 7251
7306 8690 9988
6th Prize Rs.50/-
0011 0937 2521 4176 6393 7799 9190
0043 1044 2630 4285 6432 7825 9301
0169 1142 2866 4397 6567 8248 9309
0262 1179 2972 4527 6645 8407 9589
0267 1248 3011 4657 6676 8419 9622
0353 1260 3027 4666 6798 8433 9649
0433 1311 3038 4890 6916 8447 9746
0524 1549 3064 5074 6982 8512 9767
0541 1676 3404 5173 7123 8561 9811
0674 1707 3423 5634 7161 8632 9920
0719 1777 3499 5867 7228 8919
0742 2082 3597 5930 7275 8921
0782 2092 3981 6114 7288 9072
0852 2158 4066 6175 7292 9153
0933 2298 4093 6352 7361 9187

ROSA DEER SILVER SUNDAY
DrawDate on:25/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 837872
2nd Prize Rs.7000/- 15292
3rd Prize Rs.3500/-
01407 20426 28101 36786 43654
53161 57884 66365 76855 85077
4th Prize Rs.200/-
0721 1802 4605 4760 6527 6553 7711
8284 8537 8743
5th Prize Rs.100/-
0057 1084 1689 1827 2097 2696 2834
4564 5245 6470
6th Prize Rs.50/-
0037 1316 2844 4921 6467 7695 9006
0135 1357 2960 4937 6567 7813 9030
0345 1422 3182 4991 6700 7975 9356
0389 1518 3233 5047 6871 8024 9419
0481 1580 3270 5098 7091 8059 9451
0766 1885 3315 5504 7114 8119 9655
0782 2000 3523 5615 7282 8278 9762
0804 2015 3811 5696 7292 8316 9846
0826 2020 3972 5805 7330 8398 9905
0907 2029 4117 5809 7443 8578 9969
0949 2192 4320 5857 7503 8581
0967 2321 4407 5897 7531 8700
1010 2649 4582 6112 7545 8714
1155 2665 4818 6352 7560 8870
1176 2765 4861 6385 7687 8919

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 489753
2nd Prize Rs.7000/- 37786
3rd Prize Rs.3500/-
01805 07786 10516 13681 15750
36887 45187 49874 60863 76088
4th Prize Rs.200/-
0526 0942 1058 1784 2243 2768 3107
4982 6680 9812
5th Prize Rs.100/-
0209 0819 1568 2824 3331 4132 4726
8768 9224 9311
6th Prize Rs.50/-
0024 1478 2649 4456 6067 7697 9378
0244 1572 2776 4459 6081 7764 9389
0286 1811 2933 4516 6152 7838 9450
0345 1853 2980 4582 6319 7937 9595
0390 1944 3162 4672 6384 7963 9675
0488 2041 3285 4783 6476 8186 9833
0562 2260 3418 5044 6715 8382 9904
0590 2425 3534 5142 6749 8578 9921
0767 2436 3598 5245 6824 8722 9928
0930 2442 3837 5326 6828 8806 9933
0974 2458 4008 5578 6893 8816
1014 2511 4181 5629 7152 8995
1095 2595 4187 5697 7154 9046
1193 2604 4404 5860 7332 9145
1471 2630 4419 6049 7649 9266

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:25/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 717246
2nd Prize Rs.7000/- 45306
3rd Prize Rs.3500/-
02913 10923 21049 23997 32534
43711 50869 62738 77696 79284
4th Prize Rs.200/-
0443 0776 2399 3306 4445 5423 7313
7995 8861 9580
5th Prize Rs.100/-
1334 2470 3387 3600 4977 6412 7366
7999 9425 9918
6th Prize Rs.50/-
0114 2143 4294 4990 6476 8030 9387
0233 2249 4307 5001 6488 8035 9587
0323 2467 4336 5067 6594 8237 9680
0544 2511 4345 5409 6687 8343 9696
0550 2567 4362 5422 6870 8377 9786
0554 2629 4439 5623 6889 8575 9838
0572 2646 4476 5789 6896 8722 9844
1422 2916 4503 5881 7154 8736 9910
1509 2928 4561 5928 7179 8779 9944
1554 3128 4640 5969 7409 8864 9978
1622 3223 4644 5980 7531 9017
1876 3678 4678 6064 7677 9038
1895 3729 4697 6068 7710 9057
1899 4116 4805 6235 7721 9253
2091 4132 4966 6338 7752 9297

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 457398
2nd Prize Rs.7000/- 98464
3rd Prize Rs.3500/-
03179 04159 09984 41624 46360
64222 78191 81142 92749 99794
4th Prize Rs.200/-
0495 2966 3067 3288 4624 6443 6475
6540 7192 8003
5th Prize Rs.100/-
0179 1401 1652 3871 4082 4450 5088
5672 6629 7614
6th Prize Rs.50/-
0030 0940 2382 3709 6026 7618 9272
0089 0969 2428 3866 6181 7883 9296
0112 1017 2630 3881 6219 8044 9336
0175 1058 2674 3897 6289 8109 9513
0386 1268 2725 4341 6352 8197 9619
0400 1286 2751 4368 6569 8205 9626
0470 1341 3115 4477 6590 8229 9656
0481 1426 3168 4523 6808 8257 9693
0486 1493 3273 4750 6832 8278 9931
0534 1554 3338 4998 7006 8412 9951
0550 1560 3340 5282 7013 8948
0632 1658 3459 5481 7067 9145
0782 1898 3524 5522 7092 9177
0886 2165 3626 5632 7113 9195
0913 2342 3647 5976 7258 9222

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:25/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 719605
2nd Prize Rs.7000/- 38367
3rd Prize Rs.3500/-
02398 12153 22068 45673 54615
64890 74359 83461 86938 98607
4th Prize Rs.200/-
3523 3535 4216 4330 5965 6218 6560
7098 7296 8006
5th Prize Rs.100/-
0662 1426 1822 2250 6348 6755 7377
8295 9262 9461
6th Prize Rs.50/-
0043 1504 3082 4080 5405 7316 8983
0133 1513 3161 4181 5511 7441 9093
0262 1641 3288 4225 5832 7474 9130
0283 1648 3347 4299 6093 7576 9167
0319 1909 3359 4373 6196 7611 9356
0399 2050 3361 4432 6197 7634 9483
0432 2287 3382 4511 6456 7678 9619
0440 2372 3473 4598 6665 8154 9729
0520 2414 3634 4855 6668 8306 9936
0993 2637 3709 4902 6968 8337 9984
1034 2727 3788 5046 6997 8571
1036 2837 3866 5234 7001 8573
1063 2872 3905 5240 7051 8578
1400 2928 3994 5252 7141 8768
1475 2967 4043 5278 7290 8897

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 925212
2nd Prize Rs.7000/- 27478
3rd Prize Rs.3500/-
13398 18231 25223 25535 33347
53344 56728 76126 77538 84560
4th Prize Rs.200/-
0734 2069 2764 3136 4456 4735 7240
7555 8397 9163
5th Prize Rs.100/-
0910 0937 1481 2600 3974 4468 5198
5329 5656 7517
6th Prize Rs.50/-
0088 1731 2985 4590 6021 8092 9220
0245 1754 3170 4700 6034 8161 9307
0260 1767 3206 4719 6042 8251 9338
0408 1839 3305 4762 6086 8257 9514
0415 2161 3307 5191 6099 8411 9569
0488 2252 3316 5420 6495 8510 9708
0493 2481 3483 5477 6574 8630 9798
0962 2541 3489 5523 6718 8671 9810
0971 2544 3499 5537 6828 8745 9848
0983 2686 3555 5555 7495 8775 9883
1140 2712 3648 5702 7505 8785
1376 2837 3909 5824 7550 8826
1591 2927 4048 5935 7906 8856
1609 2949 4212 5947 7969 9024
1621 2968 4213 5956 8066 9130

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:25/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 826317
2nd Prize Rs.7000/- 55223
3rd Prize Rs.3500/-
19751 24161 26671 52007 52865
59544 62008 76054 80334 91408
4th Prize Rs.200/-
0505 1037 1097 3144 4803 6112 6821
7794 8480 9269
5th Prize Rs.100/-
0733 1267 1527 2661 3086 3562 3846
6013 7677 9357
6th Prize Rs.50/-
0011 1610 3299 4995 6021 7370 8886
0222 1809 3359 5157 6067 7478 8940
0366 1924 3379 5189 6073 7657 8969
0419 1947 3399 5258 6164 7747 9359
0605 1982 3626 5259 6202 8106 9484
0840 2153 3652 5278 6365 8119 9542
0872 2186 3735 5295 6435 8120 9706
0910 2501 4421 5431 6436 8478 9911
0950 2844 4422 5432 6675 8531 9936
0964 2903 4437 5467 6772 8679 9952
1164 2932 4443 5503 6858 8711
1323 3050 4704 5577 6880 8732
1382 3095 4789 5629 7033 8771
1383 3214 4930 5680 7117 8793
1411 3278 4937 5713 7197 8812

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 137141
2nd Prize Rs.7000/- 47349
3rd Prize Rs.3500/-
05266 06737 20214 30440 31156
34383 45206 64700 72644 74539
4th Prize Rs.200/-
0897 2076 2147 2729 5017 5897 6506
6525 6706 7066
5th Prize Rs.100/-
0840 2523 3335 5008 5262 6975 8258
8474 9077 9622
6th Prize Rs.50/-
0166 1769 3593 4596 6108 6978 8990
0231 1887 3640 4641 6109 7056 9050
0270 1975 3655 4689 6117 7058 9134
0470 2046 3834 4704 6165 7100 9270
0559 2257 3899 4923 6259 7228 9288
0650 2388 3987 5048 6340 7385 9334
0795 2512 4030 5186 6542 7403 9349
1037 2623 4042 5535 6584 7474 9402
1141 2641 4173 5657 6629 8111 9733
1250 2932 4202 5700 6691 8467 9938
1454 2985 4275 5701 6701 8513
1512 3203 4348 5809 6719 8574
1581 3325 4362 5911 6784 8906
1588 3351 4414 5927 6806 8930
1599 3582 4440 6059 6896 8965

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:25/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 237950
2nd Prize Rs.7000/- 59800
3rd Prize Rs.3500/-
15720 26553 37598 48421 59117
61341 72277 72741 83800 94133
4th Prize Rs.200/-
0007 1374 2080 3174 4452 5056 6773
6946 7621 7751
5th Prize Rs.100/-
1470 1677 1759 2425 3251 5793 7927
9152 9411 9599
6th Prize Rs.50/-
0038 1303 2602 4771 6718 7756 8876
0053 1354 2683 4797 6729 7782 8908
0227 1398 2780 4831 6730 7834 9051
0398 1402 3358 4907 6738 7971 9154
0440 1417 3444 5188 6886 7973 9211
0661 1563 3471 5325 6917 8058 9341
0686 1729 3730 5335 7107 8121 9472
0783 1747 3733 5397 7162 8139 9595
0955 2008 3792 5481 7219 8216 9695
1069 2319 4014 6093 7271 8263 9713
1132 2322 4033 6281 7362 8398
1140 2417 4093 6317 7478 8655
1168 2497 4215 6512 7557 8670
1178 2520 4623 6525 7571 8725
1212 2570 4642 6533 7599 8748

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 469766
2nd Prize Rs.7000/- 93807
3rd Prize Rs.3500/-
14628 25775 36316 47511 47817
58285 69590 71243 82898 93359
4th Prize Rs.200/-
1237 2087 2554 3221 3401 3565 5104
5696 6255 9110
5th Prize Rs.100/-
0818 1672 2575 3958 6156 6717 7226
7279 8953 9407
6th Prize Rs.50/-
0195 1683 3449 5067 6393 7447 9113
0205 1847 3503 5092 6454 7452 9226
0486 1870 3534 5273 6465 7521 9270
0615 1901 3573 5303 6480 7635 9304
0622 2277 3605 5377 6602 7727 9354
0758 2373 3705 5701 6627 7974 9523
0887 2411 3772 5820 6733 7975 9598
1013 2507 3786 5966 6768 7980 9603
1058 2580 3990 5970 6820 8030 9673
1088 2630 4278 5989 7082 8239 9726
1181 2670 4442 6071 7260 8245
1360 2700 4507 6079 7267 8539
1504 2853 4646 6192 7361 8656
1588 3052 4672 6252 7381 8863
1625 3228 5062 6285 7444 8936

## రైల్వే బోర్డుచైర్మన్‌గా అనిల్‌కుమార్ లహోటి
### కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం



గుంతకల్లు రైల్వే, డిసెంబరు 25 ప్రభాతవార్త : భారతీయ రైల్వే బోర్డుచైర్మన్, సిఇఓగా అనిల్ కుమార్ లహోటినియామకాన్ని, కేంద్ర కెబినెట్ నియామకాల కమిటీ ఆమోదముద్ర వేసింది. దీంతో రానున్న 1 జనవరి 2023 నుంచి ఆయన రైల్వే బోర్డు, సిఇఓగా బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రస్తుత రైల్వే బోర్డు చైర్మన్ త్రిపాఠి ఈ నెలా ఖరులో పదవి విరమణ గావించనున్నారు. దీంతో ఆయన స్థానంలో 1984వ బ్యాచ్‌కు చెందిన భారతీయ రైల్వే ఇంజినీరింగ్ సర్వీసు క్యాడర్‌కు చెందిన, ప్రస్తుతం రైల్వే బోర్డు తాజాగా ప్రవేశ పెట్టిన ఐఆర్ఎంఎస్ సభ్యుడిగా విధులు నిర్వర్తిస్తున్న రైల్వే బోర్డు సివిల్ ఇంజినీరింగ్ విభాగం మౌలిక సదుపాయాల కల్పన రైల్వే బోర్డు సభ్యుడిగా పనిచేస్తున్న అనిల్‌కుమార్ లహోటిని, కేంద్ర కెబినెట్ నియామకాల కమిటీ, రైల్వే బోర్డులో అత్యున్నత పరిపాలన అధికార పదవి అయిన రైల్వే బోర్డు చైర్మన్/సిఇఓగా నియమించింది. అనిల్‌కుమార్ లహోటి ఈ ఏడాది జనవరి 01 నుంచి ఆగస్టు వరకు తన పదవిలో కొనసాగుతారు.

# చలపతి రావు కన్నుమూత

≫ రోజుల క్రితమే సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ మృతి చెందగా ..ఇప్పుడు చలపతి రావు ఆకస్మిక మరణంతో టాలీవుడ్ చిత్రపరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. కొంత కాలంగా చలపతిరావు అనారోగ్యంతో బాధపడుతూ నటనకు దూరంగా ఉంటున్నారు. కాగా చలపతి రావు మృతి చెందిన విషయం తెలియగానే పలువురు సినీరాజకీయ ప్రముఖులు ఆయన ఇంటికి చేరకుని భౌతిక కాయానికి నివాళ్ళు అర్పించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, ఎంపి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, జీవితా రాజశేఖర్, నరేష్, నిర్మాత సురేష్‌బాబు, అశోక్, నటి అన్నపూర్ణతో పాటు పలువురునివాళులర్పించారు. కాగా చలపతిరావుకు ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. కుమారుడు రవిబాబు దర్శకుడు, నటుడు, నిర్మాతగా ఉన్నారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన కుమారుడు రవిబాబు ఇంట్లో చలపతిరావు ఉంటున్నారు. తనతండ్రి చలపతిరావు గుండెపోటుతో మరణించినట్లు ఆయన కుమారుడు రవిబాబు తెలిపారు.

**సీనియర్ ఎన్టీఆర్‌తో ప్రత్యేక అనుబంధం ..**

1944మే 8న కృష్ణాజిల్లా పామర్రు మండలం బల్లిపర్రులో జన్మించిన చలపతిరావు ..ఎన్టీఆర్ ప్రోత్సాహంతో సినీరంగంలోకి అడుగుపెట్టారు. నటుడు నిర్మాతగా గుర్తింపు పొందారు. 1500 చిత్రాల్లో ఆయన నటించారు. సీనియర్ ఎన్టీఆర్‌తో చలపతిరావుకు ప్రత్యేక అనుబంధంఉంది. యమగోల, యుగపురుషుడు, డ్రైవర్ రాముడు, అక్బర్ సలీమ్ అనార్కలి, భలే కృష్ణుడు, సరదారాముడు, జస్టిస్ చౌదరి, బొబ్బిలి పులి, చట్టంతో పోరాటం, దొంగరాముడు, అల్లరిఅల్లుడు, అల్లరి, నిన్నే పెళ్లాడుతా, నువ్వేకావాలి, సింహాద్రి, బన్నీ, బొమ్మరిల్లు, అరుంధతి, సింహా, దమ్ము, లెజెండ్ ..ఇలా ఎన్నో వందల చిత్రాల్లో చలపతిరావు కీలకపాత్రలు పోషించారు. గతేడాది విడుదలైన బంగార్రాజు తర్వాత చలపతిరావు వెండితెరపై కనిపించలేదు.

**బుధవారం మహాప్రస్థానంలో అంత్యక్రియలు ..**

చలపతిరావు కుమార్తె అమెరికా నుంచి వచ్చిన తర్వాత బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అభిమానుల సందర్శనార్థం ఆదివారం మధ్యాహ్నం వరకు రవిబాబు ఇంట్లేనే ఉంచారు. మధ్యాహ్నం 3గంటల తర్వాత మహాప్రస్థానానికి తీసుకెళ్లి అక్కడి ఫ్రిజర్‌లో ఉంచారు. బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# కల్యాణ రాజ్య ప్రగతిపక్ష
## గాలి జనార్ధన్ రెడ్డి కొత్తపార్టీ

బళ్లారి, డిసెంబరు 25: కర్ణాటక రాజకీయాల్లో కీలక పరిణామాలు శరవేగంగా చోటుచేసుకుంటున్నాయి. ప్రముఖ మైనింగ్ వ్యాపారి, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్‌రెడ్డి కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. "కల్యాణరాజ్యప్రగతిపక్షపార్టీ' పేరుతో కొత్తపార్టీని పెడుతున్నట్లు ఆదివారం బెంగళూరులోని తన నివాసంలో వెల్లడించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలనుంచే తమ పార్టీ పోటీకి దిగుతుందన్నారు. కొత్తపార్టీద్వారా తన సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెడుతున్నట్లు ప్రకటించారు. ఆయన గంగావతి నియోజకవర్గంనుంచి కూడాపోటీచేస్తానని స్పష్టత ఇచ్చారు. గంగావతిలో తాను ఇల్లుకూడా కట్టుకున్నట్లు చెప్పారు. అక్కడే తనకు ఓటుహక్కు ఉందని, కర్ణాటక రాష్ట్ర సంక్షేమమే తన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి వెళ్లేలా పార్టీని నిర్మిస్తానని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ముందుకు ఉవెళ్లాలనినిర్ణయించుకున్నట్లు చెప్పారు. పోటీచేసే నియోజకవర్గాలు, పార్టీ మేనిఫెస్టోను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. తమ పార్టీ కర్ణాటక ప్రజల హృదయాలను గెలుస్తుందని ధీమాగా చెప్పారు. గాలి జనార్ధన్‌రెడ్డి బిజెపికి రాజీనామాచేసి కొత్త పార్టీపెట్టడంపై రకరకాల వాదనలున్నాయి.

### వార్తాఫలం

**మేషం:** ప్రారంభించిన పనులు వాయిదా పడతాయి. వాహన యోగం.

**వృషభం:** ధార్మిక చింతన బలపడుతుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**మిథునం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. స్త్రీలకు స్థిరాస్తి లభిస్తుంది.

**కర్కాటకం:** ఆలోచనలు ఫలిస్తాయి. కుటుంబంలో కలతలకు అవకాశం.

**సింహం:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

**కన్య:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభదాయకం.

**తుల:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

**వృశ్చికం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా వేస్తారు.


**ధనుస్సు:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**కుంభం:** సంయమనంతో వ్యవహరిస్తారు. విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మీనం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
66.17 కోట్లు
మరణాలు-66.85 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 226
మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 13
మృతులు -0

# మంత్రి ఆదిమూలపు సురేష్‌కు మాతృవియోగం

## -జార్జి విద్యాసంస్థల చైర్మన్ తెరిసమ్మ కన్నుమూత

**ఒంగోలు, డిసెంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు మాతృవియోగం సంభవించింది. ఎపి మంత్రి సురేష్ మాతృమూర్తి చెరుకూరి తెరిసమ్మ సోమవారం తెల్లవారుజామున కన్నుమూశారు. కొద్ది రోజులుగా ఆమె అస్వస్థతకు లోనయ్యారు. ఉపాధ్యాయ వృత్తిలో వేలాది మంది విద్యార్థులను తీర్చిదిద్దిన తెరిసమ్మ ఆమె భర్త దివంగత డాక్టర్ శామ్యూల్ జార్జి అంచెలంచెలుగా విద్యాసంస్థల అధినేతగా ఎదిగారు. భర్త డాక్టర్ శామ్యూల్ జార్జితో కలిసి పశ్చిమ ప్రాంతంలోని పలుపాఠశాలల్లో ఉపాధ్యాయురాలిగా తెరిసమ్మ పనిచేశారు. మార్కాపురం టౌన్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా ఆ పాఠశాల అభివృద్ధికి తెరిసమ్మ ఎనలేని కృషిచేశారు.. ఉపాధ్యాయ వృత్తిలో ఆమె విశేష సేవలు అందించారు. కర్నూలు, ప్రకాశం జిల్లాల్లో విద్యాసంస్థలను నెలకొల్పి విద్యాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేశారు.


చెరుకూరి తెరిసమ్మ (ఫైల్‌ఫోటో)

పేదవిద్యార్థులకు ఉన్నత విద్యను అందించి జిల్లాల్లో అద్భుతంగా నిలిచారు. పశ్చిమ ప్రాంతంలో నర్సింగ్ , బిఫార్మశీ, ఇంజనీరింగ్ విద్యను అందుబాటులో తీసుకొచ్చి ఆయా ప్రాంత విద్యార్థుల విద్యాభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. భర్త డాక్టర్ అత్త శామ్యూల్ జార్జి మృతి తర్వాత విద్యాసంస్థల చైర్మన్‌గా తెరిసమ్మ వ్యవహరించారు. కొంతకాలంగా అనారోగ్యానికి గురైన తెరిసమ్మ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్దకుమారుడు డాక్టర్ ఆదిమూలపు సురేష్ రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. చిన్నకుమారుడు డాక్టర్ సతీష్ విద్యాసంస్థల కార్యదర్శిగా ఉన్నారు. కాగా తెరిసమ్మ మృతితో కర్నూలు, ఇటు పశ్చిమ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి. తెరిసమ్మ భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి సోమవారం ఉదయం మార్కాపురం పట్టణంలోని స్వగృహానికి తీసుకురానున్నారు.

# హడలెత్తించి.. చిక్కిన చిరుత

**తిరుపతి,డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నగర శివార్లలోని ఎస్వీ వెటర్నరీ విశ్వ విద్యాలయం పరిసరాల్లో పదిరోజులుగా చిరుతపులి సంచారంతో స్థానికులు, వెటర్నరీ విశ్వవిద్యాలయం విద్యార్థులు హడలిపోయారు. చిరుత విశ్వవిద్యా లయం ప్రాంగణంలోని పచ్చని చెట్లమధ్య, సమీపం లోని కొండపరిసరాల్లో నక్కి ఉండటం, ఉదయం, సాయంత్రం వేళల్లో జనావాసాల్లోకి వస్తుండటం కనిపిస్తోంది. చిరుతపులి సంచారంతో పదిరోజు లుగా సాయంత్రం వేళ బయటకు రావాలంటే హడలిపోతున్నారు. దీనిపై అందిన సమాచారంతో అటవీశాఖ అధికారులు సిసి కెమెరాల పుటేజీని గమనించి, చిరుత సంచరించే సమయం, ఎటువైపు నుంచి వస్తుందనేది స్పష్టంగా పరిశీలించారు. శనివారం రాత్రి నుంచి రెండు ప్రాంతాల్లో బోనులు ఏర్పాటుచేసి, చిరుత కోసం వలపన్నారు. ఆది వారం ఉదయం రెండు సార్లు చిరుత సంచరించినా బోనుల ఏర్పాటువైపు రాలేదు. మధ్యాహ్నం బోను వైపు రావడంతో ఒక బోనులో చిక్కింది. పట్టుబడిన చిరుతను అటవీ అధికారులు మళ్లీ శేషాచలం అడవు ల్లోనే వదలిపెట్టారు.




శ్రీకాళహస్తి ఆలయంలో కాలసర్పదోష పూజలు జరుపుకుంటున్న కేంద్ర మంత్రి ఆర్‌కె.సింగ్

# శ్రీకాళహస్తిలో కేంద్ర మంత్రి కాలసర్పదోష పూజలు

**శ్రీకాళహస్తి,డిసెంబరు 25 ప్రభాతవార్త:** కేంద్ర విద్యుత్‌శాఖ సహాయ మంత్రి ఆర్‌కె సింగ్ ఆదివారం కుటుంబసభ్యులతో స్వయంభువు శ్రీకాళహస్తీశ్వరుని సేవలో పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారథ్యంలో స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలు జరుపుకున్నారు. వారికి ప్రత్యేక పూజల టిక్కెట్లు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని ఆలయం ఎదురుగా వేదపండితులు రాహుకేతుదోష నివారణ పూజలను జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు.

**ఇంత మంచి ఆలయం చూడలేదు:**

శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి, కాలసర్పదోష నివారణ పూజలు, మహాన్యాపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించుకొనుటకు వచ్చిన మంత్రి కుటుంబ సభ్యులు ఆలయంలోని రాతి కట్టడం, శిల్ప కళకు సంబంధించి పరిశీలిలించి అవాక్కయ్యారు. ఇంత చక్కటి ఆలయం తాను ఎక్కడా చూడలేదని మంత్రి వ్యాఖ్యానించారు. ఇంతటి శిల్ప కళ ఉన్న ఆలయానికి కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇక ఇక్కడి ఆలయాన్ని నిర్వహిస్తున్న అధికారులు ఎంతోచొరవ చూపుతున్నారని ప్రశంసించారు. మంత్రి సింగ్‌కు శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి ఆలయ చరిత్రను ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి, అలాగే ఆలయంలో తాను స్వతహాగా ఏర్పాటు చేసిన అంశాలను వివరించారు. అంతేకాక ఇక్కడి ఆలయానికి రోజూ వస్తున్న భక్తుల సంఖ్యను వివరించారు. ఇక్కడ మాస్టర్‌ప్లాన్‌కు సంబంధించి మంత్రికి వివరించారు.

**ప్రత్యేకాశీర్వచనాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసిన కేంద్ర విద్యుత్ సహాయ మంత్రి సింగ్‌కు దక్షిణామూర్తి ఆలయం వద్ద వేదపండితులతో ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దారుశిల్పాన్ని బహూకరించారు. ఏర్పాట్లను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్ పెక్టర్లు హరియాదవ్, శ్రీనివాసులు రాజు, సురేష్‌రెడ్డి తదితరులు పర్యవేక్షించారు.

# రాహుకేతుదోష పూజల్లో మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే


శివయ్య సన్నిధిలో పూజలు జరుపుకుంటున్న మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే

**శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతు దోష నివారణ పూజలకు భక్తుల నుంచే కాకుండా విఐపిల నుంచికూడా స్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే కుటుంబసమేతంగా విచ్చేసారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి స్వాగతంపలికారు. కాగాదక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు, ఎసి మల్లికార్జున్ ప్రసాద్ సారథ్యంలో వేద పండితులతో ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. కుంబ్లే కుటుంబ సభ్యులు ఇక్కడి ఆలయంలో నిర్వహించే కాలసర్ప దోష నివారణ పూజలను జరిపించుకోవాలని కోరారు. వెంటనే శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి వారికి విఐపి టిక్కెట్టు రూ.5వేలు టిక్కెట్టు కొనుగోలు చేసి సహస్రలింగేశ్వరుని వద్ద రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేసారు. శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రత్యేంగా దారుశిల్పాన్ని అందించారు. ఆలయం తరఫున ఇఓ వికె సాగర్ బాబు స్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని అందించారు.

### పదిరోజుల వైకుంఠద్వార దర్శనానికి

## కొవిడ్ నెగిటివ్, వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ తప్పనిసరి !

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచవ్యాప్తంగా మళ్ళీ కోవిడ్ 19 నాల్గవ దశ వ్యాప్తి తీవ్రమవుతున్న హెచ్చరికలతో ప్రపంచ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 2023 జనవరి 2వతేదీ నుంచి 11వరకు పదిరోజులపాటు కల్పించనున్న వైకుంఠ ద్వార దర్శనానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులు వేయించుకున్న సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. అంతేగాక వ్యాక్సినేషన్ సర్టిఫికెట్ లేని భక్తులు దర్శనానికి వచ్చే 48గంటల ముందు కోవిడ్ నెగిటివ్ సర్టిఫికెట్ తీసుకురావాలని సూచిస్తున్నారు. జనవరి 1వతేదీ నూతన ఆంగ్ల సంవత్సరం, 2వతేదీ వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు విచ్చేయనున్న వేలాదిమంది భక్తులు, వివిఐపిలు, విఐపి భక్తులు ఈ నిబంధనలను పాటించాలని విజ్ఞప్తి చేసింది. తప్పనిసరిగా మాస్క్‌కూడా ధరించాలని చెబు తున్నారు. ఇప్పటికే పదిరోజుల వైకుంఠద్వార దర్శ నాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆన్‌లైన్‌లో 2వేల శ్రీవాణి బ్రేక్ దర్శ నాలు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో 20వేలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న సామాన్యభక్తులు ఈ టిక్కెట్లు అందుకున్నారు. జనవరి 2వతేదీ వైకుంఠ ఏకాదశి రోజు తిరుమలలో ఉదయం స్వర్ణరథం, 3వతేదీ ద్వాదశిరోజు ఉదయం పుష్కరిణిలో చక్రస్నాన మహోత్సవం నిర్వహిస్తారు. ఈ రెండు ప్రత్యేక ఉత్సవాలకు భక్తులను పరిమితంగానే అనుమ తించి, భౌతిక దూరం పాటించేలా చూడనున్నారు. 2023 జనవరి 1వతేదీ నుంచి 11వరకు వైకుంఠద్వార దర్శనాలకు విచ్చేయనున్న శ్రీవారి భక్తులు మాస్క్‌తప్పని సరిగా ధరించాలని టిటిడి సూచించింది.

**పదిరోజులు కీలకం!:**

కలియుగవైకుంఠం ఏడుకొండల్లో జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల తరువాత అత్యంత ప్రాధాన్యత ఉన్న, మోక్షమార్గం తెరిచే వైకుంఠద్వార దర్శనా లకు మరింత ప్రత్యేకత. ఈ కారణంగా జనవరి 1వ తేదీకే తిరుమలకొండకు సామాన్యభక్తులు లక్ష మందికిపైగా చేరుకుంటారు. పెద్దసంఖ్యలో భక్తులు కొండకు వచ్చినా టిక్కెట్లు, టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే ఆలయంలోనికి అనుమతిస్తారు. మిగిలిన భక్తులు తిరుమలకువచ్చినా వైకుంఠ ద్వార దర్శనం కల్పించలేమని టిటిడి ఇప్పటికే ప్రకటించింది. ఈ నేపథ్యంలో అత్యంత పవిత్రమైన తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలకు టిటిడి సిద్ధమవుతోంది. రానున్న జనవరి 1వతేదీ అర్థరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా వైకుంఠ ద్వారాలు తెరవనున్నారు. వైకుంఠ ద్వారాలు తెరచి జనవరి 2వతేదీ నుంచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించ నున్నారు. ఆఫ్‌లైన్‌లో సమయనిర్దేశిత సర్వదర్శనం రోజుకు 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు రోజుకు 20వేలు, శ్రీవాణి విఐపి బ్రేక్ 2వేలు, వెనుకబడిన ప్రాంతాల భక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల మంది వరకు వైకుంఠ ద్వారదర్శం చేయించనున్నారు. ఆ పదిరోజులు అందరి భక్తులకు మహాలఘుదర్శనం లోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు టిటిడి ప్రణాళికలు సిద్ధం చేసింది. ముఖ్యంగా వైకుంఠ ద్వార దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు తప్పనిసరిగా కోవిడ్ వ్యాక్సినేషన్ రెండు డోసులు వేయించుకున్న సర్టిఫికెట్‌తో రావాలని టిటిడి ప్రచారం.

## తిరుమలలో జడివాన

**తిరుమల, డిసెంబరు 25 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో తిరుపతి జిల్లాతో బాటు తిరుమలలో జడివాన కురుస్తోంది. ఆదివారం ఉదయం నుంచి కొండపై మోస్తరుగా వర్షం కురిసింది, మధ్యాహ్నం నుంచి అప్పుడప్పుడు బలమైన వాన కురుస్తుండటంతో తిరుమలలో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయంలోపలకు వెళ్లేందుకు, దర్శనానంతరం వెలుపలకురావడానికి భక్తులు తడుస్తూనే వస్తున్నారు. చలివాతావరణం బాగా పెరిగింది.

# కాకినాడ నుంచి వారణాసికి రైలు సౌకర్యం కల్పించాలి..

### కేంద్రమంత్రిని కోరిన కాకినాడ ఎంపి వంగా గీతా విశ్వనాథ్


కేంద్రమంత్రితో ఎంపి వంగా గీతా విశ్వనాథ్

**పిఠాపురం, డిసెంబరు 25, ప్రభాతవార్త :** కాకినాడ నుండి ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసి (కాశి)కి రైల్వే సౌకర్యం కల్పించాలని కేంద్ర రైల్వే శాఖామంత్రి అశ్వనీ వైష్ణవ్ ని కాకినాడ యంపి వంగా గీతా విశ్వనాథ్ కోరారు. ఆదివారం ఢిల్లిలో కేంద్రమంత్రిని యంపి గీత కలిసి కాకినాడ పార్లమెంటుకు సంబంధించిన రైల్లే విషయాలపై చర్చించారు. కాకినాడ తదితర ప్రాంతాల నుండి వారణాసికి వెళ్లేందుకు ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నా నేపథ్యంలో భక్తుల సౌకార్యం కాకినాడ నుండి వారణాసి వెళ్లేందుకు నూతన రైలును ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తుని, పిఠాపురం, సోమర్లకోట, అన్నవరం రైల్వే స్టేషన్‌లలో ప్రయాణికులు, వ్యాపారులు, భక్తుల సౌకర్యార్థం ముఖ్యమైన రైళ్లను నిలుపదల చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ప్రధానంగా ప్రయాణికుల రద్దీని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ ,స్లీపర్ బోగీల సంఖ్య పెంచాలన్నారు. కొవ్వూరు - భద్రాచలం రైల్వే లైన్ కలపడంతో పాటు 3వ లైన్ వేసే సమయంలో కాకినాడ మెయిన్ లైన్‌విషయం కూడా పరిశీలించాలని కేంద్రమంత్రిని యంపి గీతా కోరారు.


ప్రభుత్వ ఖాజీగా అబ్దుల్ అజీమ్‌కు నియామక పత్రాన్ని అందదిస్తున్న ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

### ప్రభుత్వ ఖాజీగా మౌలానా షేక్ అబ్దుల్ అజీమ్

# నియామకం

**జగ్గయ్యపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన మైనార్టీనాయకుడు మౌలానా షేక్ అబ్దుల్ అజీమ్‌ను జగ్గయ్యపేట నియోజకవర్గ ఖాజీగా నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్వర్వులను ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఆదివారం అజీమ్‌కు అందజేశారు. పట్టణ మైనార్టీ నాయకునిగా పేరు పొందిన షేక్ అబ్దుల్ రజాక్ కుమారుడైన అజీమ్‌ను నియమించటంపట్ల ముస్లిం మైనార్టీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. ప్రభుత్వ విప్ ఉదయభానును మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అబ్దుల్ రజాక్, జామియా మసీదు ప్రెసిడెంట్ జలీల్, నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్, అక్బర్ ఖాన్, మోహిద్దీన్, హబీబ్, మౌలానా అనిస్, మౌలానా, అబ్దుల్ వాహిద్‌తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపంతో అక్కా, తమ్ముడు ఆత్మహత్య

## ఆర్థిక ఇబ్బందులు ఇద్దరి ప్రాణాలు తీసాయి

## క్రిస్మస్ రోజున ప్రత్తిపాడులో దారుణం

**కాకినాడ బ్యూరో, డిసెంబరు 25 ,ప్రభాతవార్త :** సాధారణగా జీవనం సాగిస్తున్న ఆ కుటుంబలో ఒక్కసారిగా విషాద చాయలు అలుముకున్నాయి. మనస్తాపానికి గురైన అక్కా..తమ్ముడు రెప్పపాటులో తీసుకున్న నిర్ణయానికి ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన ప్రత్తిపాడు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం విషాద ఘటనకు సంబందించి వివరాలిలా ఉన్నాయి. స్థానికంగా నివాసం ఉంటు చిన్న దుకాణాలలో పనిచేసుకుంటున్న వీరు గ్రామానికి చెందిన పోకల సూర్యకుమారి కుమార్తె శ్రీదేవి 21,కుమారుడు శివసత్య 18లు అధివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అక్కా తమ్ముడు తల్లితో పాటు ఉంటూ స్థానిక దుకాణాలలో పని చేస్తుంటారు. శ్రీదేవికి రెండెళ్ల క్రితం తుని మండలం హంసవరం గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. కొద్ది రోజులకే విడాకులు తీసుకుంది. తర్వాత శ్రీదేవికి మరోక వ్యక్తితో రెండవ వివాహం జరిపారు. అతనితో సంసార జీవితం కూడా కొంతకాలం సాగాక మనస్పర్థలు రావడంతో రెండవ భర్త నుండి విడాకులు తీసుకుంది. దాంతో ఆమె విడిగా బ్రతుకుతూ తల్లి సూర్యకుమారి, తమ్ముడు శివసత్యలతో కలిసి ఉంటుంది. రెండవ భర్తతో కూడా విడాకులు తీసుకున్న దగ్గర నుండి శ్రీదేవి మనస్తాపానికి గురైనట్టు సమాచారం. మరో పక్క తనతో పాటు తమ్ముడుకి కుటుంబానికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో వారు దారుణమైన నిర్ణయానికి ఒడ్డిగట్టారని తెలియవచ్చిందన్నారు. క్రిష్మస్ రోజు గుడికి వెళ్లిన తల్లి తరిగి వచ్చే సరికి విగతజీవులుగా వేలాడుతు కనిపించిన అక్క తమ్ముల మృత దేహాలను చూసి నిర్ఘాంతపోయిన తల్లి తేరుకుని కేకలు వేయడం చుట్టుపక్కలవారు పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. తల్లి సూర్య కుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నుట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు


పునీతశౌరీ చర్చిల్లో పాల్గొన్న శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్థనలు నిర్వహించారు. శనివారం రాత్రి నుంచి ప్రార్థనల్లో క్రైస్తవ సోదరులు తలమునకలయ్యారు. ప్రార్థనామందిరాల్లోను, చర్చిల్లోను విశేషంగా ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని లూథరన్‌చర్చి, కేథలిక్‌చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడి కాసాగార్డెన్ సమీపంలోని లూథరన్‌చర్చి క్రైస్తవసోదరులతో కిటకిటలాడింది. శనివారం రాత్రి ఇక్కడి చర్చిలో పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలు అంశాలతో కూడిన నాటకాలను ప్రదర్శిం చారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఇక్కడ వేడుకలను నిర్వహించడం జరగు తోంది. చర్చికి అలంకరణను చిన్నారులు కళ్లుమిరుమిట్లుగొలిపేలా చూపరులను ఆకట్టుకునేలా ఆకర్షించారు. ఇక్కడి ఫాస్టర్ ఆధ్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాన్ని సోదరులకు వినిపించారు. పలుప్రాంతాల నుంచే కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లోని క్రైస్తవసోదరులు ఇక్కడి చర్చికి విశేషసంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న చర్చిలో మేరిమాత విగ్రహం ముందు క్యాండిల్స్ వెలుగులతోనిండిపోయింది. ఇక్కడి చర్చిలో ఆదివారం ఉదయం ఇక్కడి చర్చలో ప్రార్థనల్లో శాసనససభ్యుడడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు. దీంతో మేరిమాతను స్మరిస్తు క్రైస్తవులు ప్రత్యేకప్రార్థనలు నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జననంకు సంబందించి ఘట్టాలను ఏర్పాటుచేశారు. ఇక పట్టణంలోని పాగనల్‌లో వెలసిన చర్చిలో ఉదయం నుంచే క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార ్థనల్ని ఫాస్టర్, కమిటి సారథ్యంలో నిర్వహించారు. పట్టణంలోని పలుప్రార్థనామందిరాల్లో క్రిస్‌మస్ స్టార్‌ను ఏర్పాటుచేశారు. అంతే కాకుండా చర్చిల్లో క్రిస్‌మస్ చెట్టును ప్రత్యేకంగా ఏర్పాటుచేయడంతో చిన్నారుల సందడి నెలకొంది. శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని ప్రార్థనాలయాలతో పాటు లూథరన్ చర్చి కమిటి చైర్మెన్, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేకప్రార్థనలు, లూథరన్‌చర్చిలో చర్చి అధ్యక్షుడు ఎ.మార్టిన్ ఆధ్వర్యంలో విచ్చేసిన క్రైస్తవసోదరులకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అంతేకాకుండా కాసాగార్డెన్ నుంచి చర్చివరకు విద్యుత్‌దీపాలతో అలంకరించారు. శ్రీకాళహస్తి సమీపం లోని ప్రభుత్వాసుపత్రికి పక్కనే గల చర్చిల్లోనూ, చెంచులక్ష్మీకాలనీ లోని చర్చిలో, విశాలాక్షినగర్‌లో వెలసిన చర్చి, బహదూర్‌పేట చర్చి, ఎంఎంవాడల్లో ఉన్న చర్చిల్లో పలువురు ప్రార్థనలు జరిపారు. ఎంఎల్‌ఏ లూథరన్, పునీతశౌరి వారి చర్చిలతోపాటు పలు చర్చిల్లో క్రిస్మస్‌వేడుకల్లో ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డి ఆయన తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, ఆయన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డిలు వివిధ మండలాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యుడడు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ఏసు క్రీస్తు బోధనలు అందరిని సన్మార్గంలో నడిపిస్తాయని వాటిని అందరు ఆచరించాల న్నారు. కులమత బేధాలకు అతీతంగా శ్రీకాళహస్తి పట్టణం ఉందన్నారు.

Vi™

మాతో చెప్పండి

మేము సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi™ కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi™ కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయల్ *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi™ మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కస్టమర్ కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని ఎస్ఎమ్ఎస్ చెయ్యవచ్చును. బదులుగా ఎంచుకున్న ఎస్ఎమ్ఎస్‌లో కోరిన అభ్యర్థన ప్రకారం ఎస్ఎమ్ఎస్ ద్వారా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా ఎస్ఎమ్ఎస్ ద్వారా పంపించబడుతుంది. మీ ఎస్ఎమ్ఎస్ అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**వినియోగదారునికి సమాచారం సిమ్ వాడుకలో లేని యెడల**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ ఎస్ఎమ్ఎస్, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi™ ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్‌ని శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు మామూల ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi™ కేర్ స్పందనతో మీకు సంతృప్తి కలగకుంటే, మీరు ఫిర్యాదు చేసుకోవచ్చు మా అప్పీలేట్ అధికారి- కు. పద్మావతి పిసి, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పైన రిజిస్టర్ చేసుకొని; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చెయ్యండి లేదా 040-27764700కి ఫ్యాక్స్ చెయ్యండి, లేదా వీరికి పోస్ట్ చెయ్యండి కు. పద్మావతి పిసి, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ (గతంలో ఇది ఐడియా సెల్యులర్ లిమిటెడ్), ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN - L32100GJ1996PLC030976), Vi,2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్-500016, మీ ఫిర్యాదు పరిష్కరింపబడిన తర్వాత 30 రోజులలోపున. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, ఎస్ఎమ్ఎస్ ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**నమోదిత కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ (గతంలో ఐడియా సెల్యులర్ లిమిటెడ్), సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 796671 4000/ఫ్యా: +91 79 2323 2251

Vi™ వెబ్‌సైట్: www.myvi.in
9848012345

వార్త

కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు. కానీ నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.

-జాన్‌గే

# మహమ్మారి వైరస్‌తో వణుకుతున్న చైనా


ప్రపంచాన్ని అతలాకుతలం చేసి ఇప్పటికీ తన ప్రతాపాన్ని చూపిస్తున్న మహమ్మారి వైరస్ ఇపుడు పుట్టిన చైనానుఆసాంతం వణికిస్తోంది. నియంతపాలనను తలపించే చైనాలో వైరస్ అణిచివేత అనేది పాలకులకు ఇప్పటికీ అసాధ్యంగానే ఉంది. దీనికితోడు విదేశీ వ్యాక్సిన్లకు ససేమిరా అంటున్న దేశంలో తయారవుతున్న వ్యాక్సిన్లు నాసికరంతో ఉన్నాయన్న వాదనలకు ఇపుడు ఆదేశంలో పెరుగుతున్న కేసులు మరింత బలాన్నిస్తున్నాయి. కేసుల వెల్లడి కూడా అత్యంత గోప్యంగానే ఉంచుతోంది. నిర్బంధంగా కొవిడ్ లాక్‌డౌన్లు అమలు చేసింది. వెల్లు వెత్తిన నిరసనలతో ఒకింత సడలింపులు ఇచ్చిన చైనాలో ఇపుడు బిఎఫ్7 పేరిట వచ్చిన ఒమిక్రాన్ ఉపవేరియంట్ దేశాన్ని గడగడలాడిస్తోంది. వూహాన్‌నగరం నుంచి విస్త రించిన వైరస్ ప్రపంచంలోని అన్నిదేశాలను తాకిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా ఇపుడు 66.13 కోట్లకుపైగా ప్రజలు వైరస్‌తో సతమతం అవుతున్నారు. మరోపక్క 67 లక్షలమంది చనిపోయినట్లు సమాచారం. చివరకు చిన్నచిన్న ద్వీపకల్ప దేశాలను సైతం వదలని ఈ మహమ్మారి ఇపుడు చైనాలోని గ్రామీణ ప్రాంతాలను సైతం చుట్టేసింది. ఈ వ్యాప్తి ఇక్కడితో ఆగకుండా ఇతర దేశాలకు సైతం విస్తరించింది. భారత్‌తోసహా బ్రెజిల్, అమెరికా, జపాన్ వంటి అగ్రరాజ్యాలుసైతం ఇపుడు ఈ కరోనా కొత్త వేరియంట్లతో సతమతం అవుతున్నాయి. 2019నుంచి పరికిస్తే తొలిరెండువేవ్‌లను సమర్థవంతంగా కట్టడిచేసిన ఈ దేశం ఇపుడు కొత్తగా వెల్లువెత్తిన ఉపవేరియంట్‌ను కట్టడిచేయలేకపోతున్నదని నిర్ద్వందంగా చెపాల్సిందే. లాక్‌డౌన్ నిబంధనలతోను, హోం క్వారంటైన్‌లతో దేశం మొత్తం కఠినంగా అమలుచేసి, సైన్యాన్ని కూడా రంగంలోకి దించి కరోనా నిబంధనలు అమలు చేసిన చైనా ఇపుడు కొత్తగా వచ్చిన ఒమిక్రాన్ ఉపవేరియంట్‌తో సతమతం అవుతోంది. మందుల ఉత్పత్తిలోను, పరిశోధన అభివృద్ధిరంగాల్లోను, ప్రాచీన వైద్య విధానాల్లోను అగ్రగామిగా ఉన్న ఈ దేశంలో ఇపుడు కరోనాలోని ఒమిక్రాన్ ఉపవేరియంట్ మొత్తం దేశాన్ని గడగడలాడిస్తోంది. ఈ ఏడాది చివరినెల మొదటి 20 రోజుల్లోనే చైనాలో ఈ వైరస్ 248 మిలియన్ల జనాభాకు సోకింది. ఒక్కరోజులోనే అత్యంత గరిష్టంగా 3.7 కోట్ల కేసులు నమోదయ్యాయంటే చైనాలో వ్యాధి తీవ్రత ఏస్థాయిలో ఉందో అవగతం అవుతోంది. జీరో కొవిడ్ పాలసీ ఇపుడు పాలకులకు చిక్కులు తెచ్చింది. నిర్బంధ లాక్‌డౌన్ విధానంతో ప్రజల్లో రోగనిరోధకశక్తి తగ్గి కొత్త వ్యాధులు చేరాయి. వీటితోపాటు కరోనా ఉపవేరియంట్లు కూడా సంక్రమించడంతో ఇపుడు చైనాకు కొవిడ్ కట్టడి అనేది అత్యంత కఠినమైన సవాల్‌గా నిలిచింది. పరీక్ష లను కూడా నిలిపివేసి కేవలం ర్యాపిడ్ యాంటిజెన్ లతోనే రోగులను గుర్తించి ఇళ్లనుంచి బైటకు రాకుండా నిర్బంధ కార్యాచరణ అమలు చేస్తుండటంతో ప్రజల నుంచి కూడా నిరసన వెల్లువలా ఎగిసిపడుతోంది. ముచ్చటగా మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన జిన్‌పింగ్‌కు ఇపుడు ఈ జీరో కొవిడ్‌పాలసీ చేటుతెచ్చిందనే చెప్పాలి. అవసరమైన మందుల ఉత్పత్తి దేశంలో సమృద్ధిగా ఉన్నప్పటికీ ఆ వ్యాక్సిన్లకు వైరస్ కట్టడి కావడంలేదన్న భావన రోగుల్లో అత్యధికంగా వ్యక్తం అవుతోంది. దీనితోపాటు వైరస్‌లు సోకిన రోగులు ఆసుపత్రులకు చేరాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆసుపత్రుల్లో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ఎక్కువశాతం కేసులన్నింటినీ హోమ్ క్వారంటైన్‌లోనే కొనసాగిస్తున్నా కొత్తకేసులు చైనా పాలకులను ఇబ్బందులు పెడుతున్నాయి. కొత్తగా షెంజాన్, షాంఘై, చాంగ్క్వింగ్ నగరాలు ఏకంగా కరోనా క్లస్టర్లుగానే మారిపోయాయి. గతంలో కేవలం పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా వ్యాపించిన వైరస్ ఇపుడు గ్రామీణ ప్రాంతాలనుసైతం చుట్టేస్తోంది. అన్నిరంగా ల్లోను ప్రపంచదేశాలపై పట్టుసాధించే దిశగా ఉన్న చైనా ఇపుడు తమదేశంలోనే వెలుగులోకి వచ్చిన మాయదారి వైరస్‌ను మాత్రం నియంత్రించుకోలేని స్థితిలో ఉంది. ఈ వైరస్ కారణంగానే ప్రపంచ ఆరోగ్యసంస్థతో అప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తెగతెంపులు చేసుకున్నారు. అంతేకాకుండా ఇచ్చే వార్షిక నిధులను కూడా నిలిపివేసారు. ఆ పరిస్థితుల నుంచి ఇపుడిపుడే కుదురుకుంటున్న ప్రపంచ ఆరోగ్యసంస్థసైతం ఇపుడు చైనాను కట్టడి కార్యాచరణలో తీవ్రస్థాయి హెచ్చరికలు చేయక తప్పడంలేదు. రానురాను ఈ వైరస్ ఉధృతి వచ్చే ఏడాది తొలినాళ్లలో ప్రధాన నగరాలన్నింటికీ విస్తరిస్తుందన్న ఆందోళనలు ఇపుడు చైనా ప్రజానీకంలో వ్యక్తం అవుతున్నాయి. తానుతీసుకున్న గోతిలో తానే పడిన చందంగా ఇపుడు చైనా పరిస్థితి తయారయింది. ఓవైపు ప్రపంచదేశాల నుంచి ప్రత్యేకించి అమెరికా నుంచి ఎదురవుతున్న సవాళ్లు, మరోపక్క కరోనా ఉధృతితో ఆరోగ్యపరంగా ఎదురవుతున్న సవాళ్లు పాలకులను ఊపిరాడకుండా చేస్తున్నాయని చెప్పక తప్పదు. జనాభాలో నంబర్‌వన్‌గా నిలిచిన దేశంలో ఆరోగ్యరంగపరంగా ఇపుడు మహమ్మారి వైరస్‌తో ఎక్కడలేని చిక్కులు ఎదురవుతున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో అగ్రరాజ్యాలకు పోటీగా నిలిచిన డ్రాగన్ ఇపుడు వైరస్‌ను కట్టడిచేయడంలో వైఫల్యాలను చవిచూస్తోంది. వ్యాక్సిన్లపరంగా కూడా ఉన్న కొరత ఇపుడు కొత్తకేసుల కట్టడిని సవాల్‌చేస్తోంది. పెరుగుతున్న కేసులను గోప్యంగా ఉంచినంతమాత్రాన వాస్తవాలు మరుగునపడి పోవన్నది చైనా పాలకులు గుర్తించి మొత్తం వ్యవస్థను ప్రక్షాళనచేసి తమవైరస్‌ను తామే కట్టడిచేసుకోని పక్షంలో ప్రపంచ దేశాలకు సైతం ఈ ముప్పు మరింత పెరుగు తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

జీవితంలో ఎన్ని కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రున్ని పొందినప్పుడు కలుగుతంది.



ఎస్. రాధాకృష్ణన్

అతిగా జాగ్రత్త పడడం దౌర్భాగ్యుని లక్షణమైతే, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం అవివేకి లక్షణం.



సెసిల్

## ప్రజావాక్కు



### ప్రజలపై మోపిన భారం మాటేమిటి?

తొంభైఎనిమిది శాతం వాగ్దానాలు అమలు చేశామని ముఖ్య మంత్రి పదేపదే వల్లిస్తున్నారు. నిజానికి ప్రజలకు చేసిన ఏ ఒక్క వాగ్దానమూ సమగ్రంగా అమలు చేయలేదు సరికదా. ప్రజలపైపలురకాల పన్నులు విధించిమోయలేని భారం మోపా రు. ఇసుక, మద్యం, డీజిల్, పెట్రోల్ వంట గ్యాస్, విద్యుత్, బస్‌ఛార్జీలు,ఇంటి పన్నులతోసహా అన్నీపెంచేశారు. ఈ పన్నుల భారం పక్క రాష్ట్రాలకంటే చాలాఅధికంగా ఉంది. ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. యువతకు ఉద్యోగాలు లేవు. రోడ్ల పరిస్థితి దయనీయం.మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు పెరిగిపోయాయి. రుణాల ఊబిలో చిక్కుకొని రైతు లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. పాలన అంతా వివా దాస్పద, ప్రజావ్యతిరేక నిర్ణయాలతో కోర్టుల చుట్టూ తిరగడం తో పుణ్యకాలం అయిపోయింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గన్నీ బ్యాగ్‌ల కొరత

రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రారంభం అయింది. కానీ గన్నీబ్యాగుల కొరతవల్ల ధాన్యంకాంట కోసం వ్యవసాయదారు లు రోజుల తరబడి వేచి చూస్తూఉన్నారు. ఇప్పుడే వీని కొరత వుంటేరాబోయే రోజుల్లోసమస్య ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రం లో అక్టోబర్ నెల చివరి వారం నుండి వరి కోతలు మొదలు అయినాయి. పౌర సరఫరా అధికారులు కొనుగోళ్లకి తగ్గట్టుగా గన్నీబ్యాంకులు సిద్ధం చేయడంలో విఫలమైనారు. గత ఖరీఫ్ సీజన్‌లో వీని కొరతకారణంగా ధాన్యం కొనుగోలు ఆలస్యమైం ది. ఈసారి సుమారు 70 లక్షలకుపైగా ఎకరాలలో వరి సాగు అయింది. కోటి మెట్రిక్ టన్నులకు అధికంగా ధాన్యం దిగుబడి వస్తుంది అని భావిస్తూ ఉన్నారు. ఈ గన్నీ బ్యాగుల సమస్య ను అధిగమించడానికి చర్యలుతీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### విద్యార్థులూ తరలిపోతారు?

రాష్ట్రంలో ప్రభుత్వ సభలకు,ముఖ్యమంత్రి పర్యటనలకు, గర్జ నలకు బలవంతంగా పాఠశాలలను మూయిస్తున్నారు. మరో వైపు ఉపాధ్యాయులు పాలకుల వ్యాఖ్యలకు నిరంకుశ విధానా లకు మనోవేదనకు లోనవుతున్నారు. మధ్యాహ్నభోజనం నాసి రకం వంటలతో అనారోగ్యం పాలవుతున్నారు. పిల్లల భవిష్య త్తుపై తల్లిదండ్రులు ఆందోళనచెందుతున్నారు. రానున్న కాలం లో అమ్మఒడి కూడా ఇచ్చే పరిస్థితి లేదు. పరిశ్రమలతోపాటు విద్యార్థులు కూడా ఇతరరాష్ట్రాలకు పోవాల్సిన దుస్థితి తీసుకు వచ్చారు మన ఘనాపాటి పాలకులు.

-సి.రామారావు, వరంగల్

### ప్రజాధనం వృధా!

హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం కోర్టు ధిక్కరణ వ్యాజ్యాలు నాలుగు వేలకు పైగా చేరుకున్నట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయి. అంటేకోర్టు తీర్పుఇచ్చినా బాధితులకు న్యాయం జరగడంలేద న్నది స్పష్టమవుతున్నది. మరోవైపు బాధ్యులైన అధికారులు విధులు పక్కనబెట్టి కోర్టు విచారణకు వస్తున్నారు. ఈ విధంగా వారి కాలమంతా వృధా అవటంతో ప్రజల సమస్యలకు పరి ష్కారంలేకుండాపోతున్నది. ప్రజలుఅసలు కోర్టును ఆశ్రయించా ల్సిన పరిస్థితి ఎందుకు వస్తుంది. కోర్టు తీర్పు ఇచ్చినా, తీర్పు అమలు జరగనప్పుడు న్యాయవ్యవస్థ ఉనికి ప్రశ్నార్థకం అవుతుంది?ఆశ్చర్యకరంగా రాష్ట్రంలో ఏ మేధావి ఈ దుస్థితిపై పెదవి విప్పడం లేదు. ఇది మరో దౌర్భాగ్య పరిస్థితిగా భావిం చాలి. ఇలాంటి వ్యాజ్యాల్లో కనీసం కోర్టు ఖర్చులను బాధ్యులైన అధికారుల నుంచి రాబట్టాలి.

-పి. శ్రీనివాస్, జగిత్యాలజిల్లా

### ప్రమోషన్లు కల్పించాలి

కొన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రమోషన్ కొరకు ఏళ్లతరబడి ఎదురు చూడవలసిన పరిస్థితి ఏర్పడినది. అన్ని అర్హతలుఉండి ప్రమోషన్ అనేది చాలామందికి అందని ద్రాక్షగా మారింది. చాలా మందిఒకే పోస్టులోనే ఎక్కువ సంవత్సరాలు ఉండిపోతున్నారు.కొద్దిమంది అదే పోస్టులో రిటైర్డ్ కూడా అయి పోతున్నారు. ఇలాంటి ఉద్యోగులను ఎరవేయడానికి, ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి రాగానే మీకు ప్రమోషన్‌లు ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాలు నీటిమూటలు అయిపోతున్నాయి. ప్రమోషన్స్ కోసం ఎదురుచూస్తున్న వారికిప్రమోషన్స్ కల్పిస్తేవారు ఉద్యోగ బాధ్యత నిర్వహించడంలో మరింత ఉత్సాహం చూపుతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్ల రద్దులో భాగంగా రద్దు అయిన వెయ్యి రూపా యల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవ డం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించిన ప్పటికీ వెయ్యి నోటుని మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమేరెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వుబ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపార లావాదేవీల్లో ప్రజలు చాలా ఇబ్బందులు పడు తున్నారు.ఇటీవల ఈ రెండువేల నోటు కనిపించడం లేదు.

-ఎన్.కొండస్వామి, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతు స్వావలంబన దిశగా బిఆర్‌ఎస్ ఆవిష్కరణ!

**కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వాలు కూలదోయడం మీద ఉన్నంత ప్రేమ రైతు మీద ఉంటే రైతు రాజ్యాంగా నిర్మితంఅయ్యేది. కార్పొరేట్లను బతికిం చేందుకు కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలు రైతుల ఉసురుతీస్తున్నాయి.ప్రత్యామ్నాయ రాజకీయ సంఘ టనకోసం ఇప్పుడు ఎవరు ఫలవంతంమైన ప్రయత్నాలు చేయగల రో వారికి చరిత్రలో గొప్పస్థానం లభిస్తుంది. ఏ కారణంకోస మైనా,అవసరం కోసమైనా సరే తనంతట తానుగా ఆ ప్రయత్నాలలోకి వస్తున్నా కెసిఆర్, మరొక చారిత్రక పాత్రను నిర్వహించగలుగుతా రా? సంధానకర్త కాగలుగుతారా? అవసరమైతే బిజెపియేతర పార్టీ ల తో తాను స్నేహం చేయడానికి, ఇతరులను ఒప్పించడానికి సిద్ధపడతారా? అంటే అవుననే అనిపిస్తుంది. కెసిఆర్ లక్ష్యం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మాత్రమే ముందున్న కర్తవ్యం.**



డా. సంగని మల్లేశ్వర్

దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు గడిచిన ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అమృత మహోత్సవంలో అధికారం పర మావధిగా ఉన్న మోడీ ప్రభుత్వం ఎప్పుడు అన్వేషించలేదు. 2014 లో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని గద్దెనెక్కిన బిజెపి సర్కారు ఉన్న ఆదాయానికి గండి కొట్టేవిధంగా నల్ల చట్టాలు తెచ్చి కార్పొరేట్లకు దోచిపెట్టే పనిలో నిమగ్నం అయింది. రైతుల ఆందోళనకు కారణం అయింది. ఎనిమిది సంవత్సరాలుగా రైతు సమస్యలకు బిజెపి ప్రభుత్వం పరిష్కారం చూపకుండా నడ్డివిరిచే పనికి ఒడిగట్టింది. అందుకే భారత రైతాంగం తిరగబడింది. ఎముకలు కొరికే చలిలో, వృద్ధా ప్యాన్ని లెక్క చేయకుండా ఢిల్లీ రోడ్ల మీద తిరుగుబావుటా ఎగరేసి సంవత్సర కాలం పాటు ఎడతెరపి లేకుండా చేసిన రైతాంగ ఉద్యమ పోరులో 750 మందికిపైగా ఉసురుపోసుకున్న సంఘటన యావత్ దేశాన్ని కలచివేసింది. ముఖ్యంగా అన్నదాతల కన్నీళ్ల పర్యంతం కెసిఆర్ గుండెను కదిలించింది. తెలంగాణ రైతాంగాన్ని ఆదుకున్నట్టుగానే చనిపోయిన కుటుంబాలను పరామ ర్శించి కుటుంబానికి మూడు లక్షల రూపాయలు ఇచ్చి అండగా నిలిచారు. దేశ రాజకీయాల్లో ఒక సంచలనాత్మక మార్పుకోసం భారత జాతి స్వప్నానికి కెసిఆర్ అడుగులు వేయడం ముదావ హం. రాష్ట్ర ఆవిర్భావం తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రం లో రైతులకు మేలు చేయాలనే ఉద్దేశ్యంతో 65 లక్షల మందికి రైతుబంధు 57వేల కోట్లకుపైగా సాయం అందించి, అకాలమరణం చెందిన రైతన్న కుటుంబాలు రోడ్డు మీద పడొద్దు అన్న ఏకైక ఉద్దేశంతో రైతుబీమా కల్పించి దండుగ వ్యవసాయాన్ని పండుగ చేయడం వల్ల దిగుబడి భారీగా వచ్చింది. ఒకప్పుడు కరవుతో తల్లడిల్లిన తెలంగాణ పల్లెలు కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ ద్వారా సాగునీరు, 24 గంటల కరెంటుతో పొరుగురాష్ట్రాలకు బియ్యం అందించే పరిస్థితికి ఎదిగిందంటే కెసిఆర్ ముందుచూపు వల్లనే సాధ్యం అయింది. కేంద్రం వడ్లు కొనమని కొరవి పెట్టింది. నాలుగేళ్లకు సరిపడ ఉన్నాయని మొండికేసింది. యాసింగిలో బాయిల్డ్ రైస్ తీసుకోమని వరి వేయకుండా రాదంతం చేసింది. ఆహార సంక్షోభం వల్ల దేశంలో తెలంగాణ నమూనా తెరపైకి వచ్చింది. నాడు వద్దన్న తెలంగాణ బియ్యం కోసం కేంద్ర ప్రభు త్వం పడిగాపులు కాస్తుంది. ఉత్తమమైన, గుణాత్మకమైన మార్పు కోసం ఆహార సంక్షోభం లేని, ఉన్నతస్థాయికి చేరుకునే ఆర్థిక ప్రగతికోసం దేశానికి పట్టిన బిజెపి చెదలను వదిలించేందుకు రైతులకు కమ్ముకున్న కారు చీకట్లను తొలగించేందుకు వెలిగించిన



జ్యోతి బిఆర్‌ఎస్ పార్టీ. కార్పొరేట్లకు ప్రభుత్వరంగ సంస్థలను అప్పచెప్పినట్లే వ్యవసాయరంగం కూడా అప్ప చెప్పే విధంగా కేంద్రం అనుసరిస్తున్న విధానం వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతు ఉద్యమానికి నాయకత్వం వహించాలని 26 రాష్ట్రాల రైతు సంఘాల నాయకులు ఆహ్వానించడం, రైతు సమస్యలు క్షుణ్ణంగా తెలిసిన కెసిఆర్ అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో బిఆర్ ఎస్ ప్రకటించడం. నల్లా చట్టాలు తెచ్చిన కేంద్ర ప్రభుత్వానికి చుక్కలు చూపెట్టిన రైతు నాయకుడు రాకేశ్ తికాయత్‌తో చేయి కలపడంతో బిజెపి నేతల గుండెల్లో గుబులు రేపింది. చాలా మంది నాయకులకు లేని లక్షణం ఒకటి కెసిఆర్‌లో ఉన్నది. తాను అనుకున్న విజయాలను ముద్దాడడంలో ఆయనకు ఉన్న పెద్ద వ్యసనం దానికి దగ్గ ఆనందం అంతాఇంతా ఉండదు. బిఆర్‌ఎస్ ఆవిష్కరణతో ఎట్లాగో అట్లా ఢిల్లీకి చేరారు. కానీ రైతులకు పెను ప్రమాదాన్ని సృష్టించే బిజెపికి ప్రత్యామ్నాయానికి వ్యూహకర్తగా దేశరాజధాని నడిబొడ్డులో పార్టీ కార్యాలయం ప్రారంభించారు. రైతుల బతుకు బుగ్గిపాలు చేసే రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చినం దుకు మీ వంట గదుల్లోకి రైతుల దుక్కాపు ఉప్పెన సుల్లు తిరు గుతూ చుట్టుముట్టడానికి మీ కంచాల్లో కొచ్చెటీ మెతుకులు తింటు న్నప్పుడల్లా ఎప్పుడో ఒకప్పుడు ఆత్మహత్య చేసుకున్న, పొట్టన పెట్టుకున్న ఇదే రైతు సంతతి పిడికిళ్లు బిగించి మీ కోట గోడలను బద్దలు కొట్టే రోజొకటి వస్తుందని శపథం చేశారు. తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపిన స్ఫూర్తితో రైతు స్వావ లంబన దిశగా రైతుబంధు, రైతుబీమా, 24గంటల కరెంట్ దేశం అంతా విస్తరిం చాలని జమ్మిచెట్టు మీద బాణాలు తీశారు. దేశ్ కీ నేత కెసిఆర్‌కు ఎర్రతివాచీ వేసి బ్రహ్మరథం పట్టి,మేటి గాంధీకి అండగానిలుద్దాం. ఎర్రకోటపై గులాబీ జెండా ఎగిరేద్దాం.2001లో టిఆర్‌ఎస్ స్థాపన నుంచి కెసిఆర్ ఉద్యమాన్ని గాంధీజీ బాటలో అహింసా యుతంగా ముందుకు నడిపించాలని సంకల్పించారు. ఇదే రీతిలో ఆయన దీక్ష దివస్‌సందర్భంగా తెలంగాణలో ఉద్రిక్త పరిస్థితి తలెత్తిన కొన్ని సంఘటనలు తప్పఎక్కడ ఉద్యమకారులు అహింసా మార్గాన్ని వీడలేదు.తెలంగాణ స్వప్నం సాకారమైంది. కేంద్రంలోనీ బిజెపి ప్రభుత్వాలు కూలదోయడం మీద ఉన్నంత ప్రేమ రైతు మీద ఉంటే రైతు రాజ్యాంగా నిర్మితంఅయ్యేది. కార్పొరేట్లను బతికిం చేందుకు కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యవతిరేక విధా నాలు రైతుల ఉసురుతీస్తున్నాయి.ప్రత్యామ్నాయ రాజకీయ సంఘ టనకోసం ఇప్పుడు ఎవరు ఫలవంతమైన ప్రయత్నాలు చేయగల రో వారికి చరిత్రలో గొప్పస్థానం లభిస్తుంది.ఏ కారణం కోసమైనా, అవసరం కోసమైనా సరే తనంతట తానుగా ఆ ప్రయత్నాలలోకి వస్తున్నా కెసిఆర్, మరొక చారిత్రక పాత్రను నిర్వహించగలుగుతా రా? సంధానకర్త కాగలుగుతారా? అవసరమైతే బిజెపియేతర పార్టీలతో తాను స్నేహం చేయడానికి, ఇతరులను ఒప్పించడానికి సిద్ధపడతారా? అంటే అవుననే అనిపిస్తుంది. కెసిఆర్ లక్ష్యం అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదం మాత్రమే ముందున్న కర్తవ్యం. రైతు కంట్లో మోడీనలుసును,కేంద్రం వైఫల్యాలను బిజెపి కుతం త్రాలను ఎత్తిచూపడానికి తెలంగాణ సింహం బయలుదేరింది.●

# 'ఉమ్మడి పౌరస్మృతి' ఎదుర్కొంటున్న సవాళ్లు

జయసూర్య

డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాశయం అయిన కుల విభేదాలు, సామాజిక అసమానతలు లేని భారత పౌర సమాజాన్ని రాజ్యాంగ చట్టపరంగా ఆవిష్కరింప చేయగల ఉమ్మడి పౌరస్మృతి, ప్రస్తుతం దేశాధిపత్యంలో వున్న భారతీయ జనతా పార్టీ తెరపైకి తెస్తోంది. కేంద్ర న్యాయ శాఖా మంత్రి కిరణ్‌రిజ్జు ఇటీవల రాజ్యసభలో సిపిఐ(ఎమ్) అభ్యర్థి జాన్ బ్రిట్టాస్ ప్రశ్నకు సమాధానంగా యూనిఫాం సివిల్ కోడ్‌కు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు, రాజ్యాంగంలోని 44 అధికరణ ప్రకారం సాధికారత కలిగివున్నాయని, చట్టాలు చేసుకోవచ్చునని స్వాగతించారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధీనంలో వున్న రాష్ట్రాలు 'యుసిసి', చట్టపరంగా అమలు చేయాలనే ఉద్దేశం వ్యక్తపరుస్తున్న సందర్భంలో కేంద్ర న్యాయ శాఖామంత్రి ప్రకటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. భారతీయ జనతాపార్టీ గతంలోనే ఎన్నికల ప్రణాళికలలో ఉమ్మడి పౌరస్మృ తి అమలుకు హామీ ఇచ్చింది. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఈ అంశంపై యిప్పటికే నిపుణుల సంఘాలు నియమించుకొని సన్నాహం ప్రారంభించా యి. కేంద్రమంత్రి కిరణ్‌రిజ్జు స్పష్టీకరణ, పార్టీనేతలకు మరింత ఉత్సాహం ఇస్తోంది. మన దేశంలో విభిన్న మతాలకు, భిన్నమై న వైయక్తిక (పర్సనల్) చట్టాలున్నాయి. వివాహం, విడాకులు, వారసత్వం, మనోవర్తి చెల్లింపు, దత్తత సంరక్షకత్వం వంటి వ్యక్తిగత వ్యవహారాలలో ప్రతీమతం అనాదిగా కొన్ని ఆచారాలు, సంప్రదాయాలను అనుసరిస్తోంది. మత ప్రభావం బలంగా వున్న మన దేశంలో, ఒక్కసారిగా అన్ని మతాలకు ఒకే పౌర స్మృతిని తీసుకురావడం సాధ్యం కాదు. అందుకే ఉమ్మడి పౌర స్మృతి భవిష్యత్తులో సాధించుకోవడానికి అనుకూలంగా దాన్ని రాజ్యాంగ ఆదేశిక సూత్రాలలో పొందుపరిచారు. వివాహం, విడాకులు, వారసత్వం వంటి వ్యక్తిగత అంశాలలో, ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావడానికి 246(2) రాజ్యాంగ అధికరణ పార్లమెంటు, రాష్ట్రాలకు అధికారం ఇస్తోంది. కానీ దేశంలోని అన్ని మతాలు, వర్గాల మధ్య ఏకాభిప్రాయం కుదిరేవరకు ఆగాలని, 1948-1951 మధ్య డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశించిన 'హిందూకోడ్ బిల్లు'ను జవహర్‌లాల్ నెహ్రూ తొలి కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచింది.రాజ్యాంగ శిల్పి,మహోన్నత సమానతా సాధనా సంస్కర్త, నాటి భారత ప్రభుత్వ తొలి న్యాయశాఖా మంత్రి డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈ అంశంపై నెహ్రూ ప్రభుత్వ వైఖరికి నిరసనగా 1951 సెప్టెంబరు 27న రాజీనామా చేసారు. గత 7వ దశాబ్దాలలో, భారతీయ మహిళ సాధికారత సాధించే దిశలో 1955నుండి, ఎన్నో చట్టాలు ప్రవేశించడంతో భారతీయ హిందూ మహిళ జీవన స్వరూపం మారిపోయింది. కానీ దేశంలో నెలకొని వున్న లింగ పరమైన అసమానతలు, తీవ్ర దుర్విచక్షణ తొలగించడానికి ఉమ్మడి పౌరస్మృతి ఆవశ్యకత ప్రభుత్వాలే కాకుండా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేస్తోంది. దేశ పౌరులందరికీ సమాన హక్కులు ప్రసాదించే ఉమ్మడి పౌరస్మృతి తీసుకురావాలని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఒకే దేశం, ఒకే చట్టం నినాదంతో పరిణత రీతిలో చొరవ ప్రారం భించింది. దేశంలో గోవా, దమన్ దీవ్ ప్రాంతాలలో మాత్రమే ఉమ్మడి పౌరస్మృతి అమలులో ఉంది. ఏకాభిప్రాయంతో ఉమ్మడి పౌరస్మృతి సాధించడం మత జీవన వ్యవస్థలు పాతుకొని వున్న దేశంలో, అంత తేలికగా సాధ్యం కాదు. మతపరమైన విలువ లకు, రాజ్యాంగ పరమైన చట్టాలకు ఘర్షణ సామాజిక అనైక్య తకు, అరాచకత్వానికి దారి తీస్తుంది. భిన్నవర్గాల మధ్య చిచ్చు రగిలించే అవాంఛనీయ పరిణామాలు తలఎత్తకుండా ఏ ప్రభు త్వమైనా జాగరూకతగా వ్యవహరించవలసినదే. ఉమ్మడి పౌర స్మృతి అంశంమీద రాజ్యాంగ పరిషత్‌లో 1948 నాటి వైఫల్యం మనకు కొట్టొచ్చినట్టు ఒక అనుభవాన్ని నాడు అందించింది. అందుకే ఇప్పటికీ డోలాయమాన స్థితి కొనసాగుతోంది.మన దేశాన్ని సుదీర్ఘ కాలం గుప్పెట్లో పెట్టుకొన్న బ్రిటిష్ ప్రభుత్వం విభజించి పాలించే కుతంత్రంతో వ్యవహరించింది. హిందూ, ముస్లిమ్, సిఖ్, క్రైస్తవ, పార్సీ అన్ని మతాలకు చెందినవారు స్వాతంత్య్ర పోరాటంలో స్వచ్ఛందంగా త్యాగాలు చేసారు. ఉరికంబాలు ఎక్కారు. తుపాకి కాల్పులకు గురి అయ్యారు. ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా పోరాడారు. అఖండ భారతావని ఒకే తాటిపై, సంఘటితంగా ఉద్యమ పోరాటాలకు ఊపిరి అందించింది. అఖండ భారతదేశంలో మత సామరస్యం, సిద్ధాంతాల వైరుధ్యాలున్నా స్వాతంత్య్ర సాధనా లక్ష్యంగా అడు గులు వేసింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్, సారథ్యం వహిం చిన ఆజాద్ హింద్ ఫౌజ్ స్వాతంత్య్ర సమరమే దానికి నిదర్శ నం. మత సంబంధిత అంశాలలో బ్రిటిష్ ప్రభుత్వ జోక్యాన్ని భారతీయ మేధావివర్గం తీవ్రంగా వ్యతిరేకించడం బ్రిటిష్ ప్రభు త్వానికి కంటకమైంది. అఖండ భారత్‌ను ఇండియా, పాకిస్థాన్‌ల మత ప్రాతిపదిక విభజన తర్వాత బ్రిటిష్ ప్రభుత్వ పుణ్యమా అని, మత విశ్వాసం, మౌఢ్యమై మత ద్వేషం తలఎత్తింది. స్వాతంత్య్రానంతరం, భారత జాతీయ కాంగ్రెస్, డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను రాజ్యాంగపరిషత్ డ్రాఫ్ట్ కమిటీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినా,ఇండియన్ యూనియన్ ప్రప్రథమ మంత్రి వర్గంలో న్యాయశాఖామంత్రిగా బాధ్యత అప్పగించినా 'ఉమ్మడి పౌరస్మృతి' అంధకార బంధురం చేయవలసిన వచ్చింది. 175 సంవత్సరాల నుండి బ్రిటిష్ ప్రభుత్వం పట్టించుకోని మతపర మైన వ్యక్తిగత(పర్సనల్ చట్టాలు) చట్టాల దృష్టి మనకెందుకని నాటి భారత జాతీయ కాంగ్రెస్, దశాబ్దాల తరబడి స్వతంత్ర భారతావనిని నడిపించింది. ప్రస్తుత దేశాధికార బాధ్యతలో వున్న భారతీయ జనతాపార్టీ ఉమ్మడి పౌరస్మృతి సవాళ్లు ఎదు ర్కొనే సన్నాహంలోని,పరిణామాలను వేచి చూడవలసినదే.●

(రచయిత: సీనియర్ జర్నలిస్ట్)

# ఉపకారవేతనాల రద్దుతో విద్యకు దూరం!

జటావత్ హనుము

పిజి పూర్తి చేసి ఎం.ఫిల్, పిహెచ్‌డి ప్రవేశాలు పొందిన మైనార్టీ అభ్యర్థులకు ఆర్థికవెసులుబాటు లేకపోవడం వల్ల పై చదువులు చదివే వారికి నిరోధకంగా మారింది. అల్పసంఖ్యాక వర్గాల వారిని ఈ వెనుకబాటుతనం మరింతగా బాధిస్తుంది. ఈ ఆటంకాన్ని తొలగించడానికి 2009లో అప్పటి యుపిఏ ప్రభుత్వం మౌలానా ఆజాద్ జాతీయ ఫెలోషిప్ పేరిట ప్రత్యేక ఉపకారవేత నాలు ప్రవేశపెట్టింది. వీటివల్ల లబ్ధి పొందుతున్నవారు ఇతర ఉప కారవేతనాలు కూడా అందుకుంటున్నారన్న నెపంతో మోడీ ప్రభు త్వం వీటిని ఈ మధ్య రద్దు చేసింది. తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన మౌలానా ఆజాద్ ముస్లిం కావడం, మతపరమైన అల్ప సంఖ్యాక వర్గాలలో సహజంగా ముస్లింలు అధికంగా ఉంటారు. దేశ జనాభాలో 14.2 శాతం మంది ఉన్నముస్లింల్లో కళాశాల్లో, విశ్వవిద్యాలయాల్లో చేరే ముస్లిం విద్యార్థులు మాత్రం కేవలం 5.5 శాతం ఉన్నారు. దేశ జనాభాలో 16.5 శాతం ఉన్న షెడ్యూల్డ్ కులాలవారిలో ఉన్నత విద్య అభ్యసిస్తున్నవారు 14.7 శాతం ఉన్నారు. ఉన్నత విద్యకు సంబంధించి షెడ్యూల్డ్ తెగల వారి పరిస్థితి కూడా మెరుగ్గానే ఉంది. 2019లో ఉన్నత విద్య గురించి నిర్వహించిన సర్వేలో ఈ పరిస్థితి వెల్లడైంది. ఈ ప్రయో జనం పొందే వారిలో ముస్లింలే ఎక్కువగా ఉండడానికి కారణం ఇతర అల్పసంఖ్యాకక వర్గాలవారితో పోలిస్తే ముస్లింలు అధిక సంఖ్యాకులు కావడమే. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2018-19లో మౌలానా ఆజాద్ పేరిట నెలకొల్పిన ఉపకార వేతనాల్లో వెయ్యి మంది వీటిని వినియోగించుకుంటే అందులో 733 మంది ముస్లింలే కావడం సహజంగానే మోడీ సర్కారుకు అభ్యంతర కరమై ఉండొచ్చు. ఈ ఉపకార వేతనాలను రద్దు చేసినందుకు విద్యాసంస్థల లోపల, వెలుపల తీవ్ర నిరసన వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ నిర్ణయం అల్పసంఖ్యాక వర్గాల, ముఖ్యంగా ముస్లింల విద్యావకాశాలను దెబ్బతీయడానికేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పనిగట్టుకుని బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని నిర్ధా రణకు రావడానికి ప్రత్యేక పరిశోధన అవసరం. గత 12వ తేదీన వందలాది మంది విద్యార్థులు ఢిల్లీలో విద్యాశాఖ ఎదుట నిరసన ప్రదర్శనలుచేశారు. పోలీసులు నిరసనను అనుమతించకుండా వారందరినీ పోలీసు వాహనాలలోకి ఎక్కించి దగ్గరలో ఉన్న పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లి కొన్ని గంటల తర్వాత వదిలేశారు. ఈ ఉపకార వేతనాల రద్దు అంశాన్ని రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గఢీ, బహుజన సమాజ్ పార్టీకి చెందిన డానిష్ ఆలీ,మజ్లిస్‌కు చెందినఇంతియాస్ జలీల్ లేవనెత్తారు.అల్పసంఖ్యాక వర్గాలవారి వెనుకబాటుతనాన్ని రూపుమాపడానికి 2005లో అప్పటి యూపిఏ ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గా పనిచేసిన రాజిందర్ సచార్ కమిటీ నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2006లో సమర్పించిన నివేదికలో ముస్లింలు, సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఇతర మతాలవారితో పోలిస్తే బాగా వెనుకబడి ఉన్నారని తేలింది.



కొందరు ముస్లింల పరిస్థితి దళితుల కన్నా హీనంగా ఉందని సచార్ కమిటీ పేర్కొంది. 2001 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాలో 20 ఏళ్లకు పైబడిన వారిలో ఏడు శాతం ఉన్నత విద్యఅభ్యసిస్తూ ఉంటే ముస్లింలలో మాత్రం ఇది కేవలం నాలుగు శాతం మాత్రమే ఉందని సచార్‌కమిటీ నివేదిక ఆందోళన వ్యక్తం చేసింది. అవకాశాలు తక్కువగా ఉన్న ఇతరవర్గాల వారితో పోల్చి చూసినా ముస్లింల పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉందని సచార్ కమిటీ తెలియచేసింది.ఆ కమిటీ సిఫార్సు పర్యవసానంగానే మౌలానా ఆజాద్ జాతీయ ఉపకారవేతనాల పథకం అమలులోకి వచ్చింది. ఇది ముస్లింలకేకాక అల్పసంఖ్యాక మతాల వారందరికీ వర్తిస్తుంది. విద్యార్థులు ఒకటి కన్నా ఎక్కువ ఉపకార వేతనాలు అందుకుంటున్నందువల్ల మౌలానా ఆజాద్ ఉపకార వేతనపథకాన్ని రద్దు చేస్తున్నామని గత ఎనిమిదవ తేదీన అల్పసంఖ్యాక వ్యవహా రాల శాఖమంత్రి స్మృతి ఇరానీ ప్రకటించారు. విద్యార్థులకు వివిధ పథకాల కింద ప్రయోజనం పొందే అవకాశం ఉన్నా ఒక ఉపకార వేతనం మాత్రమే అందిస్తున్నారు. మౌలానాఆజాద్ ఉపకార వేతన పథకాన్ని ఎక్కువగా వినియోగించుకుంటున్నది పి.హెచ్.డి పరిశో ధక విద్యార్థులే. పరిశోధక విద్యార్థులకు జూనియర్ రీసెర్చ్ ఫెలో షిప్ పథకాన్నీ వినియోగించుకునే అవకాశం ఉంది. అయితే ఇది ప్రతిభ ఉన్నవారికే వర్తిస్తుంది. ఈ పథకం రద్దు చేశారు గనుక ఇతర మైనార్టీ వర్గాల వారు పరిశోధనలు కొనసాగించే అవకాశం మందగిస్తుంది. ఈ పథకం ఆసరాగానే అనేక మంది పరిశోధనలు చేయగలిగారు.పరిశోధన మీద ఆసక్తి ఉన్నవారికి ఉపకారవేతనాలు అందితే ఉద్యోగ అవకాశాలను కూడా వదులుకుని ఉన్నత విద్య కొనసాగించగలుగుతారు. ఆ అవకాశం లేకపోతే ఉన్నతవిద్య ఆర్థిక స్తోమత ఉన్నవారికే పరిమితం అవుతుంది. మౌలానా ఆజాద్ పథకం రద్దు చేయకముందు కూడా ఈ పథకం కింద విశ్వవిద్యాల యాల నిధుల సంఘం దరఖాస్తులు ఆహ్వానించడాన్ని మందగింపు చేసింది. ఈ పథకం కింద ఆఖరుసారి దరఖాస్తులు ఆహ్వానించిం ది.2018లోనే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారా అని 2020 మార్చి లో లోకసభలో ప్రశ్న అడిగితే అప్పటి మైనారిటీ వ్యవహారాలశాఖ మంత్రి ముఖ్తార్ అబ్బాస్ నఖ్వీ దీనికోసం మార్గదర్శకాలు ఖరారు చేస్తున్నాం అని చెప్పి దరఖాస్తులు ఆహ్వానించడం లేదన్నవాస్తవం చెప్పకుండా తప్పించుకున్నారు. మార్గదర్శకాలంటే మౌలానా ఆజాద్ ఉపకార వేతనాల పథకాన్ని రద్దు చేయడమని ఇప్పుడు రుజువైంది. కచ్చితమైన ముస్లిం వ్యతిరేక వైఖరి అనుసరిస్తున్న మోడీ సర్కారు ఇప్పుడు ఆ వర్గంపై మరో రకంగా దెబ్బతీసింది. ముస్లింల మీద దాడులకు తోడు ఇప్పుడు పరోక్షంగా కూడా దాడు లకు దిగారు. జాతి నిర్మాణం, జాతీయ భద్రత, పేర పౌరసత్వ సవరణ చట్టం లాంటివాటి ద్వారా ఇదివరకే ముస్లింలను అణగ దొక్కడం కొనసాగుతూనే ఉంది.విద్యారంగంలో ముఖ్యంగా ఉన్నత విద్యారంగంలో అనేక కారణాలవల్ల ముస్లింలు ఇప్పటికే షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల వారికన్నా ఎక్కువగా వెనుకబడి పోయారు. అలాంటప్పుడు ఉన్న పథకాలను కూడా రద్దు చేస్తుంటే ముస్లిం వెనుకబాటుతనం మరింత పెరగక తప్పదు. కేవలం 2.76 శాతం మంది ముస్లింలే ఉన్నత విద్య అభ్యసించగలుగు తున్నారు. ఇప్పటికే పరాయివారుగా మారిపోయిన ముస్లింలను మిగతాసమా జానికి మరింత దూరంచేసే కుట్ర జరగడం దురదృష్టకరం.ఇకనైనా మైనారిటీల స్థితిగతులను అర్థం చేసుకొని పరిశోధన ఫెలోషిప్‌ను పునరుద్ధరించాలి. ●


క్రిస్‌మస్ వేడుకలలో ఎంపి కృష్ణదేవరాయులు, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మత పెద్దలు

అమరావతి వార్త


చిన్నారిని ఎత్తుకొని ఆశీర్వదిస్తున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

# జగన్ పాలనలో అన్నింటా దోపిడీ

**చిలకలూరిపేట, డిసెంబర్26, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు అన్నింటా దోపిడికి గురి అవుతున్నారని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావుఅన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని 13,14 వార్డులలో టిడిపి నాయకుల ఆ ధ్వర్యంలో ఎర్పాటు చేసిన "ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. వార్డులలోఇంటింటికి తిరుగుతూ ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి క్యాలెండర్‌ను పంపిణీచేశారు. ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను నమోదుచేసుకుని టోల్‌ఫ్రీ నెంబర్‌కు మిస్‌డ్ కాల్ఇవా ్వలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రతి పనిలోని ప్రజల నుండి వైసిపి నాయకులు డబ్బులు దండుకుంటున్నారన్నారు. మంత్రి విడదల రజిని గురించి మాట్లాడుతూ మంత్రికి ప్రజా సమస్యలకంటే పబ్లిసిటి వైనే ఎక్కువ మక్కువ అన్నారు. ముఖ్యమంత్రి అందరికీ షేవింగ్ చేస్తూ తాను మాత్రం సేవింగ్స్ చేసుకుంటున్నారని తెలిపారు. తాను అధికారంలో ఉన్నప్పుడు ఇక్కడ ఎవరికైనా సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా రూ 15లక్షలు ఇప్పించానన్నారు. ఒక బిసి మహిళ భర్తకు కూడా ఉచితంగా వైద్యం చేయించే పరిస్థితి రాష్ట్ర మంత్రి విడదల రజినికి లేదన్నారు. పైగా దేశంలోనే అత్యుత్తమ వైద్య విధానం అంటూ ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. టిడిపి హయంలో ఇచ్చిన బిసి,ఎస్,ఎస్‌టి ల సబ్‌ప్లాన్ నిధులను పక్కదారి పట్టించారని, చంద్రన్న భీమా, చంద్రన్న కానుకలను కూడా రద్దుచేశారన్నారు డ్వాక్రా మహిళలకు టోకరా పెట్టారని ద్వాక్రా మహిళలు ఆరుగాలం శ్రమించి డబ్బు కుడపెట్టుకుంటే మంత్రి ద్వాక్రా గ్రూపుల వద్దనుంచి ఒక్కొక్క సభ్యురాల వద్దనుంచి పురుషోత్తమపట్నంలో రూ 5వేలు వసూలు చేస్తున్నారని గ్రాపుకు షుమారు రూ 75వేలు వసూలు చేస్తున్నారని ఈ డబ్బులన్ని మంత్రి కుటుంబసభ్యులను వెళుతున్నాయన్నారు. ద్వాక్రా మహిలల వద్ద డబ్బు వసూలు చేయడం అన్యాయమన్నారు. నియోజకవర్గంలో రేషన్ మాఫియా దందా నడుసు_ందన్నారు. గడప గడప కార్యక్రమంలో మంత్రి దృష్టికి ప్రజలు సమస్యలు తీసుకువెళదామనుకుంటే పోలీసులు మంత్రి దగ్గరకు ప్రజలను రానివ్వటంలేదన్నారు. ప్రభుత్వం రూపాయికి కిలో ఇచ్చే బియ్యాన్ని కూడా బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటూ రేషన్ మాఫియాకి మంత్రి వర్గీయులు తెరతీసారన్నారు. మంత్రి గురించి మాట్లాడితే బిసి మహిళ అంటారు కానీ ఆమెచేసే అక్రమాల గురించి మాత్రం మాట్లాడరు అన్నారు.


13,14 వార్డులలో టిడిపి నిర్వహించిన ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమంలో మాట్లాడుతున మాజీమంత్రి ప్రత్తిపాటి

బిసి మహిళ అయినంతమాత్రాన ఆ మంత్రి అక్రమాలకు అవినీతికి పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవాలా? అని ప్రశ్నించారు. వార్డులలో 45 సంవత్సరాలు నిండిని మహిళలకు ప్రభుత్వం ఇస్తున్న ఆసరా పథకానికి వాలంటీర్లు రూ 7వేలనుంచి 8వేలు డిమండ్ చేస్తున్నారన్నారు. ఈ డబ్బులన్ని మంత్రి ఖాతాలోకి వెళుతున్నాయన్నారు. భర్త చనిపోయిన బీసి మహిళకు సంవత్సర కాలం గడిచినా ఇప్పటివరకు పెన్షన్ ఎందుకు ఇప్పించలేదన్నారు. ప్రభుత్వ పదకాల పేరుతో ప్రజల రక్తాలు తాగుతున్నారన్నారు. కుటుంబానికి ఒక్కరు మందు త్రాగేవారుంటే సంవత్సరానికి మంత్రికి లక్ష రూపాయిల వరకు టాక్స్ చెల్లించాలన్నారు.

టిడ్కో ఇళ్లపై ఎన్నికలకు ముందు ఒకమాట, తరువాత మరొక మాటా మంత్రి రజిని మార్చారన్నారు. మంత్రి విడదల రజినిపై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు.

ఈ కార్యక్రమంలో 14వ వార్డు టిడిపి నేతలు తన్నీరు పోతురాజు, గోపి, మన్యం నాగేశ్వరరావు, బత్తుల తిరుపతయ్య, గుంజి శ్రీరామ్, షేక్ సలీం, ఎన్‌కె వెంకటేశ్వరమ్మ, షేక్ షరీఫా, బెల్లంకొండ ప్రసాద్, తన్నీరు గోవిందరాజు, బి నాగరాజు, బి అనీల్, టి తిరుపతయ్య, బి అంకమ్మరావు, వై మహేష్, బి వెంకయ్య, బి శ్రీను, కె వెంకటస్వామి, 13వ వార్డు టిడిపి పార్టీ నేతలు, క్లస్టర్ ఇన్‌చార్జి ముల్లా కరిముల్లా, యూనిట్ ఇంచార్జి కరిముల్లా, షేక్ ఇబ్రహీం, షేక్ భారీసైదా, షేక్ బాజీ, షేక్ బషీరున్, షేక ఫామీద, షేక్ రహీం,నాగూర్, ముజఫర్, సిద్దిక్, మునాఫ్, అత్తర్ మీర్‌షా, ఖ్వాదర్, అక్రమ్, అబ్దుల్ రజాక్,రహమాన్, తహీర్ గఫూర్, ఫారూక్, సుభాని, షరీఫ్, మస్తాన్‌వలి, బాజీ, షబ్బీర్, నాగూర్, ముస్తఫా, సుభాని, ఖాసీం, బుడేఖాన్,జమీర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, జానీ, ఇమ్రాన్,పార్టీ నేతలు షేక్ కరిముల్లా, ఎస్‌ఎస్ సుభాని, మద్దిబోయిన శివ, బీమవరపు సుబ్బారావు, జంగా వినాయకరావు, ఎ సీతారామిరెడ్డి, దామర్ల మనోహర్, అవ్వారు బసవయ్య, జంజనం వెంకటేశ్వరరావు, షేక్ సాయిబాబు, చింతకాయల కోటేశ్వరరావు, నిమ్మకాయల ప్రసాద్, గోపదేశి గంగాధర్, యేసుబాబు, ఉదయ్‌సింగ్, శంకర్‌సింగ్, బాలాజీ సింగ్, పూర్ణసింగ్, దండాగిరి శ్రీరాం, తుపాకుల అప్పారావు, చెన్నూరి చిరంజీవి, టిడిపి పార్టీ కౌన్సిలర్లు కంచర్ల కరుణ, జంగా సుజాత, మహిళా నేతలు జరీనాసుల్తానా, అమరా రమాదేవి, పోపూరి లక్ష్మీ, మిరియాల రత్నకుమారి, షేక్ గౌస్యా, అద్దంకి అనితాబాయి, మిద్దెల వనితాబాయి, అనంతలక్ష్మీ, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తండ్రి సన్నిధి మందిరంలో మంత్రి రజనీ ప్రత్యేక ప్రార్థనలు

**చిలకలూరిపేట, డిసెంబర్26, ప్రభాతవార్త:** పవిత్ర క్రిస్మస్ పండుగు పురస్కరించుకొని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని క్రిస్మస్ ప్రత్యేక ప్రార్దనలు





నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని తండ్రి సన్నిధి మందిరంలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించి క్రిస్మస్ కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బ్రదర్ షాలేమురాజు వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యమ్రంలో వైసిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఘనంగా సుచరిత పుట్టినరోజు వేడుక, క్రిస్మస్ వేడుకలు

### -మహాలక్ష్మి వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ

**బొర్రావారిపాలెం (పత్తిపాడు), డిసెంబర్ 25, ప్రభాతవార్త:** ప్రత్తిపాడుమంలంలోని బొర్రావారిపాలెం గ్రామంలోని మహాలక్ష్మి వృద్ధాశ్రమంలో స్థానిక ఎమ్మెల్యే మేకతోటి సుచరిత పుట్టినరోజు వేడుకతోపాటు, క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



ఈసందర్భంగా మండల వైకాపా ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వైకాపా అధ్యక్షుడు గట్టు విజయకుమార్, ఎంపిపి దాసరి అన్నమ్మ, వైస్ ఎంపిపి అఫ్రినా సుల్తానా, మార్కెట్ యార్డు డైరెక్టర్ బాపతు వెంకటరమణ, ప్రత్తిపాడు గ్రామ అభివృద్ధి అధ్యక్షుడు గంగిరెడ్డి పరమారెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు కట్టా సుబ్బారావు, సోషల్‌మీడియాల అమృతయ్య, పార్టీ నాయకులు షేక్ అబ్దుల్ సలాం, చెంచు రామారావు , పొనకల వెంకటరావు, ఆశ్రమం వృద్ధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## పేదలకు దుస్తుల పంపిణీ

**విజయవాడ, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** మానవాళికి ప్రేమ కరుణ, దయ పంచిన క్రీస్తు జననం సందర్భంగా క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత రాజరాజేశ్వరి పేటలో జెఎస్ మినిస్ట్రీన్ అధినేత పాస్టర్ తమ్మ మధుసూధన్‌రెడ్డి సంఘ సభ్యుల ఆధ్వర్యంలోచర్చిలో జరిగిన కార్యక్రమంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.



ముఖ్యఅతిథులుగా దైవ సందేశకులు ఎం డబ్లు జోల్ పాల్గొని నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేవుని మొక్క అత్యంత విలువైన సందేశాన్ని భక్తులకు బోధన చేశారు.. అనంతరం మరో ముఖ్యఅతిథి స్థానిక కార్పొరేటర్ 54 డివిజన్ యలకల చలపతిరావు మాట్లాడుతూ కులమతాలకు తావులేకుండా నిరపేదలకు జెఎస్ మినిస్ట్రీస్ అండగా ఉండటం అభినందనీయమని అన్నారు. అనంతరం పాస్టర్ మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పేదభక్తులకు నూతన వస్త్రాలను కార్పొరేటర్ చలపతిరావు అందజేశారు. పలువురు భక్తులు, సంఘసభ్యులు పాల్గొన్నారు.

## క్రీస్తు మతం కాదు మార్గం

**గుంటూరు, డిసెంబర్25, ప్రభాతవార్త:** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక్కడి శారదా కాలనీ షాలేం ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో



నిర్వహించినప్రత్యేక ప్రార్థనల్లో నియోజకవర్గ తెదేపా ఇన్‌చార్జి మహమ్మద్ నశీర్, తెదేపా ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు గుడిమెట్ల దయారత్నంతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా మహమ్మద్ నశీర్ మాట్లాడుతూ, క్రీస్తు మతం కాదని ఒక మార్గం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా మతపెద్దలు క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనలుచేశ్వారు..



కార్యక్రమంలో మహంకాళి నర్సింహారావు, మాల్యాద్రి, గౌరి, పలువురు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగు

**చనుబండ (చాట్రాయి)డిశంబరు25, ప్రబాతవార్త**

ప్రజలు శాంతియుతంగా మెలగాలని ఏసుక్రీస్తు సందేశాన్ని అందించారని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. క్రిష్టమస్ సందర్భంగా మండలంలోని చనుబండ బేతస్తా పెందికోస్తు ప్రార్దనా మందిరంలో చర్చిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏసుక్రీస్తు సందేశాన్ని అందరూ పాటించి శాంతియుతంగా మెలగాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ మతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలని, ఎవరి మతాల సాంప్రదాయాలు వారు పాటించినప్పటికీ మనుషులంతా కలిసి ఉండాలనే సారాంశాన్ని ఏసుక్రీస్తు ప్రజలకు వివరించారని చెప్పారు. క్రిష్టమస్ సందర్భంగా మండలంలో ఉన్నక్రైస్తవ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియచేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏసుక్రీస్తు అందించిన మార్గాన్ని అవలంబించుకొని ఘర్షణలకు దూరంగా ఉంటూ శాంతినే నమ్ముకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడి రాఘవరెడ్డి, ఎం.పి.పి. లంకా నిర్మల మాట్లాడుతూ క్రీస్తు ప్రభోదాలను పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చనుబండ సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, కృష్ణారావుపాలెం ఎం.పి.టి.సి. చింతకుంట్ల వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించగా మండల కేంద్రమైన చాట్రాయిలో ఆర్.సి.ఎం. చర్చి ఆద్వరంలో ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రతాప్

## రూ.8కోట్ల30లక్షలతో పరగటిచర్ల గ్రామ అభివృద్ది

**రొంపిచర్ల, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలంలోని పరగటిచర్ల గ్రామంలో గడిచిన మూడేళ్ల కాలంలో సంక్షేమ, అభివృద్ది కార్యక్రమాల రూపంలో రూ.8కోట్ల30లక్షలు ప్రజలకు అందించటం జరిగిందని ఎమ్మెల్యే


కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు

డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రామంలో గడపగడపకు కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 650కుటుంబాలు ఉంటే 240 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వటం జరిగిందన్నారు. పంచాయతీఏర్పాడిన తర్వాత రికార్డు సృష్టించి వైకాపా అభ్యర్ధి సర్పంచ్‌గా విజయం సాధించటం జరిగిందన్నారు. గ్రామంలో ఎస్‌సి, ఎస్టీ కాలనీలలో రోడ్లు, డ్రైన్లు, బోర్‌లు ఏర్పాటు చేయాలని స్దానికులు కోరారని పేర్కొన్నారు. ఎంపీగ్రాంట్ రూ15లక్షలు, సచివాలయం రూ.20లక్షల నిధులతో అభివృద్ది పనులు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**మాచర్ల, డిసెంబరు 25 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చర్చిలలో శనివారం అర్థరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఆయా చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. పాస్టర్లు భక్తులకు దైవ సందేశాన్ని అందించారు. ఏసుక్రీస్తు జననంపై వివరించారు. క్రైస్తవులు


క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే పీఆర్కే

నూతన వస్త్రాలను ధరించి చర్చిలలో చేరుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పట్టణంలోని లెనిన్ గృహంలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస మ్రస్ కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, గురజాల వైసీపీ నేతలు యెనుముల మురళీధరరెడ్డి, కేశవరెడ్డి, బడేజాని తదితరులు పాల్గొన్నారు.

## పొన్నూరులో ప్లెక్సీ వివాదం

### -క్షమాపణ చెప్పిన డిపో మేనేజర్

### -పోలీసులు, కాపుపెద్దల చొరవతో సద్దు మణిగిన సమస్య


రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేస్తున్న వంగవీటి మోహనరంగా అభిమానులు

**పొన్నూరు, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** డిపో మేనేజర్ డౌన్ డౌన్....డౌన్ డౌన్...కట్టాలి....కట్టాలి పీకేసిన ప్లెక్సీని అనే నినాదాలతో పట్టణంలోని ఆర్టీసి డిపో దద్దరిల్లిపోయింది. అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 26వ తేదీన తెలగపాలెం రామమందిరం వద్ద దివంగత నేత వంగవీటి మోహనరంగా కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించేం దుకు కాపు సంఘీయులు నిర్ణయించారు. అందుకు సంబంధించిన ప్లెక్సీలను పట్టణంలోని పలు కూడళ్ళలో కూడా ఏర్పాటు చేశారు. అందులో భాగంగానే ఆర్టీసి డిపో సైకిల్ స్టాండ్ సమీపంలో కూడా ప్లెక్సీని ఏర్పాటు చేశారు. అయితే ఈ ప్లెక్సీని డిపో మేనేజర్ శ్రీనివాస్ అనుమతిలేకుండా ప్లెక్సీ కట్టడం ఏంటని సదరు ప్లెక్సీని తొలగించారు. దీంతో కాపు సంఘం యువకులు జీబిసిరోడ్డుపై ఆర్టీసి డిపో వద్ద బైఠాయించి రాస్తారోకో చేశారు. డీపో మేనేజర్ చర్యలను నిరసించారు. మొన్నటి వరకు ఓ రాజకీయ పార్టీకి చెందిన ప్లెక్సీ ఉంటే తొలగించని డిపో మేనేజర్ మా నాయకుడు వంగవీటి మోహనరంగా ప్లెక్సీని తొలగించడం ఏంటమని, కాపులు ఏ విధంగా కనబడుతు న్నారు.... కాపులను చిన్నచూపు చూస్తారా..? అంటూ యువకులు ప్రశ్నించారు. రాస్తారోకోతో పెద్ద ఎత్తున రోడ్డుకిరువైపులా వాహనాలు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. విషయం తెలుసుకొన్న రూరల్ సిఐ ప్రభాకరరావు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వచ్చారు. కాపునాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, యరసాని శ్రీరామమూర్తి, వట్టిప్రోలు రంగారావు, కత్తుల రవికిరణ్ తదితరులతో చర్చించారు. డిపోమేనేజర్ క్షమాపణ చెప్పాలని, ప్లెక్సీని మళ్ళీ కట్టాలని యువత పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దీంతో చేసేది ఏమీలేక డిపో మేనేజర్ శ్రీనివాస్ ఆందోళన కారులకు క్షమాపణ చెప్పారు. అనంతరం ప్లెక్సీని సదరు స్థానంలో ఏర్పాటు చేశారు. ఆందోళన కారులు రాస్తారోకో విరమించారు. దీంతో సమస్య సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో అమిరినేని సాంబశివరావు, ఆకుల రామమోహన్, డేగల శ్రీరామమూర్తి, బొద్దులూరి రంగారావు, కాంట్రాక్టర్ ఉమ, అంబటి వెంకటేశ్వరరావు, పల్లికల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు చూపిన శాంతి మార్గం అచరణీయం

**బాపట్ల, డిసెంబర్25,(ప్రభాతవార్త.:**
బాపట్ల నియోజకవర్గంలో క్రీస్తు పుట్టిన రోజుని పురస్కరించుకుని క్రిస్మస్ పండుగను క్రైస్తవ సోదరులు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా ప్రాంతాలలోని చర్చీలను విద్యుత్‌దీపాలతో,అందంగా అలంకరించుకున్నారు. ప్రార్ధనా మందిరాలలో ప్రార్ధనలు నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు చర్చిలల్లో నాయకులు ,పలువురు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.



**యేసు ప్రభువు అందరివాడు-టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ**
యేసు ప్రభువు అందరివాడని,ఆయన చెప్పిన ప్రేమ,సమాదానం,ఐక్యత ప్రతి మనిషి ఆచరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు.క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని చెంగళ్‌రాయతోటలో గల ఎఐఎలీసి చర్చిలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వమానవాళి అనందోత్సవాలతో జరుపుకునే అతి పెద్ద పండగ క్రిస్మస్ అన్నారు. క్రిస్మస్ పర్వదినాన జనులంతా సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. దైవజనులకు ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రభువైన ఏసుక్రీస్తు బోధనల సారాంశాన్ని ప్రతి మానవుడు అర్ధం చేసుకోవాలన్నారు. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుమన్న ప్రభువు పిలుపును స్వీకరించాలని అవసరంలో ఉన్న వారిని ఆదుకోవడం,అండగా ఉండటం,చేతనైన సహాయాన్ని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు దయాబాబు ,పాలెమ్‌రాజు,సలగల సురేష్,ఆడే వంశీ,జార్జ్,క్రైస్తవ పెద్దలు,పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**ఎ కొండూరు,డిశంబరు 25,(ప్రభాతవార్త**
ఎ కొండూరు మండలంలో క్రైస్తవ సోదరులు ఆదివారం క్రిస్మస్ పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.కొండూరు సి.ఎస్.ఐ.చర్చిలో టీనరీ చైర్మన్ ఘంటా రాజేశ్వరరావు,కౌన్సిల్ మెంబరు వనపర్ల దేవిద్‌రాజు, ఫాస్టర్ మోజెస్ ఆధ్వర్యంలో శనివారం అర్ధరాత్రి 2 గంటల నుండి ఆదివారం తెల్లవారుజామున ఐయుదు గంటల వరకు ఆదివారం ఉదయం 10గంటల నుండి 12 గంటలవరకు క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు గావించారు. కంభంపాడు, కొడూరు, మారేపల్లి పోలిశెట్టిపాడు ఆర్.సి.ఎం. చర్చిలలో కంభంపాడు ఆర్.సి.ఎం. చర్చి విచారణ గురువులు బుంగా సురేష్ ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.చీమలపాడు కల్వరి సియోను ప్రార్ధనా మందిరంలో ఫాస్టర్ కొచ్చర్ల విజయరావు, చంద్రమ్మ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ విజయరావు కేక్ కట్ చేసి అందరికీ కేకులు పంచిపెట్టి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక సి.ఎస్.ఐ. చర్చిలో ఫాస్టర్ కొచ్చర్ల క్రీస్తు భూషణం ఆధ్వర్యంలో క్రైస్తవ సోదరీ సోదరీమణులు ప్రత్యేక ప్రార్ధనలు క్రీస్తు గీతాలను ఆలపించారు. గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున గొప్ప ఊరేగింపు నిర్వహించి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో శోభానమాయంగా అలంకరించారు. హిందూ ముస్లీ సోదరులకు క్రైస్తవ సోదరులు మండలంలో అందరికీ శుభాకాంక్షలు తెలియచేశారు.

# వాజ్‌పాయ్ హయాంలో అన్ని రంగాలలో అభివృద్ధి

**ఎ.కొండూరు,డిశంబరు25,ప్రభాతవార్త** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో భారతీయజనతాపార్టీ ఆధ్వర్యంలో భారతీయ జనతాపార్టీ వ్యవస్థాపకులు భారత మాజీ ప్రధాని అటల్ భీహరీ వాజ్‌పాయ్ జన్మదిన వేడుకలను స్థానిక ఎ.కొండూరు క్రాస్ రొడ్డు వద్ద ఆదివారం బి.జె.పి. శ్రేణులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా ఓ.బి.సి. కోశాధికారి చింతల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ వాజ్‌పాయ్ ప్రధానిగా ఉన్న సమయంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అలాగే ప్రధానమంత్రి సడక్ యోజన కింద గ్రామీణ ప్రాంతాలలో రొడ్లు నిర్మించిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. వాజ్‌పాయ్ గొప్ప పరిపాలనా దక్షికుడని ,గొప్ప పరిపాలనా దక్షికుడని, ఉత్తమ పార్లమెంటరీయన్‌గా ఖ్యాతి చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బి.సుబ్బారావు, కె.శ్రీనివాసరావు,కార్యదర్శి దారా శ్రీనివాస కోటేశ్వరరావు, మండల ఓబిసి ఉపాధ్యక్షులు సురేంద్రనాద్, కె.శివకృష్ణ, మండల యువమోర్చా అధ్యక్షులు జగదీష్ తదితరులు పాల్గొని శ్రీ అభయాంజనేస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయంచి నివాళులు అర్పించారు.

# ఘనంగా మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:**
భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి 96వ జయంతి వేడుకలను పట్టణం,మండలంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. బిజెపి నాయకుడు దాసరి రమేష్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి ఆశయసాధనకు బిజెపి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ప్రధానమంత్రిగా వాజ్‌పేయి పాలనలో తీసుకొన్న పలు సంస్కరణలు ప్రస్తుతం విశేష ఫలితాలను ఇస్తున్నా యన్నారు. దేశాభివృద్ధిలో వాజ్‌పేయి ప్రవేశపెట్టిన సంస్కరణలను దేశ ప్రజలు మరువలేరన్నారు. పేదల సంక్షేమం కోసం వాజ్‌పేయి ప్రవేశపెట్టిన సంస్కరణలు, సామాజిక, ఆర్థిక అసమానత లను కొంత వరకు తొలగించాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పెన్నులు, బిస్కట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి సోమేశ్వరరావు, తలపల సుబ్బారావు, కొమరగిరి శ్రీనివాసరావు, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.



**పట్టణంలో జరిగిన వేడుకల్లో......**
పట్టణంలోని ఒకటోవార్డు వైష్ణవి నగర్‌లో వాజ్‌పేయి జయంతి వేడుకలను పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షుడు మొగిలిపువ్వు సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టిన ఘనత వాజ్‌పేయికే దక్కుతుందన్నారు. రాజకీయాలకు వన్నెతెచ్చిన మహా పుణ్యమూర్తిగా వాజ్‌పేయి చరిత్రలో నిలిచారన్నారు. భారతదేశ గౌర ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టిన నాయకుడు వాజ్‌పేయి అని కొనియాడారు. తొలుత వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గోవాడ కృష్ణారావు, తన్నీరు శివరామకృష్ణ, ప్రదీప్, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలను తాత్కాలికంగా నిలిపివేయాలి

**ఒంగోలు టౌన్, డిసెంబర్ 24, ప్రభాతవార్త**
ప్రభుత్వ జిఓలలో అస్పష్టత తొలగేదాకా బదిలీలను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు సిహెచ్ శ్రావణ్‌కుమార్,ఎస్ బాలాజీ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిఓ నెం.187,190 వల్ల సీనియర్‌లకు అన్యాయం జరుగుతోందని,జిఓ నెం.117 ప్రకారం రేషనలైజేషన్ చేయడంతో ప్రైమరీ,యుపి స్కూల్స్ నష్టపోతున్నాయన్నారు.రోజువారి నిర్ణయాలు వెబెక్స్ ద్వారా అధికారులకు చేరుతున్నా,సొంత నిర్ణయాలకు గందరగోళానికి గురిచేస్తున్నారన్నారు.జిఓ నెం.128 ప్రకారం 10 సెక్షన్‌ల తరువాత రెండవ హిందీ పోస్టు కేటాయించడంలేదని,అధికారుల వ్యవహార శైలి కారణంగా సీనియారిటీ వివాదాలతో వేకెన్సీలు తెలియక కొంత మందిఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకోలేక పోయారన్నారు.కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి నివారించేందుకై బదిలీలను తాత్కాలికంగా ఆపాలని,సవరణలు చేపట్టిన తర్వాతనే బదిలీల ప్రక్రియ కొనసాగించాలన్నారు.

# హాకీ బాలుర జట్ల ఎంపిక

**ఒంగోలు టౌన్, డిసెంబర్ 25, ప్రభాతవార్త**
హాకీ ప్రకాశం ఆధ్వర్యంలో స్థానిక డిఆర్ఆర్ఎం హైస్కూల్ మైదానంలో సబ్ జూనియర్,జూనియర్ జట్ల ఎంపికనిర్వహించారు.సబ్ జూనియర్ బాలుర జట్టుకు యువరాజ్,రోహిత్,బాలాజీ,మల్లికార్జున,విజయరాజ్(మైనంపాడు),వాసు,గోపి,శివమణి,చరణ్(గోనుగుంట),గణేష్,అమిత్,సంజయ్(చీమకుర్తి),రిత్విక్,శ్రీహరి(వెన్నూరు),వినయ్‌కుమార్,ఆంజనేయప్రసాద్,గురుశంకర్(వెలుగొండ),జూనియర్ బాలుర జట్టుకు భానుప్రకాష్,యువరాజ్,రాజేష్,లింగయ్య,వెంకటేశ్వర్లు,హుస్సేన్,శ్రీకాంత్(మైనంపాడు),హరికృష్ణ,భరత్,కార్తీక్,శివకుమార్,శివగణేష్(గోనుగుంట),సతీష్(ఎస్ఎన్‌పాడు),షాహీద్(చీమకుర్తి),వికాస్‌వర్ధన్(ఒంగోలు) ఎంపికయ్యారు.ఎంపిక ప్రక్రియను చంద్రశేఖర్‌రావు,రవికుమార్‌నిర్వహించగా,ఎంపికైన క్రీడాకారులను వ్యాయామ ఉపాధ్యాయులు కుమార్,మల్లిక్,వెంకట్రావు,రాజకుమార్ అభినందించారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# చురుగ్గా గోదాము నిర్మాణం పనులు

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** రైతుల ప్రయోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు గ్రామాల్లో నిర్మాణం చేస్తున్న గిడ్డంగుల నిర్మాణ పనులు కొన్ని గ్రామాల్లో నత్తనడకన సాగుతుండగా, మరికొన్ని గ్రామాల్లో వేగవంతంగా సాగుతున్నాయి. రైతులు పండించిన పంటలను గ్రామంలోనే నిల్వ చేసుకొనేందుకు ప్రతి సచివాలయం పరిధిలో గోదాముల నిర్మాణానికి ప్రభుత్వం స్థలాలను గుర్తించి, వాటిలో గోడౌన్‌ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలో గోడౌన్ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటికై బేస్‌మట్టం పూర్తిచేసిన కాంట్రాక్టర్ పెద్ద పెద్ద ఇనుప గడ్డర్లతో గోదాము నిర్మాణానికి సంబంధించిన పనులను చేపట్టారు. ఇకపైన కప్పు పూర్తి చేసి చుట్టూ గోడలు నిర్మాణం చేయాల్సి ఉంది. ఈ గోదాము నిర్మాణానికి ప్రభుత్వం రూ.40లక్షల నిధులను కేటాయించింది. సర్పంచి ఇక్కుర్తి మల్లికార్జునరావు పర్యవేక్షణలో సాగుతున్న ఈ పనులు ప్రారంభంలో గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు అభ్యంతరాలు తెలియజేయడంతో కొంతకాలం నిలిచిపోయాయి. అయితే గ్రామస్తులు సర్పంచికి పూర్తి సహకారం అందివ్వడంతో సమస్యలన్నింటికి ఎదురు నిలిచి రైతుల సౌలభ్యం కోసం గోదాము నిర్మాణాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గ్రామానికి అవసరమైన మౌళిక వసతుల కల్పనకు అత్యధిక ప్రోత్సాహం ఇస్తున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రోత్సాహం, గ్రామస్తుల సహకారం మద్దతుతో గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్ తదితర నిర్మాణాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. తనను సర్పంచిగా ఎన్నుకున్నందుకు గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి అవసరాలకు తగ్గట్లుగా నడుచుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. త్వరలో గోదాము నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించుకోవడం జరుగుతుందని చెప్పారు.



# వంగవీటి విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

**పొన్నూరు, డిసెంబర్ 25,ప్రభాతవార్త:** కాపుల ఆరాధ్యదైవం స్వర్గీయ వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహావిష్కరణ ఈ నెల 26వ తేదీ సాయంత్రం 4.30గంటలకు జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైకాపా జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక తెలగపాలెం రామమందిరం వద్ద జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాపునాయకులు, వంగవీటి మోహనరంగా అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, మండలి బుద్ధప్రసాద్, ఉగ్గిరాల సీతారామయ్య, తులసి రామచంద్రప్రభు, వంగవీటి నరేంద్ర పాల్గొంటారని చెప్పారు. మాజీ కౌన్సిలర్, టిడిపి నాయకుడు యరసాని శ్రీరామమూర్తి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కాపులంతా పాల్గొని కాపులంతా ఐకమత్యంతో ఉన్నారనే విధంగా నిరూపించాలన్నారు. వంగవీటి మోహనరంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. వేలాదిగా కాపు నాయకులు, కార్యకర్తలు, రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో డేగల శ్రీరామమూర్తి, కత్తుల రవికిరణ్, వట్టిప్రోలు రంగారావు, ఆకుల రామమోహన్, యన్నం నాయుడు, అమిరినేని సాంబశివరావు, అంబటి వెంకటేశ్వరరావు, పల్లికల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# సాహితీ రుద్రమ్మ లక్ష్మీకాంతమ్మ

**బాపట్లరూరల్, డిసెంబర్25,ప్రభాతవార్త.:**
ఆరు దశాబ్దాలపాటు అవిశ్రాంత సాహిత్య సేవ చేసి,ఆంధ్ర వాఙ్మయ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహాకవి లక్ష్మీ ్మకాంతమ్మ అని ఫోరంఫర్‌బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు తెలిపారు. లక్ష్మీకాంతమ్మ 105వ జయంతి సందర్భంగా స్థానిక టౌన్‌హాల్‌లోని ఆమె విగ్రహానికి అదివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతాంధ్ర భాషలలో వైవిధ్యంగల 18 గ్రంధాలు రాసి ఆంధ్ర సర్వస్వతిగా ఖ్యాతి కెక్కారన్నారు. ఆమె చేసిన అఖిల భారత కవయిత్రుల సంకలనం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. 19 భాషలలోని 437 మంది కవయిత్రుల రచనలను వెలుగులోకి తెచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. జాతి,కుల,మత అంతరాలు తొలగిపోవాలని ఆకాంక్షిస్తూ,విశ్వమానత సౌభ్రాతృత్వాన్ని ప్రభోధించారన్నారు. ప్రపంచ వక్తృత్వ ప్రావిణ్యానికి లక్ష్మీకాంతమ్మ పెట్టింది పేరుగా నిలిచారన్నారు. ఆమె రచనలు మానవత్వాన్ని బోధించి,జాతీయ చైతన్యాన్ని రగిలిస్తాయన్నారు. అమె ఉపన్యాస దోరణి అనన్య సామాన్యమైనదన్నారు.గోదావరి పాండిత్యం,కృష్ణా నిర్మలత్వం,గుంటూరు అవేశం లక్ష్మీకాంతమ్మ వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయన్నారు.అమె రచనలు పలు విశ్వవిద్యాలయాల్లో డిగ్రీ విద్యార్థులకు పాఠ్యాంశాలుగా నిర్ణయించారన్నారు. అమె రచనలపై అనేక మంది పరిశోధనలు చేశారన్నారు.చరిత్ర ప్రసిద్ధిగాంచిన పలువురు మహిళల పరాక్రమాన్ని ప్రస్తుతిస్తూ మహిళల విక్రమ స్ఫూపాన్ని రాణించారన్నారు.ఈ కార్యక్రమంలో నటుడు నాగేశ్వరరావు,జి.రవికుమార్,న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

**పెదకాకాని, డిసెంబర్25.ప్రభాతవార్త:**
దళారులు మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని పెదకాకాని పోలీసు స్టేషన్ సిఐ.బండారు సురేష్‌బాబు అన్నారు.అదివారం పోలీసుస్టేషన్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సిఐ.సురేష్‌బాబు మాట్లాడుతూ గంధిశ్రీను పదిసంవత్సరాలు నుండి చుట్టుపక్కల గ్రామాలలోని రైతులువద్ద పత్తిని కొనుగోలు చేసి గుంటూరులోనిమిల్లర్లుకు వేసి డబ్బులు తిరిగి రైతులకు చెల్లిస్తూ నమ్మకముగా ఉండేవాడని. అతను చెడు వ్యసనాలకు బానిసై ఒక మహిళతో సన్నిహితముగా ఉండి వ్యాపారంలో నష్టాలు రావటంతో ఈనెల 17వతేదిన కొపూరావూరు,కంతేరు గ్రామం లోని రైతులవద్ద నుండి పత్తిని కొనుగోలు చేసి గుంటూరు కాటన్ మిల్లులకు అమ్మి.రైతులకు రెండురోజులో డబ్బులు చెల్లిస్తాన్నని చెప్పి.పత్తి మిల్లువారి వద్ద నుండి 2లక్షలను తీసుకొని.తను సహజీవన చేస్తున్న మహిళ కుమారునికి పోన్ చేసి పిలిపించి డబ్బులను ఇచ్చి పంపినట్లు తెలిపారు.గుర్తు తెలియని వ్యక్తులు నాపై దాడిచెసి రైతుల డబ్బులను తీసుకెళ్లినట్లు పెదకాకానిపోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చెసినట్లు తెలిపారు.కేసునమోదు చేసుకున్న పోలీసులు తమదైన శైతిలో చెదించి ఫిరియాదే ముద్దాయిని పోలీసువారిని తప్పుడు సమాచారం ఇచ్చి వారిని దోవ పట్టించాడని తేల్చి తన వద్ద నుండి డబ్బులను,వాహనాన్ని స్వాదినం చేసుకున్నట్లు తెలిపారు.పోలీసు సిబ్బంది ఎస్సై కోలేశ్వరావు,కానిస్టేబుల్స్ శ్రీనివాసరావు,బిక్ష నాయక్,సాంసన్,వెంకటేశ్వరరావు, యానాదిలను గుంటూరుజిల్లా అర్బన్ ఎస్పి ఆరిఫ్ ఆసిఫ్ అభినందించినట్లు తెలిపారు.



# కాలినడకన పుణ్యక్షేత్రాలకు తరలిన మాలధారస్వాములు

**పామూరు టౌన్, డిసెంబరు 25, ప్రభాతవార్త**
పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఆదివారం ఆలయ ప్రధాన అర్చకులు చిమట్ల పట్టాబి స్వామి ఆశీస్సులతో ఇరుముడులు ధరించి కాలినడకన తిరుపతికి శీలం వెంకటరమణయ్య, తిరుపతికి చిలక చర్ల శ్రీనివాసులు బయలుదేరి వెళ్ళారు. కాలినడకన బయలుదేరి స్వాములకు అయ్యప్ప దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి సుబ్బయ్య, సహచర స్వాములు గ్రామస్తులు ఘనంగా అభినందించారు. మీ పాదయాత్ర విజయవంతం కావాలని ఆ స్వామివారి కరుణ కటాక్షములు మీకు లభించాలని, క్షేమంగా వెళ్ళి రావాలని, కాలినడకన బయలుదేరిన స్వాములకు అయ్యప్ప స్వాములు తదితర గ్రామస్తులు ఘనంగా వీడ్కోలు పలికి సాగనంపారు.

# కొల్లిపరలో ఘనంగా క్రిష్టమస్ వేడుకలు

### 200 మంది వృద్దులకు దుప్పట్లు పంపిణీ


**కొల్లిపర,డిసెంబరు 25 ప్రభాతవార్త:** క్రిష్టమస్ పండుగను మండలంలో క్రైస్తవలు భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు.చర్చిలకు వెళ్ళి ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.పాస్టర్లు ఏసుప్రభువు యొక్క గొప్పతనాన్ని,మహిమలను గురించి భక్తులకు వివరించారు.ఈ సందర్భంగా వరల్డ్ మిషనరీ ఇవాంజిలిజమ్ ఆఫ్ ఇండియా చర్చి పాస్టరు రెవరెండ్ గోదా జయపాల్ మాట్లాడుతూ అందరు పొరుగు వారిని ప్రేమించి,వారిని ఆదరించటమే క్రిష్టమస్ పర్వదినసందేశమన్నారు.లోక రక్షకులు జన్మదినం సకల పాపాలు తొలగి మోక్షం లభిస్తుందని,క్రీస్తు జననం డిసెంబరు ఒక గొప్ప వేడకగా క్రైస్తవులు ఆరాదిస్తారన్నారు.క్రీస్తు భోధనలు ఆచరనీయమని,అటువంటి ఉత్తమమైన లక్షణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు.
అనంతరం పాస్టరు రెవరెండ్ గోదా జయపాల్ ఆద్వర్యంలో 200 మంది వృద్దులకు చీరలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక,దాతలు పిల్లి దయారత్నరాజు,బత్తుల శ్రీధర్,వై.విజయకుమార్,కనపర్తి అబ్రహం లింకన్,లైన్‌మెన్ టి.సురేష్,ధర్మారావు,వైసీపీ నాయకులు పిల్లి గంగాధరరావు,మంద్రు రాజు,ఆనందశేఖర్,బి.కార్తీక్,యాకోబు,బేతాళ భూషణం తదితరులు ఉన్నారు.కొల్లిపర లూథరన్ చర్చిలో భక్తులను ఉద్దేశించి పాస్టరు సుమన్‌బాబు మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలన్నారు.భూలోకంలో మానవ జీవితం గడిపిన ఏసుక్రీస్తు జీవితం త్యాగానికి ప్రతి రూపమన్నారు.ఇదే విధంగా మండలంలోని అత్తోట, తూములూరు ,కొల్లిపర,మున్నంగి, వల్లభాపురం గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాలలో క్రిష్టమస్ పండుగను క్రైస్తవులు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఒకరికి ఒకరు క్రిష్టమస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





# ఘనంగా అటల్‌బిహారీ వాజ్‌పాయ్ జయంతి

**చిలకలూరిపేట, డిసెంబర్25,ప్రభాతవార్త:**
భారతరత్న, భారతదేశ మాజీ ప్రధాని అటల్‌బీహరి వాజ్‌పాయి జయంతి కార్యక్రమాలను పట్టణంలో బిజెపి కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బిజెపి కార్యాలయంలో అట్‌బీహరి వాజ్‌పాయ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అన్నపురెడ్డి లక్ష్మణ్, పొత్తూరి బ్రహ్మానందం, మైనారిటి మోర్చా రూరల్ మండలాల అధ్యక్షులు పోతవరం సుభాని, పట్టణ ఓబిసి మోర్చా అధ్యక్షులు కుప్పం కళ్యాణ దుర్గారావు, ఆఫీస్ సెక్రటరి గుమ్మ బాలకృష్ణ, ఓబిసిసెక్రటరి జె రాయుడు ఎస్ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.



**ఓబిసి మోర్చా పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో:** .పట్టణంలో పల్నాడు జిల్లా కార్యాలయంలో ఆదివారం మాజీప్రధాని అటల్‌బిహారి వాజ్‌పాయ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాంలో పల్నాడు జిల్లా ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిమూలం గురుస్వామి ముఖ్య అతిధిగా పాల్గొని ముందుగా అటల్‌బీహరి వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం వాజ్‌పాయ్ జీవిత చరిత్రను, ఆశయాలను కార్యకర్తలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 139,139,140,141,142 బూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





**వల్నాడు జిల్లా నియోజకవర్గ కార్యాలయంలో:** మాజీ ప్రధాని ఆట్‌బిహారీ జయంతి వేడుకలను పల్నాడు జిల్లా బిజెపి కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డి పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి దండా వెంకటశ్రీనివాసకుమార్, మన్‌కీ బాత్ కన్వీనర్ మాలెంపాటి శ్రీనివాసరావు, కె పుల్లారావు, నందిగం రాజు, నండిగం జోజెఫ్ తదతరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# కారంపూడిలో ఘనంగా క్రిస్మస్ ప్రార్ధనలు

**కారంపూడి, డిసెంబరు 25 ప్రభాతవార్త:** కారంపూడి పట్టణ, మండల పరిధిలో ఆదివారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి నుంచే చర్చిలకు భక్తులు చేరుకున్నారు. ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. చర్చిలను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. చర్చిలలో క్రీస్తు జననంపై పాస్టర్లు వివరించారు. భక్తులకు దైవ సందేశమందించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు.



## ప్రేక్షకులకు ధన్యవాదాలు

**: 'ధమాకా' విజయోగత్సవ సభలో దర్శకుడు త్రినాధరావు నక్కిన**

**మాచర్ల, డిసెంబరు 25:** దమాకా సినిమాన్ని విజయవంతం చేసిన ప్రేక్షకులకు కృతజ్ఞతలని ఆ సినిమా దర్శకుడు నక్కిన త్రినాధరావు అన్నారు. ఆదివారం మాచర్ల పట్టణానికి విచ్చేసిన ఆయన థియేటర్‌లో సందడి చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సినిమా ఇంతటి విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. దుర్గి మండలం అడిగొప్పులలో అమ్మవారి దర్శనానికి వచ్చినట్లు చెప్పారు. ఆయన వెంట ప్రముఖ నిర్మాత దాసరి కిరణ్‌కుమార్, దర్శకుడు పులుసు సత్యారెడ్డి ఉన్నారు.



## రోడ్డుప్రమాదంలో మటన్ వ్యాపారి మృతి: పండుగ పూట విషాదం

**మాచర్ల క్రైం, డిసెంబరు 25 ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి మటన్ వ్యాపారి మృతిచెందిన సంఘటన దుర్గి మండలం తేరాల వద్ద ఆదివారం జరిగింది. దుర్గి మండలం పోలేపల్లికి చెందిన ఎండూరి మరియదాసు (45) మటన్ వ్యాపారం నిర్వహిస్తుంటాడు. ఆదివారం స్వగ్రామమైన పోలేపల్లి నుంచి తేరాలకు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి కిందపడిపోయాడు. తీవ్ర గాయాలపాలైన మరియదాసును పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు చెప్పారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇరువురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.



## అన్నదానానికి రూ.1,01,016ల వితరణ

**దుర్గి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి సన్నిధిలో జరుగుతున్న అన్నదానానికి రూ.1,01,016లు అంద చేశారు. ఆదివారం సినీ, దర్శక నిర్మాతలు, టిటిడి బోర్డు సభ్యులు దాసరి కిరణ్‌కుమార్, నక్కిన త్రినాధరావు, పులుసు సత్యారెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని అన్నదాన నిమిత్తం కిరణ్‌కుమార్ ఈ నగదును అందచేశారు. హీరో రవితేజ నటించిన ధమాకా మ్యూవి విజయవంతమైనందుకు వారు అమ్మవారు సన్నిధిలో ప్రతే ్యక పూజలు చేసి అన్నదానానికి ఈ నగదును ఆలయ ఈవో నరసింహబాబుకు అందచేశారు. వారి వెంట చెన్నుపాటి శ్రీనివాసాచారి, రంగా సత్యనారాయణ, శెట్టిపల్లి కోటేశ్వరరావు, జక్కా రమేష్, కటకం వెంకటేశ్వర్లు ఉన్నారు.



## చర్చికి మైక్‌సెట్ బహుకరణ

**దుర్గి, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ధర్మవరం తెలుగు బాప్టిషియన్ చర్చికి మైక్‌సెట్‌ను బహుకరించారు. గ్రామ సర్పంచ్ గంగవరపు లక్ష్మీవెంకటరెడ్డి రూ.25వేల విలువ గల మైక్‌సెట్‌ను ఆదివారం అందచేశారు. మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైయస్ఆర్‌సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు మైక్‌సెట్‌ను అందచేసినట్లు లక్ష్మీవెంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఫాస్టర్ రావెల బాబు, నాగెండ్ల మరియదాసు, నాగెండ్ల దాసు, నాగెండ్ల కాటయ ్య, నాగెండ్ల ఏసు తదితరులు పాల్గొన్నారు.

## తాతపూడిలో వ్యవసాయ భూములను పరిశీలించిన సిటిఆర్ఐ బృందం

**చిలకలూరిపేట, డిసెంబర్25, ప్రభాతవార్త:** మండలంలోని తాతపూడి గ్రామంలో వ్యవసాయ భూములను సిటిఆర్ఐ సభ్యులు పరిశీలించారు. రాజమండ్రి వ్యవసాయ పరిశోధన కేంద్రం నుండి విచ్చేసిన సిటిఆర్ఐ బృందం ఆదివారం వ్యవసాయ భూములను పరిశీలించి రైతులకు పంట విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర సూచనలు తెలియచేశారు. ఈ సందర్భంగా సిటిఆర్ఐ డైరక్టర్ డాక్టర్ శేషు మాట్లాడుతూ ఈ ప్రాంతాలలో నికోటిన్ శాతం ఎక్కువగా ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో 30వేల హెక్టార్లలో బార్లీసాగు జరుగుతందన్నారు. 31 మిలియన్ ఆకు పండిస్తున్నట్లు, రెండు రకాల ఆకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు సిటిఆర్ఐ బృంద సభ్యులు పాల్గొన్నారు.




## కూనల గంగారత్నంకు ఘననివాళి

**చిలకలూరిపేట, డిసెంబర్25, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు, మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ మరియు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కూనల సుబ్రహ్మణ్యం తల్లిగంగా రత్నం ఆదివారం మృతిచెందారు. కాగా విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యుడు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ వారి నివాసానికి వెళ్లి గంగా రత్నం భౌతికదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కూనల సత్యనారయణ, సుబ్రహ్మణ్యంలను, వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతని తెలియచేశారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

**చర్చిలలో ప్రత్యేక ప్రార్దనలు**

**యడ్లపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని పురాతన చర్చిలతోపాటు నూతనంగా ఏర్పాటుచేసిన చర్చిలలో అదివారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. క్రైస్తవ సోదరులు అత్యంత ఘనంగా జరుపుకొనే క్రిస్మస్ వేడుకల సందడి శనివారం అర్ధరాత్రి నుండే ప్రారంభమైనాయి. అన్ని గ్రామాలలో చర్చిలను వివిధ రంగులతో సుందరంగా తీర్చిదిద్దారు. అర్ధరాత్రి సమయంలో క్రొవ్వత్తులు వెలిగించి క్రీస్తు జననాన్ని స్వాగతిస్తూ ప్రార్దనలు నిర్వహించారు. క్రిస్మస్ ప్రారంభసూచికగా కేక్‌లను కట్‌చేసి మిఠాయిలు పంచి అనందోత్స వాల మధ్య పండుగను జరుపుకున్నారు. పురాతన తిమ్మాపురం గ్రామంలోని చర్చిలలోని దైవగురువులు గ్యారా అనంద్ ప్రతాప్, యడ్లపాడు గ్రామంలోని కొండపై నున్న చర్చి దైవగురువులు ఏసుదాసు విచ్చేసిన భక్తులకు దైవసందేశాన్ని దేవుని వాక్యంరూపంలో చదివి వినిపించారు. లోకశాంతి పాపపరిహారం సర్వమానవాళి రక్షణకే క్రీస్తు జననం జరిగిందని అన్నారు. వివిధ మతాలకు చెందిన భక్తులు కూడా హాజరు అయ్యి క్రీస్తుని అశీస్సులకోసం ప్రార్దనలు జరిపారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## ఏపి క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ మెంబర్ పురుషోత్తమరావుకు సత్కారం

**నరసరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అపెక్స్ కౌన్సిల్ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన పట్టణ ప్రముఖులు కెవి పురుషోత్తమరావును ఆదివారం బ్రాహ్మణ సేవాసంఘం సభ్యులు ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ నరసరావుపేట నుండి క్రికెట్‌లో ఉత్తమస్ధానంలో ఏకగ్రీవంగా నిలిచిన పురుషోత్తమరావుకు అందరికీ గర్వ కారణమని తెలిపారు. పట్టణంతో పాటు పల్నాడు జిల్లాకు ఆయన ఎంపిక సంతోషమని తెలిపారు. భవిష్యత్‌లో ఇంకా ఉన్నతమైన పదవులలో ఆయన నిలవాలని అకాంక్షించారు. కార్యక్రమంలో సన్మాన గ్రహీత పురుషోత్తమరావు మాట్లాడుతూ తన పై అభిమానం చూపిన వారికి కృతఘ్నతలు తెలిపారు. పల్నాడు నుండి ప్రతిభ ఉన్న క్రీడాకారులను తన వంతు ప్రోత్సాహం అందిస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దలు ముత్తనపల్లి శివకృష్ణ, మధు, కోట సాంబశివరావు, పోలా నాగేశ్వరరావు, రాము, సత్యం, దుర్గాబాబు, సుబ్రమణ్యం, కృష్ణ, డా, పి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## డాక్టర్ చదలవాడకు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల పరామర్శ

**నరసరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు ఆదివారం పలువురు పరామర్శ, సానుభూతి వ్యక్తం చేసారు. అదే విధంగా ఆయన తండ్రి చదలవాడ మోహనరావు దశదినకర్మ కార్యక్రమంలో వారు పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. కార్యక్రమానికి హాజరైన వారిలో మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు, కొమ్మాలపాటి శ్రీధర్, నాగోతు శౌరయ్య, పంగులూరి ఆంజనేయ చౌదరి, నల్లపాటి రాము తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా సేవలందించిన తన తండ్రిస్ఫూర్తితో రాజకీయాలలోకి రావటం జరిగిందన్నారు. తమ తాత సికె రావు కమ్యూనిస్టు పార్టీ తరుపున 4సార్లుఎమ్మెల్యేగా పనిచేసారని పేర్కొన్నారు. సోదరునిగా తనను ఆదరించి వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపాలని డాక్టర్ అరవిందబాబు విజ్ఞప్తి చేసారు.



## బ్లాక్‌స్థాయి ఆటల పోటీలు

**నకరికల్లు, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** నెహ్రూ యువకేంద్రం, నవయువతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్లాక్‌స్థాయి ఆటల పోటీలు స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నారు. ఈ నెల 28నబుధవారం యువకేంద్రం అధికారి కిరణ్మయిరెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నారు. క్రీడల సమన్వయకర్త నవయువతరం ఫౌండేషన్ సభ్యులు కోటేశ్వరరావు వివరాలు ఆదివారం తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, పరుగుపందెం, షాట్‌పుట్ విభాగాల్లో పోటీలు జరుగుతాయని వారు పేర్కొన్నారు. 15-29 సంవత్సరాల యువతీ యువకులు క్రీడాల్లో పాల్గొనవచ్చన్నారు. క్రీడలను ప్రోత్సాహించేందుకు నిర్వహించే పోటీలనుసద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోటేశ్వరరావు కోరారు.

## బొందిలి సేవ సంఘం నూతన క్యాలండర్ అవిష్కరణ

**నకరికల్లు, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** బొందిలి సేవ సంఘం నూతన సంవత్సరం 2023 క్యాలెండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తన కార్యాలయంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘీయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అందరూ ఐక్యమత్యంగా నిలిచి కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. నూతన సంవత్స రంలో అందరికి మంచి జరగాలని అకాంక్షించారు. సమస్యల పరిష్కారం కొరకు తన వంతుగా బొందిలి సంఘానికి సహాకారం అందిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొందిలి శ్రీనివాస్ సింగ్, కృష్ణసింగ్, రఘురాం, సీతారాము, శివసింగ్, రాజేందర్, బాలజీలతో పాటు పట్టణ ప్రముఖ ఇంజనీర్ కొమ్మసాని కమలాకర్‌రెడ్డి, ఎన్‌కె ఆంజనేయులు పాల్గొన్నారు.



## ఎస్ఎస్అండ్ఎన్ కళాశాలలో డిజిటల్ సెమినర్ హాల్ ప్రారంభం

**నరసరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎస్ఎస్అండ్ఎన్ కళాశాలలో ఆదివారం డిజిటల్ సెమినర్ హాల్‌ను ప్రారంభించారు. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ అధ్యక్షత వహించారు. సెమినర్ హాల్‌ను ప్రముఖులు విఎస్ఆర్ అవధాని ప్రారంభించారు. సుప్రీం కోర్టు మాజీ సెక్రటరీ అవధాని వారి సతీమణి శ్రీలక్ష్మికి ఘనంగా కళాశాల యాజమాన్యం సత్కారం నిర్వహిం చారు. కళాశాల పూర్వ విద్యార్ధిగా తన వంతు సహకారం రూ.7లక్షలను విరాళంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఉన్నత స్ధానంలో నిలిచేందుకు కళాశాల విద్యాభ్యాసం, క్రమశిక్షణ కారణంగా విఎస్ఆర్ అవధాని వివరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాజీ వైస్‌ఛాన్సలర్ వి బాలమోహన్‌దాస్, కె వియన్నారావు, డిఏఆర్ సుబ్రమణ్యం, ఎంఆర్‌కెమూర్తి, కెవికె రామారావు, పి రామాంజనేయులు, బత్తుల మురళి, మేజర్ బిఎస్ఆర్‌కె రాజు, పి రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్‌మస్ వేడుకలలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యేలు

**నరసరావుపేట, డిసెంబర్ 25 ప్రభాతవార్త :** క్రిస్‌మస్ పర్వదిన వేడుకలలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు ఎంపీ ఎల్ కృష్ణదేవరాయులు ఆదివారం పాల్గొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో ఉన్న చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్దనాలలో వారు పాల్గొన్నారు. హార్డ్ హైస్కూల్‌లో నాయకులు కందుల ఎజ్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలకు అతిధులుగా హాజరయ్యారు. అక్కడ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అదే విధంగా నేటటూరి మురళి ఆధ్వర్యంలో జరిగిన క్రిస్‌మస్‌కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. దీంతో పాటు చిట్టిబాబు, మల్లెల ఆశోక్‌లు ఏర్పాటు చేసిన కార్యక్రమాలలోనూ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీ కృష్ణదేవరాయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ

**చిలకలూరిపేట, డిసెంబర్25, ప్రభాతవార్త:** పవిత్ర క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని మండలంలోని గొట్టిపాడు గ్రామంలో చర్చిలో జరిగిన వేడుకలలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్‌చేసి క్రిస్మస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఏసుక్రిస్తు భోదనలు చేటి మానవాళికి ఆదర్శం అని తెలిపారు. ఈ కార్యక్రమాలలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిదంగా నియోజకవర్గంలో ఉన్న వివిధ గ్రామాలలో ఉన్న చర్చిలలో పాల్గొని ప్రత్యేక ప్రార్దనలు నిర్వహించారు.



## చదలవాడ జగన్మోహన్‌రావుకు ఘననివాళి

**నాదెండ్ల, డిసెంబర్25, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నరసరావుపేట ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తండ్రి జగన్మోహన్‌రావు ఇటీవల మృతి చెందారు. కాగా ఆదివారం జగన్మోహన్ రావుపెదకర్మ పురస్కరించుకొని మండలంలోని సాతులూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పాల్గొని జగన్మోహన్‌రావు చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర నాయకలు షేక్ కరిముల్లా, నాదెండ్ల మండల అధ్యక్షుడు బండారు పల్లి సత్యనారాయణ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగురైతు నాయకుడు గుర్రం పూర్ణచంద్రరావు, చుండి అనిల్, సాంబశివరావు, కొత్త మోహన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## భవనం గోవిందమ్మకు ఘననివాళులు

**చిలకలూరిపేట, డిసెంబర్25, ప్రభాతవార్త:** పట్టణంలో 9వ వార్డులో నివసిస్తున్న భవనం గోవిందమ్మ గారు ఇటీవల మృతి చెందారు. కాగా ఆదివారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు వార్డులోని గోవిందమ్మ నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకలు షేక్ కరిముల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగురైతు నాయకుడు గుర్రం పూర్ణచంద్రరావు, చుండి అనిల్, సాంబశివరావు, కొత్త మోహన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## గణపవరంలో 'ఇదేం ఖర్మ ఈ రాష్ట్రానికి' కార్యక్రమం

**నాదెండ్ల, డిసెంబర్26, ప్రభాతవార్త:** మండలంలో గణపవరం గ్రామం 1వ వార్డులో టిడిపి ఆధ్వర్యంలో ఇదేంఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాస రావు ఆధ ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ముందుగా గంగా శ్రీనివాసరావు, నాయకులు వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఇదేం ఖర్మ క్యాలెండర్‌ను పంచి పెట్టారు. ప్రజలనడిగి వార్డులలో సమస్యలు తెలుసుకొని నమోదు చేసుకున్నారు. సమస్యలను నేరుగా నాయకులకు తెలివవచ్చునని టోల్ ఫ్రీ నెంబర్‌కు మిస్డ్ కాల్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా గంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి అబద్దపు వాగ్దానాలు చేసి అవి అమలు చేయకపోగా అన్ని వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజలకు ఆర్ధిక భారాన్ని పెంచారన్నారు. ఎన్నికలలో గెలిచినా ఓడినా నిరంతరం ప్రజలమధ్య అందుబాటులో ఉండటం తెలుగుదేశం పార్టీ సిద్దాంతం అన్నారు. చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసేవరకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పారాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటి అధ్యక్షుడు కూరపాటి వెంకట నరసరావు, 1వ వార్డు ఇన్‌చార్జి పెంటేల శేషయ్య, కాట్రు సుధాకరరావు, కటకం శెట్టి బాపయ్య, జంపని సుబ్బారావు, 5వ వార్డు ఇన్‌చార్జి షేక్ హుస్సేన్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## 'జనసేన' ఫ్లెక్సీల ధ్వంసం దుర్మార్గమైన చర్య

**చిలకలూరిపేట, డిసెంబర్25, ప్రభాతవార్త:** జనసేన ఫ్లెక్సీలు చించడం దుర్మార్గమేన చర్య అని, జనసేన ఫ్లెక్సీలు చించగలరు కానీ పవన్‌కళ్యాణ్ దూకుడును మాత్రం ఎవరూ ఆపలేరని జనసేన నాయకుడు పెంటేల బాలాజి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూడలేక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలో జనసేన ఆధ్వర్యంలో వేసిన ఫ్లెక్సీలను వైసిపి వాళ్లు చించివేసారని మండిపడ్డారు. ఇంతవరకూ ఎన్నడూ ఇంత దురాగతాన్ని నియోజకవర్గంలో చూడలేదన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రజల సొమ్ము దోచుకొని ఒక రాష్ట్రానికి భార్యని, ఒక రాష్ట్రానికి తల్లిని, మరో రాష్ట్రానికి చెల్లిని భాద్యులుగా చేసి పార్టీలు పెట్టి రాజకీయం చేస్తున్నాడన్నారు. పవన్‌కళా ్యణ్‌ను విమర్శించేస్థాయి జగన్మోహన్‌రెడ్డికి లేదు అన్నారు. రాబోయే ఎన్నికలలో జనసేనదే అధికారం అని, దీనిని ఎవరూ అపలేరని బాలాజి ధీమా వ్యక ం చేశారు. ఈ సమావేశంలో అచ్చుకోల అరుణ్ కుమార్, పగడాల వెంకటేశ్వర్లు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'జనసేన' ఫ్లెక్సీలను ధ్వంసం చేసినవారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలి

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్25, ప్రభాతవార్త** క్రిస్మస్ పండుగ పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలో వివిధ ప్రదేశాలలో వేసిన ఫ్లెక్సీలను కొంతమంది దుండగులు చించివేశారని, దోషులను పట్టుకొని శిక్షించాలని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ డిమండ్‌చేశారు. ఆదివారం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఫ్లెక్సిల చించడాన్ని ఖండించారు. జనసేన పార్టీకి ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక ఈ చర్యకు పాల్పడ్డారని వారికి గుర్తించి కఠినంఆ శిక్షించాలని అన్నారు. ఎన్ని కు ట్రలు చేసినా రానున్న కాలంలో జనసేనదే విజయం అన్నారు ఈ సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నేడు పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దర్నా : ఎపిటిఎఫ్


**యడ్లపాడు, డిసెంబర్ 25, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులకు వేల కోట్ల రూపాయల బకాయిలు విడుదల చేయడంతో పాటు ప్రతి నెల ఒకటవ తేదిన జీతాలు ఇవ్వాలని ఈ నెల 26వ తేది సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించటం జరుగుతుందని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బి సంపత్‌కుమార్, టి శివనాగరాజు గౌరవ అధ్యక్షులు పమ్మి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 14డిమాండ్ల సాధన కోసం ఎపిటిఎఫ్ అధ్వర్యంలో నిర్వహించటం జరుగుతుందని, కావున కార్యాలయం ఎదుట నిర్వహించుతున్న దర్నా కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరుతున్నామని తెలిపారు. అంతేకాకుండా సిపిఎస్ రద్దు, అసంబద్ధమైన బదిలీల జీఒ రద్దు, బదిలీలను రీషెడ్యూల్ చేయాలని, అక్రమ బదిలీలు నిలుపుదల చేయాలన్నారు.




## మరికొన్ని గంటల్లో టైటిల్ సాంగ్

మెగాస్టార్ చిరంజీవి , దర్శకుడు బాబీ కొల్లి మూవీ వాల్తేరు వీరయ్య. ఈచిత్రంలో మాస్ మహారాజా రవితేజ కూడ నటిస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలకు అనూహ్య స్పందన వచ్చింది.. ఇపుడు ఈనెల 26న ఈచిత్రం టైటిల్ సాంగ్‌ను విడుదల చేయనున్నారు. ఈమేరకు మేకర్స్ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో మెగాస్టార్ సూపర్‌లుక్‌లో ఆకుట్టుకుంటున్నారు. చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.. జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. వచ్చేఏడాది జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది.

## సీనియర్ నటుడు చలపతిరావు కన్నుమూత



టాలీవుడ్‌లో వరుస విషాదాలు కలచివేస్తున్నాయి..తాజాగా చలనచిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నటుడు చలపతిరావు (79) శనివారం రాత్రి గుండెపోటుతో కన్నుమూశారు.. విలన్ పాత్రలతోపాటు అద్భుత హాస్యం పండించగల చతురుడు ఆయన దాదాపు 600 సినిమాల్లో నటించారు. విభిన్న పాత్రల్లో అలరించారు.. చలపతిరావు 1990నలో విలన్‌గా రాణింఆచరు. ఇటీవల పలు బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో పలు సహాయక పాత్రల్లో మెప్పించారు.. ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఆయన పరిశ్రమలో నటుడిగా ఎదిగారు. ఆయన స్వస్థలం కృష్ణాజిల్లాలోని బలిపర్రు.. కాగా చలపతిరావు కుమారుడు రవిబాబు టాలీవుడ్‌లో నటుడు, దర్శకుడు, నిర్మాతగా ఉన్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని రవిబాబు నివాసంలో చలపతిరావుభౌతిక కాయ్యాన్ని పలువురుచిత్ర ప్రముఖులు సందర్శించి నివాళులర్పించారు. చలపతిరావు కుమార్తె అమెరికాలో ఉంటున్నారు .అమెకు ఇక్కడకు చేరుకోగానే చలపతిరావు అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## ఫ్యామిలీతో కలిసి ఎంజాయ్ చేస్తారు: అనుపమ పరమేశ్వరన్

అనుపమ పరమేశ్వరన్ ప్రధానపాత్రలో నటించిన సినిమా బట్టర్‌ప్లై.. ఈసినిమాలో భూమికా చావ్లా, రావు రమేష్, నిహాల్ కోదాటి కీలకపాత్రలో నటిస్తున్నారు. జెన్‌నెక్ట్ మూవీస్ పతాకంపై రవిప్రకాష్ బోడపాటి , ప్రసాద్ తిరువల్లూరి, ప్రదీప్ నల్లిమిల్లి నిర్మించారు.. ఘంటా సతీష్‌బాబు దర్శకుడు.. తెలుగుతోపాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ఈనెల 29న



డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో విడుదలకానుంది. ఈసందర్భంగా ఆదివారం యూనిట్ మీడియాతో మాట్లా డింది.. అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ, గత ఏడాడి డిసెంబర్‌లో సినిమా షూటింగ్ స్టార్ట్‌చేశామని సరిగ్గా నెలరోజుల్లో పూర్తిచేశామన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ కోసం ఏడాది టైం తీసుకుని క్వాలిటీగా చేశారన్నారు. ఈచిత్రంలో గీత అనే పాత్రలో నటించానని అన్నారు. చాలా ఎమోషనల్‌గా ఉంటుందన్నారు. గీత క్యారెక్టర్‌లో నటించటం చాలెంజింగ్‌గా అన్పించిందన్నారు. ఈ ఏడాది సెకండాఫ్ తనకు చాలా బాగా కలిసి వచ్చిందన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అర్విజ్, నిర్మాత ప్రసాద్, దర్శకుడు ఘంటా సతీష్‌బాబు, హీరో నిహాల్ మాట్లాడారు.

## క్రైమ్ థ్రిల్లర్‌గా 'జాన్ సే'



క్రతి ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా ఎస్.కిరణ్‌కుమార్ స్వీయ దర్శకత్వం లో జాన్‌సే చిత్రాన్ని రూపొంది స్తున్నారు. కథస్క్రీన్‌ప్లే కూడ కిరణ్ కుమార్ అందిస్తున్నారు.. ఈచిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. వైఎస్ వైష్ణవి సమర్పిస్తున్న ఈ చిత్రంలో థ్రిల్లింగ్ అంశాలతోపాటు లవ్‌స్టోరీకూడ కీరోల్ ప్లే చేస్తోంది.. యువ జంట అంకిత్, తన్వి జంటగా నటిస్తున్నారు.. ఉత్కంఠ రేపే థ్రిల్లింగ్ అంశాలతో జాన్‌సే రూపొందుతోంది.. ఆద్యంతం ప్రేక్షకులను అలరించేలా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం తప్పకుండా ప్రేక్షకులను ఆకట్టుకుం టుందని దర్శకుడు కిరణ్‌కుమార్ నమ్మకంగా చెప్పారు. ఈచిత్రం చిత్రీకరణను పూర్తిచేసు కుంది.. సచిన్ కమల్ సంగీతం అందిస్తు న్నారు.. జనవరి మొదటి వారంలో ఫస్ట్‌సాంగ్ ను విడుదల చేయనున్నారు. సమ్మర్ స్పెషల్‌గా ఈచిత్రం విడుదల కానుంది

## నైట్ పార్టీలో మెరుపు



ఇటీవల పలు ఈవెంట్లలో సెలబ్రిటీల సందడి తెలియంది కాదు.. ఎక్కడైె నా ఈవెంట్ జరుగుతూ ఉందంటే చాలు ర్యాంపు షోకి భామలు రెడీఅయి పోతున్నారు. తాజాగా అలాంటి ఘటన జరిగింది,. ఆమ ఎవరో కాదు ప్రముఖ హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్..ఈ భామ ఆ వేడుకలో తళుకు బెళుకులు హాట్ టాపిక్ గా మారాయి.. మిరుమిట్లు గొలిపే మెరూన్ అందాలతో అందరి లోనూ గుబులు పుట్టించింది.. ప్రగ్య కొత్త లుక్‌లో ఎంతో బ్యూటిఫుల్ గా కన్పించింది.. ఈ కార్యక్రమానికి సంబం ధించిన వీడియో లో ఈ భామ నడుము అందాలను ఆవిష్కరించటం ఫ్యాన్స్‌కు స్పెషల్ ట్రీట్‌గా నిలిచింది.. కాగా తన స్నేహి తురాలు, రకుల్ ప్రీత్‌సింగ్ ఫ్రెండ్ భగాన్నీ బర్త్‌డే వేడుకలో ప్రగ్యా ఈ సర్‌ప్రైజ్ చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేను ఎపుడూ మంచి డ్రెస్సింగ్‌ను ఇష్టపడతాను.. నేను మోడల్‌గా కెరీర్‌ను ప్రారంభించాను.. ప్రిపేర్ అయ్యేప్రక్రియ మొత్తాన్ని ఆస్వాది స్తాను. అంటూ ఈ ఈవెంట్ షోస్టాపర్‌గా నిలిచింది భామ.

## చైతూ 'కస్టడీ' అప్‌డేట్స్



అక్కినేని హీరో నాగచైతన్య తదుపరి చిత్రం 'కస్టడీ' ద్విభాషా చిత్రంగా రూపొందు తోంది. యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి మానాడు ఫేం వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తు న్నారు. వచ్చే ఏడాది




జనవరి 1న సినిమా కు సంబంధించిన బ్లాస్టింగ్ అప్‌డేట్‌ను విడుదల చేయను న్నట్టు మేకర్స్ తెలిపారు. నెటిజన్లు అంతా టీజర్ గురించేనని భావిస్తు న్నారు. అదే నిజమా? కాదా? అనే తెలియాలంటే వేచిచూడాల్సిందే ఈ పోలీసు డ్రామాలోన చైతూ సరసన హీరోయిన్‌గా కృతిశెట్టి నటిస్తోంది.. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రానికి ఇళయరాజా యువన్ శంకర్ రాజా సంగీత దర్శకులుగా వ్యవహరిస్తున్నారు.

## అందాల సోయగం



అందాల భామ శ్రీలీల తన రెండోసినిమా మాస్‌మహారాజా రవితేజ 'ధమాకా'లో ఆఫర్ దక్కించు కుంది. తాజాగా విడుదలైన ఈచిత్రం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుది. అంతేకాదు శ్రీలీలకు మంచి పేరుతెచ్చిం ది.. ఈచిత్రం లో ఆమె మైండ్ బ్లోయింగ్ అం దాలు, చురుకుదనం, నటనా నైపణ్యం ఇలా విధాలు గా ప్రశంసలు దక్కించుకుంది.. ఆమె నటనకు థియేటర్లలో ప్రేక్షకులు మైమరచిపోతు న్నారని అంటున్నారు. దీంతో ఈనెలాఖరులోనే ఆమెకు దాదాపు నాలుగు ఆఫర్లు రాస్తున్నాయనే టాక్ విన్పి స్తోంది.. ప్రస్తుతం ఆమె అనగనగా ఒక రోజు, జూని యర్..వంటి రెండు తెలుగు చిత్రాల్లో నటిస్తోంది.

## మన మూలాలను మర్చిపోకూడదు: సరయు

యంగ్ హీరో నిఖిల్ నటించిన తాజా చిత్రం 18 పేజెస్.. ఈచిత్రంలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటించింది..సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహించారు. సుకుమార్ రైటింగ్స్ నుంచి ఈచిత్రం వచ్చింది. తాజాగా విడుదలైన ఈచిత్రం సూపర్‌హిట్ టాక్ అందుకుంది.



ఈసందర్భంగా ఈచిత్రంలో నటించిన సరయు మీడియాతోమాట్లాడింది. ఆమె మాటల్లోనే.. ఈచిత్రం సక్సెస్‌ను చాలా బాగా ఎంజాయ్ చేస్తున్నాను.. బాగి క్యారెక్టర్‌కు మంచి పేరు వచ్చింది. . వరుసగా ఫోన్‌కాల్స్ వస్తూనే ఉన్నాయి..ఈసినిమా జరిగి రెండేళ్లు అయ్యిది. ఇపుడు సినిమా రిలీజ్ అయ్యాక మంచి అప్లాజ్ వస్తోంది.. నా యూట్యూబ్ వీడియోస్ వలనే ఈ సినిమాలో అవకాశం వచ్చింది.. గీతా ఆర్ట్స్ నుంచి కాల్ వచ్చింది.. మొదట్లో నమ్మబుద్ది కాలేదు. వెళ్లి అటెండ్ అయి ఆడిషన్ ఇచ్చాను సెలక్ట్ అయ్యాను.నిఖిల్‌తో వర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది.. నిఖిల్‌తో వర్క్‌చేయ టం చాలా హ్యాపీ అన్పించింది.. ఈసినిమాలో బాగి రోల్‌చెప్పినపుడు ఐ వజ్ సో ఎక్స యిటెడ్.. ఇది నాకు చాలెంజింగ్‌గా అన్పిం చింది.. నా వీడియోస్ కూడ అలాగే డిఫరెంట్‌గా ఉంటాయి. సూర్యప్రతాప్‌గారు గ్రేట్ డైరెక్టర్ ఆయనతో వర్క్‌చేయటం పెద్ద డైరెక్టర్‌తో వర్క్‌చేస్తున్నాం అనే ఫీలింగ్ వచ్చేది కాదు. ఆయనెపుడు సెట్‌లో జోక్స్‌వేస్తూ ఉండేవారు. మంచి కాన్సెప్ట్స్ వస్తూ యూట్యూబ్ కంటిన్యూ చేస్తాను.. మన మూలాలను మనం మర్చిపోకూడదు.. కాబట్టి మంచి కాన్సెప్ట్ వస్తే యూట్యూబ్ వీడియోస్‌ను కచ్చితంగా చేస్తా.

## ఫ్యాన్స్‌కోసం వీడియో సెల్ఫీ

కోలీవుడ్ స్టార్‌హీరో ఇళయదళపతి విజయ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ వరిసుపై ఆయన ఫ్యాన్స్‌తోపాటు ఆడియెన్స్ అందరిలో భారీ అంచనాలు ఉన్నాయి.. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది. తమన్ సంగీతం అందిస్తున్నారు.. వరిసు మూవీ ఆడియో లాంచ్ చెన్నైలో అద్భుతంగా



నిర్వహించారు.. ఈ వేడుకకు సింపుల్ కాస్ట్యూమ్స్‌తో వచ్చిన హీరో విజయ్, తన అభిమానులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పారు. వారందరితో కలిసి ఒక సెల్ఫీ దిగారు. ఇక విజయన వీడియో తీస్తున్నంతసేపు అభిమానుల హర్షధ్వానాలు మార్మోగుతున్నాయి.. ఆ వీడియోలు తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. విజయన ప్రస్తుతం ఆ సెల్ఫీ వీడియో ట్విట్టర్‌లో విపరీతంగా వైరల్ అవుతూ ఏకంగా 125 కె కు పైగా లైక్స్ దక్కించుకుని దూసుకెళుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 12న ఈచిత్రం రిలీజ్ కానుంది.. ఈచిత్రాన్ని తెలుగులో వారసుడు పేరుతో విడుదల కానుంది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్పఐ దిల్‌రాజు నిర్మిస్తుండగా, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుధ, శ్రీకాంత్, ప్రభు కీలకపాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ జీవితానికి నువ్వే నా కానుక..

టాలీవుడ్ బ్యూటీ రకుల్ ప్రీత్‌సింగ్.. తాజాగా ఆమె స్నేహితుడు జాకీ భగాన్నీ పుట్టిన రోజు సందర్భంగా పలువురు సెలబ్రిటీలు పార్టీకి హాజరయ్యారు. ఇదే పార్టీలో రకుల్ వైట్ అండ్ సిల్వర్ కలర్ షార్ట్ ఫ్రాక్‌లో మెరుపులు చిందించింది.. రాకు తాజా ఫొటోషూట్‌తోపాటు మరో అందమైన ఫోటోను సోషల్ మీడియాలో షేర్‌చేసింది.. ఈ ఫొటోలో రకుల్ ఫ్లోరల్ డిజైన్ ఫ్రాక్‌లో



కన్పించగా, వైట్ షర్ట్‌లో జాకీ లవర్‌బోయ్‌ని మరిపించాడు. శాంటా నాకు మంచి కానుక అందించింది. ఈ జీవితానికి నువ్వే నా కానుక.. హ్యాపీ బర్త్‌డేఉ మైడ లవ్..నా జీవితంలో ఆనం దం ప్రశాంతతను నింపిన నా చెలి కాడవు. నేను సైలెంట్ అవ్వటానికి కారకుడవు నువ్వు., ఎల్లప్పుడూ ఇలా చిరునవ్వుతో జీవన మాధుర్యాన్ని ఆస్వాదించేందుకు కారకుడవు.. అంటూ జాకీపై ప్రేమను కురిపిం చిందీ భామ..కాగా రకుల్ ప్రస్తుతం జాకీ భగ్నానీ నిర్మిస్తున్న వరుస చిత్రాల్లో హీరోయిన్‌గా నటించనుంది..

## 'రాజయోగం' నుంచి మరో సాంగ్

సాయి రోనక్, అంకిత సాహా, బిస్మి నాస్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా రాజయోగం.. ఈచిత్రాన్నిశ్రీ నవబాలా క్రియేషన్స్, వైష్ణవి నటరాజ్ ప్రొడక్షన్స్ పతాకాలపై మణి లక్ష్మణ్‌రావు నిర్మిస్తున్నారు. ఒక వైవిధ్యమైన కథాంశంతో దర్శకుడు రామ్ గణపతి రూపొందిస్తు న్నారు.. ఈసినిమా ఈనెల 30న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా ఈసినిమాలోని చూడు



చూడు పాటను శ్రీకాంత్ విడుదలచేశ్శారు.. ఈ పాటకు రెహమాన్ సాహిత్యం అందించారు. అరుణ్ మురళీధరన్ స్వరపరిచారు.. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, టైటిల్ చాలా బాగుందన్నారు. గ్రాండ్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కించారని తెలుస్తోందన్నారు. పాటను రిలీజ్ చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు. అజయ్ ఘోష్, ప్రవీణ్, గిరి, భద్రం, షకలక శంకర్ తదితరులు నటిస్తున్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 226, మృతి -1

### దేశంలో మొత్తం బాధితులు 4,46,77,106

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 226 కేసులు నమోదయ్యాయి. మృతి ఒక్కరు ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,77,106కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,989 మంది కోలుకోగా 3424మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,693కు చేరుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్నవారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,479కి చేరగా,79,87,928మంది వరకు కోలుకున్నారు. 1,48,415మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 68,27,987కి చేరింది. అందులో 67,55,029మంది కోలుకున్నారు. 71,548మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,776కి చేరింది. అందులో 40,30,228మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,94,388కి చేరింది. అందులో 35,56,256 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## కొవిడ్ కట్టడికి దేశంలోని అన్ని ఆరోగ్యకేంద్రాల్లో మాక్‌డ్రిల్

### రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

**న్యూఢిల్లీ:** చైనాతోపాటు పలు దేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఒకవేళ భారత్‌లోనూ కేసుల సంఖ్య పెరిగితే, వైరస్ వ్యాప్తిని ఎలా అడ్డుకోవాలో తెలుసుకునేలా దేశంలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని రాష్ట్రాలను కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేశ్‌భూషణ్ లేఖలు పంపారు. ఆస్పత్రుల్లో పడకలు, ఆక్సిజన్ లభ్యత, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం, తదితర అంశాలపై మంగళవారం మాక్‌డ్రిల్ నిర్వహించాలని లేఖలో తెలిపారు. ముఖ్యంగా ఐసియు పడకలు, వెంటిలేటర్ పడకలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సమాయత్తమవ్వాలని లేఖలో పేర్కొన్నారు. కొవిడ్ రెండోదశ వ్యాప్తి భారత్‌పై తీవ్ర ప్రభావం చూపిన విషయం గమనార్హం. ఆ సమయంలో మెడికల్ ఆక్సిజన్ అందుబాటులో లేకపోవడంతో ప్రాణ వాయు సిలిండర్లకోసం బారులుతీరిన దృశ్యాలు అందరినీ కలిచి వేసింది. మరో వైపు ఆస్పత్రుల్లో పడకలు తగినన్ని లేకపోవడంతో ఆయువుతో వైద్యంఅందించిన ఘటనలూ జరిగాయి. ఆ అనుభవాల నేపథ్యంలోనే ఈసారి కేంద్రం ముందస్తుగానే రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తోంది. వైరస్‌వ్యాప్తికి అడ్డుకట్టవేయడం కోసం ఐక్యంగా కృషి చేయాలని రాష్ట్రాలకు గుర్తు చేస్తోంది. నర్సులు, ఎఎన్‌ఎంలు, ఆశావర్కర్లను కూడా మాక్‌డ్రిల్‌లో భాగస్వాములను చేయాలని కేంద్రం సూచించింది. కొవిడ్ నిర్ధారణ పరీక్షలు పెంచాలని తెలిపింది. అటు కేంద్రం కూడా విదేశీ ప్రయాణీకుల ద్వారా కొత్త వేరియంట్లు దేశంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకుంటోంది. చైనా, జపాన్, దక్షిణకొరియా, హాంకాంగ్, థాయ్‌లాండ్‌లాంటి దేశాలనుంచి భారత్‌కు వచ్చే ప్రయాణీకులకు విమానాశ్రయాల వద్దే ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు తప్పనిసరి చేసింది.

### ఛత్రపతి శివాజీని అవమానపరిచిన గవర్నర్‌పై

## దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలి

### రాజ్యసభ ఎంపి సంజయ్ రౌత్ డిమాండ్

**పుణె, డిసెంబరు 25:** ఛత్రపతి శివాజీని అవమానపరిచినందుకు మహారాష్ట్ర గవర్నర్ భగత్‌సింగ్ కోష్యారిపై దర్యాప్తునకు ఎందుకు సిట్‌ను ఏర్పాటు చేయలేదో తెలపాల్సిందిగా శివసేన (యుబిటి) నేత, రాజ్యసభ ఎంపి సంజయ్‌రౌత్ ఆదివారం డిమాండ్ చేశారు. శివాజీ మహారాజ్‌ను రాష్ట్ర గవర్నర్ అవమానపరచడం, మహారాష్ట్ర-కర్ణాటక సరిహద్దు వివాదం, నాగ్‌పూర్ భూకుంభకోణం కేసుతో ముఖ్యమంత్రికి సంబంధం ఉందన్న ఆరోపణలపై ప్రతిపక్షం లేవనెత్తుతున్న కీలక అంశాలపై నుంచి దృష్టి మరల్చేందుకే దిశాసాలియన్ (దివంగత నటుడు సుశాంత్‌సింగ్ రాజ్‌పుత్ మాజీ టాలెంట్ మేనేజర్) మృతిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)తో దర్యాప్తును ఏక్‌నాథ్‌షిండే-దేవేంద్ర ఫడ్నవీస్ ప్రభుత్వం ఆదేశించిందని రౌత్ అన్నారు. ఇటువంటి దురుద్దేశపూర్వకంగా రాజకీయాలు చేసిన చరిత్ర గత ప్రభుత్వానికి లేదని ఎంపి సంజయ్‌రౌత్ వ్యాఖ్యానించారు. దిశాసాలియన్ హత్య కేసులో శివసేన (యుబిటి) నేత ఆదిత్య థాకరే పేరును ఇరికించడంతో ఉద్దేశమేమిటని ఆయన ప్రశ్నించారు. ఆ హత్య కేసులో ఆదిత్య థాకరేకు ఎటువంటి సంబంధం లేనప్పటికీ ఇప్పుడే ఈ అంశాన్ని ఎందుకు లేవనెత్తుతున్నారని ఆయన అన్నారు. మరోవైపు.. సరిహద్దు వివాదంపై కర్ణాటక అసెంబ్లీలో తీర్మానాలు ఆమోదించగా మహారాష్ట్ర నాయకులకు వ్యతిరేకంగా అభ్యంతరకర భాషను వాడుతున్నారు. ఒకవైపు ఇదంతా జరుగుతుంటే మన ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం మాత్రం దిశాసాలియన్ కేసు వంటి అప్రాధాన్యమైన అంశాలను తెరపైకి తీసుకొస్తున్నారు. ఛత్రపతి శివాజీని అవమానపరిచిన గవర్నర్‌కు వ్యతిరేకంగా దర్యాప్తు జరిపించేందుకు సిట్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా తాను కోరుతున్నానని, ఆ పనిని వారెందుకు చేయలేకపోతున్నారని ఎంపి సంజయ్‌రౌత్ ప్రశ్నించారు. ఇటీవల ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ గురించి గవర్నర్ కోష్యారీ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. మహారాష్ట్రలో ఓ దేవుడిలా గౌరవించే మరాఠ వీరోచితరాజు ఛత్రపతి శివాజీ ఆలోచనలు, ఆశయాలు ప్రస్తుత సమాజానికి పనికిరావని, అవి పాతబడిన సిద్ధాంతాలని గవర్నర్ చేసిన ప్రక



టనను విపక్షాలు తప్పుబట్టాయి. అలాగే 2015లో ఆత్మహత్యకు పాల్పడిన థానే బిల్డర్ సూరజ్ పర్మార్‌కు చెందిన డైరీలోని అంశాలపై దర్యాప్తు చేపట్టేందుకు అధికార పార్టీ ప్రభుత్వం తప్పకుండా సిట్‌ను ఏర్పాటు చేయాలని సంజయ్‌రౌత్ డిమాండ్ చేశారు. పర్మార్ డైరీలో ఉన్న సంకేత భాషలోని పేర్లు ఎవరివో తమకు తెలుసని, దానిపై ప్రభుత్వం ఎందుకు సిట్ ఏర్పాటు చేయడంలేదని ఆయన అన్నారు.

## రాముడినుంచి సీతను వేరుచేసిన బిజెపి

### జైశ్రీరాం నినాదంపై రాజస్థాన్ సిఎం గెహ్లాట్ ఎద్దేవా



**జైపూర్, డిసెంబరు 25:** భారతీయ జనతాపార్టీ జైశ్రీరామ్‌నినాదంతో రాముడి నుంచి సీతను వేరుచేసిందని రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ ఎద్దేవా చేసారు. రాహుల్‌గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర సందర్భంగా బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చేసిన జైసియారామ్ నినాదాలను ఆయన గుర్తుచేసారు. జైసియారామ్‌లో అని మాత్రమే నినాదాలు చేస్తున్నారని, ఎప్పుడైతే వారు జైసియారామ్ అని అన్నారో ప్రజలనుంచి స్పందన వచ్చిందని, వారు పురాణాల్లోని సీతను రాముడినుంచి వేరుచేసారని విమర్శించారు. దీన్నిబట్టి ప్రజలకు కూడా బిజెపి విభజన రాజకీయాలు ఏమిటో అర్థం అయిందని గెహ్లాట్ అన్నారు. జైశ్రీరామ్‌నినాదంచేస్తూ బిజెపి ప్రజలను రెచ్చగొడుతూ భయాన్ని కూడా కల్పిస్తోందన్నారు. రాహుల్‌గాంధీ మహాత్మగాంధీ సిద్ధాంతాలు అనుసరిస్తారని, ఆయన భయాన్ని ప్రేమతోనే జయిస్తారని ఆయన అన్నారు. ఆదివారం జైపూర్‌లో 108 అంబులెన్స్ సేవలు ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మొత్తం 167కొత్త అంబులెన్స్‌లను ఆయన ప్రారంభించారు. వైద్య ఆరోగ్యమంత్రి పరసాది లాల్ మీనా జలవనరులమంత్రి డా.మహేష్‌జోషి, సాంకేతికవిద్యాశాఖమంత్రి డా.సుభాష్ గార్గ్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. రాహుల్ తన జోడో యాత్ర ద్వారా ప్రజల్లో ప్రేమ, అభిమానం, శాంతిసామ రస్యాలు, సోదరభావాన్ని వ్యాప్తిచేస్తున్నారని అన్నారు. అయితే బిజెపికులం, మతం ఆధారంగా ఎన్నికల్లో గెలిచిందని పార్టీలతోపాటు ప్రజలకు కూడా అర్థం అయిందని అన్నారు. బిజెపి ఆరన్‌శ్రీస్‌ఎస్‌లు హిందూత్వానికి తామే జ్యోతిప్రకాశకులమని చెప్తారని ఇతరులు ఆపేర్లకు అంతగా ఇష్టపడరని ఆయన అన్నారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యపథకం కంటే రాజస్థాన్‌లోని చిరంజీవి ఆరోగ్యస్కీం ఎంతోమెరుగ్గా ఉందన్నారు. సోషియో ఎకనమిక్ సర్వేలో కవర్ అయినవారికి మాత్రమే ఆయుష్మాన్ భారత్ వర్తిస్తుందని, రాజస్థాన్ చిరంజీవి యోజన అన్నివర్గాలకు వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఈస్కీంను ప్రైవేటు ఆసుపత్రులకు కూడా వర్తింప చేస్తోందని గెహ్లాట్ అన్నారు.

## జడ్జిల పదవీవిరమణ వయసు పెంపుపై ప్యానెల్‌ముందుకు న్యాయశాఖ నివేదిక

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో పనిచేస్తున్న న్యాయమూర్తుల పదవీవిరమణ వయసును పెంచడం వల్ల పనితీరు సక్రమంగాలేని న్యాయమూర్తుల సర్వీసును కూడా పొడిగించినట్లవుతుందని దీనివల్ల ఇతర ప్రభుత్వ ఉద్యోగులపైనా ప్రభావం పడుతుందని, ఇదేవిధమైన డిమాండ్లు ఎదురవుతాయని న్యాయశాఖ పార్లమెంటరీ ప్యానెల్‌కు నివేదించింది. అత్యున్నతస్థాయి న్యాయవ్యవస్థలో జడ్జిల పదవీవిరమణ వయసును పొడిగించడం అనేది పారదర్శకంగాను, బాధ్యతా యుతంగాను ఉండాలని, ఉన్నతస్థాయి వ్యవస్థలో నియామకాల్లోకూడా పారదర్శకత ఉండాలనిసూచించారు. గడచిన జులైనెలలో న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు పార్లమెంటులో మాట్లాడుతూ న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు పెంచే ప్రతిపాదన ఏదీ లేదని స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. బీహార్ మాజీ డిప్యూటిసిఎం, రాజ్యసభ సభ్యుడు సుశీల్ మోడీ అధ్యక్షతన ఉన్న పార్లమెంటరీప్యానెల్‌ముందు న్యాయశాఖ ఇందుకు సంబంధించి ఒక నివేదికను అందచేసింది. అలాగే న్యాయశాఖ కూడా ప్యానెల్‌కు నివేదిక ఇచ్చింది. న్యాయవ్యవస్థ ప్రక్రియలు, సం



స్కరణలు, హైకోర్టు,సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు పెంపు ఇతరత్రా అన్ని అంశాలతోకూడిన నివేదికను ఇచ్చింది. కొన్ని అనర్హమైన కేసులకు కూడా ఈ పదవీవిరమణ వయసు వర్తిస్తుందని, పనితీరు సక్రమంగా లేని, అనుకున్నస్థాయిలో పనితీరు లేనివారికి సైతం ఈ పదవీవిరమణ పెంపు వర్తిస్తుందని దీనివల్ల వ్యవస్థపై ప్రభావం పడుతుందని వివరించింది. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఇదే డిమాండ్‌తో ముందుకు వస్తారని ఆందోళన వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థలో పెండింగ్‌కేసులను తగ్గించడం, పారదర్శకత పెంచిన విధానం ఆధారంగానే రిటైర్‌మెంట్ వయసును పొడిగించాలని సూచించింది. అంతేకాకుండా జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో ఉన్న ఖాళీలను భర్తీచేయడంద్వారా కేసులపెండెన్సీ ని తగ్గించి పారదర్శకతను పెంపొందించిన తర్వాతనే పదవీవిరమణవయసు పెంపును పరిశీలించాలని న్యాయశాఖ తన నివేదికలో వివరించింది. న్యాయమూర్తుల పదవీవయసు పెంపు ప్రతిపాదనలు అనేవి జలపాతం లాంటివని, కేంద్ర, రాష్ట్రాలు, ప్రభుత్వరంగసంస్థలు, కమిషన్లు ఇతర సంస్థల ఉద్యోగులుసైతం ఇదే డిమాండ్ లేవదీస్తారని, అందువల్ల సమగ్ర పరిశీలన తర్వాతనే ఈ అంశం నిర్ణయించాల్సి ఉంటుందని న్యాయశాఖ చెప్పింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 65 ఏళ్లు, న్యాయమూర్తులు 25 హైకోర్టుల్లో పనిచేస్తున్న జడ్జిల పదవీవిరమణ వయసు 62 సంవత్సరాలుగా ఉంది. రాజ్యాంగంలోని 114వ సవరణబిల్లును 2010లో పార్ల మెంటులో ప్రవేశపెట్టి రిటైర్‌మెంట్ వయసు హైకోర్టు న్యాయమూర్తులకు 65 ఏళ్లుగా ప్రతిపాదించారు. అయితే పార్లమెంటులో చర్చకు రాకపోవడంతో 15వ లోక్‌సభలోనే ఆ బిల్లు మురిగి పోయింది.

## జైలులో సత్యేందర్‌జైన్‌ను కలిసేందుకు అనుమతి నో

### సెల్‌లో కుర్చీటేబుల్‌కూడా తొలగించిన జైలు అధికారులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** మనీలాండరింగ్ ఆరోపణలపై అరెస్టు అయి ప్రస్తుతం ఢిల్లీ జైలులో ఉన్న ఆప్ మంత్రి సత్యేందర్‌జైన్‌కు గడచిన 15 రోజులనుంచి సందర్శకులను అనుమతించడంలేదు. ఆయన సెల్‌లో ఉన్న టేబుల్,కకుర్చీ వంటివికూడా తొలగించారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా నియమించిన కమిటీ అందచేసిన నివేదిక సిఫారసుల ప్రకారం జైలు అధికారులు చర్యలు తీసుకున్నారు. జైన్ ఉంటున్న సెల్‌లో సపర్యలు చేయించుకుంటున్న సిసిటివి విడియోలు లీక్‌కావడం, సందర్శకులను బయటినుంచి ఆయన్ను కలిసేందుకు అనుమతించడం వంటివి జరు గుతున్నట్లు కమిటీ వెల్లడించింది. అప్పటి జైలు అధిపతితో కుమ్మక్కు కావడం వల్లనే ఇదంతా జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. ఆనాటిజైలు అధిపతి సందీప్‌గోయల్‌పై క్రమశిక్షణ చర్యలుచేపట్టాలని, శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సూచించింది. సత్యేందర్‌జైన్‌కు జైలులో విఐపి సపర్యలు అందడంపై కమిటీ అభ్యంతరం వ్యక్తంచేసింది. సత్యేందర్‌జైన్‌కు సంబంధించిన విడియోలను పదేపదే లీక్‌చేయడం ఒక కుట్ర అని ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలపరంగా బిజెపికి ఎంతో లాభిస్తుందని ఇలా కుట్రలుచేసారని ఆప్ ఆరోపించింది. ఈ విడియోలుఅన్నీ ఫిజియోథెరపీ, ఇంట్లో తయారుచేసిన భోనం వంటివి డాక్టర్లు, కోర్టులు కూడా క్లియర్‌చేసాయని ఆప్ వెల్లడించింది. తన పార్టీకి ఎన్నికల్లో అప్రతిష్ట తీసుకురావాలన్న లక్ష్యంతోనే ఈ విడియోలు లీక్‌చేసారని ఆప్ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌సైతం పేర్కొన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మంత్రిగాఉన్న సత్యేందర్‌జైన్‌ను అరెస్టుచేసింది. నాలుగుకంపెనీ ల ద్వారా సొమ్మును లాండరింగ్ చేసినట్లు ఇడి అభియోగాలు నమోదు చేసింది.

## ఐఎన్‌టియుసి వర్గపోరుపై హైకమాండ్ ఫోకస్

### ఐదుగురుసభ్యులతో ప్యానెల్ నియామకం

### ఫిబ్రవరిలో మూడురోజులు ఐఎన్‌టియుసి ప్లీనరీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** అఖిలభారత కాంగ్రెస్ కమిటీ ఇపుడు సంస్థాగత అనుబంధ విభాగాలపై ఫోకస్ పెట్టింది. పార్టీ కార్మిక విభాగం ఐఎన్‌టియుసిపై ఎక్కువ దృష్టిసారించింది. ప్రత్యేకించి ప్రస్తుత అధ్యక్షుడు సంజీవరెడ్డి, జార్ఖండ్ మాజీ ఎంపి సిఎస్‌దూబె వర్గాలమధ్య నడుస్తున్న కోల్డ్‌వార్‌పై నిఘా పెంచింది. ఐఎన్‌టియుసి కోసమే కాంగ్రెస్ హైకమాండ్ తారిక్ అన్వర్ అధ్యక్షతన ఐదుగురుసభ్యుల కమిటీని నియమించింది. ఉత్తరాఖండ్ మాజీ సిఎం హరీష్‌రావత్; ఎంపిలు కె మురళీధరన్, రాజమణి పటేల్, మాజీ ఎంపి ఉదిత్‌రాజ్‌లు కమిటీలో సభ్యులుగా ఉన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, సీనియర్‌నేత దిగ్విజయ్‌సింగ్‌లు మాజీ అధ్య క్షురాలు సోనియాగాంధీకి ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈనిర్ణయం తీసుకు న్నట్లు పార్టీ అంతర్గత వ్యవహారాల ఇన్‌ఛార్జి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. అంతే కాకుండా ఐఎన్‌టియుపిలో సంజీవరెడ్డి, మాజీ ఎంపి సిఎస్‌దూబేల మధ్య నడుస్తున్న ముఠాపోరును కూడా పరిశీలించింది. సభ్యత్వరికార్డులు పరిశీలిం చడం, ఈ రెండు వర్గాలపరిధిలో ఎన్ని సంఘాలు అనుబంధంగా వచ్చాయన్నది పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎఐసిసి ఇప్పటివరకూ సంజీ వరెడ్డి నాయకత్వంలోని ఐఎన్‌టియుసినే గుర్తించిందని వేణుగోపాల్ వివరించారు. ఇప్పటివరకూ ఐఎన్‌టియుసివ్యవహారాలపై ఈకమిటీ దృష్టిపె డుతుందని,




అధ్యయన నివేదికను అధ్యక్షుడికి అందచేస్తుందన్నారు. కార్మికుల సంక్షేమం కోసం అయినా రెండు వర్గాలమధ్య విభేదాలను పరిష్కరించుకోవాలని ఒకరిపై ఒకరు నమోదు చేసుకున్న కేసులు విత్‌డ్రాచేసుకోవాలని వేణుగోపాల్ సూచించారు. అలాగే ఐఎన్ టియుసి నాయకత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని సూచించారు. ఇందుకు సంబంధించి వచ్చే ఫిబ్రవరి 22,23,24 తేదీల్లో ఐఎన్‌టియుపి ప్లీనరీ నిర్వ హించనున్నారు. రాష్ట్రస్థాయిలో ఇందుకు సంబంధించి సదస్సులు నిర్వహిస్తున్నారు. కేరళరాష్ట్ర కన్వెన్షన్ ఇదుక్కిలోని తెక్కడిలో ఈనెల 21,22 తేదీల్లో నిర్వహించారు. జాతీయ ఉపాధ్యక్షుడు ఆర్.చంద్రశేఖర్ ఈసద స్సులోనే ఐఎన్‌టియుసి విభాగాన్ని ఎఐసిసి పట్టించుకోవడంలేదని తారిక్ అన్వర్‌దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం కేంద్రంలోనడుస్తున్న ప్రభుత్వమే కొనసాగితే ఇక ప్రభుత్వరంగంలో ఒక్కపరిశ్రమకూడా నిలవదని చంద్రశేఖర్ ఆరోపించారు. కేవలం ఐఎన్‌టియుసి ఒక్కటేకాదు దేశంమొత్తం ఉద్యోగులు కార్మికులుసైతం దృష్టిసారించాలని ఆయన సూచించారు. నాలుగకోట్లమంది కార్యకర్తలున్న అతిపెద్దట్రేడ్‌యూనియన్ ఐఎన్‌టియుసి అని ఈదేశ సార్వభౌమత్వం, రాజ్యాంగపరిరక్షణకు కీలకపాత్రపోషించేసత్తా ఉందని ఉపాధ్యక్షుడు పేర్కొన్నారు.

## 26యేళ్లకే 21 పెళ్లిళ్లు: తమిళనాడులో నిత్యపెళ్లికొడుకు అరెస్టు

**చెన్నై:** పట్టుమని 30 ఏళ్లుకూడా నిండని ఒక యువకుడు 21 పెళ్లిళ్లు ఒకరికి తెలియకుండా ఒకరిని చేసుకుని చివరకు కటకటాల పాలయ్యాడు. కేవం 26 ఏళ్లవయసులోనే ఈ రికార్డుసాధించినట్లు గర్వపడుతున్న ఈడిని తమిళనాడుపోలీసులు కటకటాల వెనక్కినెట్టారు. తంజావూర్‌జిల్లా రామనపూడికి చెందిన కార్తీక్‌రాజా మార్చినెలలో రాణి అనే యువతిని పెళ్లిచేసుకున్నాడు. కట్నం కింద ఐదెకరాల భూమి, బంగారంతోపాటు లక్షన్నర నగదు కార్తీక్‌కు ఇచ్చారు. ఇచ్చిన కట్నం మొత్తం తీసుకుని కార్తీక్ జంప్ అయ్యాడు. దీనితో భార్య రాణిపోలీసులకు ఫిర్యాదుచేసింది. రంగంలోకి దిగిన పోలీసులు కార్తీక్‌ను గాలించి పట్టుకుని విచారించిన పోలీసులు విస్తుపోయారు. కార్తీక్‌రాజాకు రాణితోసహా ఇప్పటివరకూ 21 పెళ్లిళ్ల జరిగినట్లు వెల్లడి అయింది. విలాసజీవితానికి అలవాటుపడి డబ్బులకోసమే ఈమార్గం ఎంచుకున్నట్లు చెప్పాడు. పెద్దపెద్ద ఉద్యోగాలుచేస్తున్నట్లు చెపితే పెళ్లి చేసుకున్నా భారీ కట్నం ఇస్తారని ఆ కట్నంతో ఎంజాయ్‌చేయచ్చునిభావించిన కార్తీక్‌రాజా ఈ మెగాప్లాన్‌తో ఎంజాయ్‌చేయసాగాడు. పెళ్లయిన తర్వాత ఒక్కోభార్యవద్ద కనీసం ఐదునెలలుకూడా ఉండేవాడుకాదు. మొత్తం 13 జిల్లాల్లో 21 పెళ్లిళ్లు చేసుకున్నట్లు తేలింది. ఈ వ్యవహారం వెలుగులోకి రావడంతో గతంలో పెళ్లిచేసుకున్న 20 మంది భార్యలు కూడా పోలీసులకు ఫిర్యాదుచేసారు. అందరి ఫిర్యాదులను స్వీకరించిన విచారణచేస్తున్న పోలీసులు నిత్యపెళ్లికొడుకువద్ద ఓ ఆడికారుమాత్రమే ఉందని, బంగారం, నగదు నట్రా ఏమి లేవని తేల్చారు.

## ఇనుప తుక్కు డీలర్ దంపతుల హత్యలో మాస్టర్‌మైండ్ 12 యేళ్ల మైనర్

**ఘజియాబాద్, డిసెంబరు 25:** ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో దోపిడీ దొంగతనంతోపాటు ఇద్దరు వయోవృద్ధ దంపతులను చంపిన కేసులో పోలీసులు 12 ఏళ్ల బాలుడితోపాటు మరో ఇద్దరిని అరెస్టుచేసారు. గతనెల 22వ తేదీ 60 ఏళ్ల ఇబ్రహీం అనే ఒక తుక్కుడీలర్ తన ఇంట్లోనే చనిపోయినట్లు పోలీసులకు సమాచారం



అందింది. ఆతని భార్య హజ్రా కూడా ఖాళీస్థలంలోని ఒక బాత్‌రూమ్‌వద్ద అచేతనంగా పడి ఉంది. ఆమె కంఠంచుట్టూ ఒక వస్త్రాన్ని చుట్టి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దొంగతనం హత్యకు ఒక 12 ఏళ్ల బాలుడు మాస్టర్‌మైండ్ అని తెలుసుకని పోలీసులు నివ్వెరపోయారు. ఈబాలుడు గతం నుంచే దంపతులు ఇద్దరికీ తెలుసునని మరో ముగ్గురిని కలుపుకుని ఇంటిని దోపిడీ చేయాలని పథకం వేసాడు. తుక్కు విక్రయం ద్వారా ఇబ్రహీం భారీ ఎత్తున సొమ్ములు కూడబె ట్టాడన్న భావనతో వీరు అంతా కలిసి దోపిడీ చేయడంతోపాటు ఈదం పతులను హత్యచేసారు. ఈ బాలుడితోపాటు మరో ఇద్దరిని అరెస్టు చేసారు. మంజేశ్, శివమ్ అనే ఈ ఇద్దరితోపాటు మైనర్ బాలుడు కూడా ఉన్నాడు. నాలుగో నిందితుడు సందీప్ పరారీలో ఉన్నాడు. అంతేకాకుండా వీరినుంచి 12 వేలరూపాయలు, ఒకమొబైల్‌ఫోన్, బంగారుగొలుసును స్వాధీనం చేసుకున్నట్లు ఘజియాబాద్ సీనియర్‌పోలీస్ అధికారి ఇరాజ్ రాజా వెల్లడించారు.




## పెళ్లికి నిరాకరించిందని నడిరోడ్డుపై దాడి

**భోపాల్, డిసెంబరు 25:** తనను పెళ్లిచేసుకోడానికి నిరాకరించిందని 19 ఏళ్ల యువతిని ఒక యువకుడు నడిరోడ్డుపైనే అత్యంత పాశవికంగా దాడిచేసి పిడి గుద్దులు కురిపించాడు. అంతటితో ఆగకుండా ఈ దృశ్యాన్ని తనమిత్రునితో విడియో షూట్‌చేయించాడో ప్రబుద్ధుడు. పిడిగుద్దులు, జుట్టుపట్టి ఈడ్చుకుని వెళ్లడం, కాలితో బలంగా తన్నిన కారణంగా ఆయువతి రోడ్డుపక్కనే స్పృహ తప్పి పడిపోయింది. ఈ దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమా చారం అందించడంతో వెంటనే ఆమెను ఆసుపత్రిలో చేర్పించి కేసు నమోదుచేసారు. దాడికపాల్పడిన ఘనుడు, ఆతడి మిత్రునిపై కేసులు నమోదుచేసారు. మధ్యప్రదేశ్‌లోని రేవాజిల్లాలోని మౌగంజ్ ప్రాంతంలో ఈసంగటన చోటుచేసుకుంది. ఈదాడికి పాల్పడిన పంకజ్ త్రిపాఠిని ఉత్తరప్రదేశ్‌లోని మీర్జాపూర్‌నుంచి అదుపులోకి తీసుకుని అరెస్టుచేసారు. అలాగే సంఘటనలో విడియోతీసిన ఆతడి మిత్రుడిని కూడా అరెస్టుచేసి ప్రస్తుతం వారిని ఇంటరాగేట్ చేస్తున్నారు. ఈ యువతి తనను పెళ్లిచేసు కోడానికి నిరాకరించిందని, ఆమె కుటుంబం మాపెళ్లిన అంగీకరించలేదని అందువల్లనే తనకు కోపం వచ్చిందని నిందితుడు చెప్పాడు. ఇద్దరిమధ్య ఏదో వివాదం నడుస్తోందని, అందువల్లనే ఈ యువకుడు ఈమెను విపరీతంగా కొట్టాడని, స్పాట్‌లో ఉన్న ప్రజలు తమకు సమాచారం ఇచ్చారని, స్పాట్‌కు వెళ్లేసరికి ఆయువతి పడిపోయి ఉందని, వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించినట్లు అదనపు ఎస్‌పి అనిల్ సోంకార్ తెలిపారు. ఈ వ్యక్తి మౌగంజ్‌పట్టణంలోని ధేరా గ్రామానికి చెందినవాడని, ఆయువతి మరొక ప్రాంతంలో తల్లితండ్రులతో కలిసి ఉంటున్నదని చెప్పారు. వైరల్ అయిన విడియో ఆధారంగా పోలీసులు కేసులునమోదుచేసారు. ఈ సంఘటనను దాడిని విడియోతీసిన వ్యక్తిపై ఐటి చట్టం ప్రకారం కేసునమోదుచేసినట్లు అదనపు ఎస్‌పి తెలిపారు.

## అటల్‌బిహారీ అంటేనే అజాతశత్రువు: మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్

**న్యూఢిల్లీ,డిసెంబరు 25:** దివంగత మాజీ ప్రధాని అటల్‌బిహారీ వాజ్‌పేయి అజాతశత్రువు అని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పేర్కొన్నారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో రాజ్యాంగ నిర్మాత బిఆర్‌అంబేద్కర్ చిత్రపటాన్ని ఆవిష్కరించడమేకాకుండా, బిజెపి మనుస్మృతి ఆధారంగా పనిచేయదని కేవలం భీమ్‌స్మృతి లేదా భారతీయ రాజ్యాంగ విధానాలకు అనుగుణంగా నడుస్తుందని గర్వంగా చెప్పిన వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. బిజెపి అంటే ఒక ప్రత్యేక విభాగం లేదా వర్గానికి చెందినపార్టీ అన్న అపప్రథను అటల్‌జీ తొలగించారని ఆయన సిద్ధాంతాలు ఆలోచనలే ఇందుకు కారణమని కోవింద్ అన్నారు. రామ్‌నాథ్‌కోవింగ్ అటల్‌బిహారీ వాజ్‌పేయి స్మారక ఉపన్యాసం చేసారు. వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఇండియా ఫౌండేషన్ ఏర్పాటుచేసిన సదస్సులో ఆయన



పాల్గొనిప్రసంగించారు. సుపరిపాలనతోనే సామాజిక సాధికారత సాధ్యం అవు తుందని చాటిచెప్పారని, ఆయన హయాంలో సంక్షేమంలో పారదర్శకత సుపరి పాలనకు నాంది పలుకుతుందన్న ఏకైక దృక్పథంతో నడిచేవారన్నారు. మాజీ ప్రధాని ఒక రాజకీయ వేత్త, కవి, భయంలేని వ్యక్తి అని, సానుభూతి తత్వం మెండుగా ఉన్న ప్రముఖుడని, అన్నింటికంటేముఖ్యంగా శతృవులే లేని అజాతశతృవు అని ఆయన కొనియాడారు.

## మద్యం బానిసలకు పిల్లల్ని ఇవ్వకండి

### మద్యానికి బానిసైన తన కుమారుడి విషాదగాథను గుర్తు చేసిన కేంద్రమంత్రి కౌశల్‌కిశోర్

**లక్నో, డిసెంబర్ 25:** మద్యానికి బానిసైన ఓ అధికారికంటే రిక్షా కార్మికుడు లేదా కూలీ..పెళ్లి కొడుకుగా మంచి ఎంపిక అని కేంద్ర గృహనిర్మాణశాఖ సహాయ మంత్రి కౌశల్‌కిశోర్ అన్నారు. తమ కుమార్తెలు, అక్కాచెల్లెళ్లను మద్యానికి బానిసైనవారికి ఇవ్వొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని లంభువా అసెంబ్లీ నియోజకవర్గంలో మద్యం అలవాటు విముక్తిపై నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ విజ్ఞప్తి చేశారు. మద్యానికి అలవాటైనవారి జీవితకాలం చాలా తక్కువని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి తనకు వ్యక్తిగతంగా ఎదురైన విషాద సంఘటనను గుర్తు చేశారు.“ నేను ఒక ఎంపీగా, నా భార్య ఓ ఎమ్మెల్యేగా ఉండి కూడా మద్యానికి అలవాటైన మా కుమారుడి ప్రాణాలను కాపాడుకోలేకపోయాం. అలాంటప్పుడు సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి..? అని ఆయన అన్నారు.“ మా కుమారుడిని డి అడిక్షన్ కేంద్రంలో చేర్చాం. ఆ చెడు అలవాటు మానేస్తానని భావించి..ఆరు నెలలకే అతడు పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత మళ్లీ తాగడం మొదలుపెట్టాడు. చివరకు రెండేళ్ల క్రితం చనిపోయాడు. అప్పుడు అతని కుమారుడి వయసు కేవలం రెండేళ్లే అని మంత్రి వాపోయారు. నేను నా కుమారుడిని రక్షించుకోలేకపోయా..దాంతో అతడి భార్య ఏకాకిగా మారింది. మీరు మీ



కుమార్తెలు, అక్కాచెల్లెళ్లకు ఇలాంటి పరి స్థితి రాకుండా కాపాడండి అంటూ మంత్రి కౌశల్‌కిశోర్ విజ్ఞప్తి చేశారు. మద్యానికి బానిసలై ప్రపంచంలో యేటా 20 లక్షలమంది చనిపోతున్నారని ఆయన గుర్తు చేశారు. 80 శాతం క్యాన్సర్ మరణాలకు పొగాకు, సిగరెట్లు, బీడీల అలవాటే కారణమని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో బాధితులను కాపాడేందుకు డీ అడిక్షన్ కార్యక్రమాల్లో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు భాగస్వాములు కావాలని మంత్రి కౌశల్‌కిశోర్ పిలుపునిచ్చారు. పాఠశాలల్లోనూ దీనిపై అవగాహన కలిగించాలని సూచించారు.

## హిమాచల్ అసెంబ్లీ బిజెపి నేతగా జైరామ్‌ఠాకూర్

### మాజీ సిఎంను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజెపి ఎమ్మెల్యేలు

**సిమ్లా, డిసెంబరు 25:** హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆరుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన జైరామ్‌ఠాకూర్ బిజెపి శాసనసభా పక్ష నేతగా ఎన్నికయ్యారు. ఠాకూర్ అసెంబ్లీలో ఇకపై విపక్షనేతగా కొనసాగుతారు. హిమాచల్‌ప్రదేశ్‌లో బిజెపినుంచి కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలుచేపట్టినసంగతి తెలిసిందే. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో 40 స్థానాలను గెలుచుకుంది. బిజెపి 25 స్థానాలకు పరిమితం కాగా స్వతంత్రులు మూడుస్థానాల్లో గెలిచారు. ఠాకూర్ 24 మంది బిజెపి ఎమ్మెల్యేలు మద్దతివ్వడంతో ఏకగ్రీవంగా విపక్షనేతగా ఎన్నికయ్యారు. ఎన్నికల నిర్వహణ కమిటీ అధిపతి సీనియర్ పార్టీనాయకుడు



మంగళ్‌పాండే ఠాకూర్ ఎన్నికను ప్రకటించారు. బిజెపి ఎమ్మెల్యేలంతా సమా వేశం అయి విపక్ష నేత ఎన్నికపై చర్చలుజరిపారు. ఠాకూర్‌తోపాటు రాష్ట్ర బిజెపి చీఫ్ సురేష్ కశ్యప్, రాష్ట్ర బిజెపి ఇన్‌ఛార్జి, కోఇన్‌ఛార్జి అవినాశ్‌రాయ్ ఖన్నా, సంజయ్ టాండన్, కేంద్రపరిశీలకులు వినోద్ తావ్డాలు కూడా ఈ సమా వేశంలో పాల్గొన్నారు. జైరామ్‌ఠాకూర్ సేరజ్‌స్థానుంచి అత్యధిక మెజార్టీతో ఎన్నికయ్యారు.

## 66.17 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా బాధితులు

### 66.85 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, డిసెంబరు 25:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గత 24 గంటల్లో 2.63 లక్షలకేసులు వెలుగులోకి రాగా మొత్తం కరోనా బాదితులు 66.17 కోట్లకుపెరిగారు. అలాగే మరణాలుకూడా 66.85 లక్షలకు పెరిగాయి. మరో 38,776 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 63.,41కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.08 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.24కోట్లకుపైగా ఉన్నాయి. వారిలో 19.78 లక్షలమందిచనిపోయారు. మరో 7854 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 15.76 లక్షలమంది చనిపోయారు. మరో 9422 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.54 కోట్లమందికి వైరస్‌సోకి 15.09 లక్షలమందిచనిపోయారు. మరో 10,301 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.09 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.65 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.40 లక్షలమందిచనిపోయారు. మరో 10,194 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.40 కోట్లవరకూ నమోదుకాగా మరో 12.22 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికాదేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులు వెలుగులోకిరాగా 2.58,321 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయితే మరో 4,44,448 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.35 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 23,196మందిచనిపోయారు. రికవరీలు 1.32కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,29,270మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ గుర్తించి ఆదేశాలను అప్రమత్తం చేసింది.

# అణుశక్తి దేశంగా నిలిపిన ఘనత దివంగత ప్రధాని వాజ్‌పేయిదే

## గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్



అటల్ బీహరీ వాజ్‌పాయ్ జయంతి.జాతీయ సుపరిపాలనా దినోత్సవంతో ప్రసంగిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా భారతదేశానికి అణుశక్తి దేశంగా నిలిపిన ఘనత దివంగత ప్రధాని అటల్ బీహరీ వాజ్‌పాయ్‌దని ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు.సంపన్నదేశాలు, అధిప త్యశక్తులు అభ్యంతరాల నడుమ దేశంలో అయిదు అణుపరీక్షలను నిర్వహించిన ఘనత ఆయనద న్నారు.భారత్ శాంతి కాముక దేశమనైప్పటికి, శత్రుదేశాలకు దీటుగా సమాధానం చేప్పే అణు శక్తి సంపద ఉందనే విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.నాలుగు ప్రధాన నగరాలను కలుపుతూ ఆయన హైస్పీడ్ రహదారులను ఏర్పాటు చేసారన్నారు.దివంగత భారత మాజీ ప్రధాని అటల్‌బీహరీ వాజ్‌పాయ్ జయంతిని రాజ్ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వ హించారు. తొలుత వాజ్‌పాయ్ చిత్రపటానికి గవర్నర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం దర్బారు హాలులో జరిగిన సమావేశంలో గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ వాజపాయ్ జయంతి సందర్భంగా సుపరిపాలనా దినోత్సవం దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా జరుపుకోవడం గొప్పవిషయమన్నారు. వాజ్‌పేయ్ ధైర్యవంతమైన చర్యలు ఫలితంగా ప్రవాస భారతీయులు గర్వం గా.గౌరవంగా జీవిం చగలుగుతున్నా మన్నారు. అణుపరీక్షల తరువాత పశ్చాత్తాపం పొందిన పెద్దశక్తులు ప్రపంచసమస్యల పరిష్కారానికి భారత దేశాన్ని ఆహ్వానించాయన్నారు.భారత్‌దేశం ఏ దేశంతో యుద్ధం చేయదని,ఇతర దేశాలు దాడికి వస్తే గట్టిగా తిప్పి కొట్టగలమని ఆయన ప్రపంచదేశాలకు తన నిర్ణయంతో స్పష్టం చేసారన్నారు.వాజ్‌పేయ్ స్ఫూర్తితో తమ ప్రభుత్వంలో పారదర్శకత,జవాబుదారీతనం పెంపొందిస్తూ వారికి అవగాహన కల్పించడానికి కృషిజరుగుతుందన్నారు.

సమాజంలో అవినీతికి చోటు లేద న్నారు.ప్రతి ఒక్కరూ ఆనందం, గౌరవం,సమాన అవకాశాలతో జీవించే హక్కు ఉందని ఈ రోజుమనకు గుర్తు చేస్తుందన్నారు. దేశంలో 60 ఏళ్ళుదాటిన వారికి ఉచితంగా బియ్యం, గ్రామీణ రహదారుల అభివృద్ధి ఆయన కృషి చేసారని తెలిపారు.సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, ఉప కార్యదర్శి నారాయణస్వామి పలువురు మాజీ సైనికాధికారులు ఇతర అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



నందిగామలో ఏన్టీఆర్ విగ్రహన్ని ఆవిష్కరించి,పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఏ జగన్

# రాజకీయాలకతీతంగా ప్రజలకు మంచిచేయాలన్నదే సిఎం జగన్ లక్ష్యం

## నందిగామలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ డాక్టర్ జగన్, ఎంఎల్‌సీ డాక్టర్ అరుణ్

## పట్టణంలో కీలక రహదారికి ఎన్టీఆర్ పేరు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు రాజకీయాలకతీతంగా మంచిచేయాల న్నదే సీఎం జగన్ లక్ష్యమని నందిగామ శాసన సభ్యులు డాక్టర మొండితోక జగన్మోహనరావు, ఆయన తమ్ముడు శాసనమండలి సభ్యుడు మొం డితోక అరుణ్‌కుమార్ స్పష్టం చేసారు.నందిగామ పట్టణంలో 14,15 ఆర్థిక సంఘం నిధులు రూ.1.38కోట్లతో సీఎం రోడ్డులో చేపట్టిన బీటీ రోడ్డు.కాలువల నిర్మాణం పూర్తయింది.ఈ రోడ్డుకు ఎన్టీఆర్ రోడ్డు అనే పేరు పెడుతూ మున్సిపాలిటీ తీర్మానం చేసింది.వైకాంగ్రెస్ అధికారంలో ఉన్న నందిగామ నియోజకవర్గంలో ఇప్పటి వరకు సీఎం రోడ్డుగా వ్యవహారంలో దారికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పేరు పెట్టారు.ఇది ఒక విశేషం.ఆదివారం ఈ రోడ్డుపైలాన్, రహదారి చివరిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంఎల్ఏ,ఎంఎల్‌సీ ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిని అర్పిం చారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ డాక్టర్ జగన్ మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధి పథకాలపై రాజకీయం పడకూడదని సీఎం జగన్ ఎప్పటిక ప్పుడు ప్రజాప్రతినిధులను ఆదేశిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఓటు వేసినవారు,వేయవారికి గెలిచిన ప్రజాప్రతినిధులు అండగా ఉండాలన్నా సీఎం జగన్ మార్గదర్శనంతోను,తమ ఆలోచనా విధా నాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో 14,15 ఆర్థిక సంఘం నిధులు రూ.1.38కోట్లతో సీఎం రోడ్డులో చేపట్టిన బీటీ రోడ్డు.కాలువల నిర్మాణం పూర్త యింది.ఈ రోడ్డుకు ఎన్టీఆర్ రోడ్డు అనే పేరు పెడుతూ మున్సిపాలిటీ తీర్మానం చేసింది. ఆదివారం ఈ రోడ్డుపైలాన్, రహదారి చివరిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎంఎల్ఏ, ఎంఎల్‌సీ ఆవిష్కరించారు.ఈ ప్రాంతంలో పుట్టిపెరిగి,చదువుకున్న తమకు చిన్నప్పటి నుంచి పట్టణాభివృద్ధి ఇలా జరిగితే బాగుండననుకునే వాళ్ళమన్నారు.ఇప్పుడు తమకు తమ ఆలోచనలు అమలు చేసే అవకాశం దక్కిందన్నారు.తమ ఆలోచనలకు,ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపడతామన్నారు.నందిగామ జిల్లాల్లో విద్యావంతుల పట్టణమన్నారు.రాజకీయంగా చైతన్యం కలిగి రాష్ట్రీయ,జాతీయ స్థాయిలో గుర్తింపు చెందిదన్నారు.ఆ దిశలో పట్టణంలో రాష్ట్రంలో అత్యంత ఎత్తయిన విగ్రహాల్లో ఒకటి గా నిలిచే జాతిపిత గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఇప్పటికే ట్రాఫిక్ పోలీసు స్టేషన్ అందుబాటులోకి వచ్చిందన్నారు.ఎంఎల్‌సీ డాక్టర్ అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్ సహకారంతో నందిగామ ఖ్యాతికి తగినట్లుగానే నవ నందిగామగా నిర్వహిస్తామన్నారు.తాము అయిదేళ్ళు ప్రతిపక్షంలో ఉన్నప్పటికి ఏనాడు తెలుగుదేశం చేపట్టిన పనులపై కోర్టుకు వెళ్ళి ఆపలే దన్నారు.

నందిగామ ప్రధాన రహదారుల కూడలికి జరుగుతున్న అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ కోర్టు కు వెళ్ళి అడ్డంకులు సృష్టించిందన్నారు. తెలుగుదేశం పార్టీ విమర్శలు అధికార పార్టీని మంచి పనులు చేసే దిశలో ప్రోత్సహించాల న్నారు. బురద చల్లే విధంగా మాట్లాడటం తెలుగుదేశం పార్టీ కుసంస్కారానికి నైజానికి నిదర్శనమన్నారు.తెలుగుదేశం పార్టీలో ఏ నాడు ఏన్టీఆర్‌కు ఇంత గౌరవం ఇవ్వలేదన్నారు.పట్ట ణంలో అభివృద్ధికి సహకరిస్తున్న కమీషనర్ డాక్టర్ జయరామ్‌ను అభినందించారు. అధికార, అనాధి కార ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నటి తునీషా శర్మ ఆత్మహత్య వెనుక లవ్ జిహాద్

## ● బిజెపి ఎమ్మెల్యే రామ్‌కదమ్

**ముంబయి, డిసెం బరు 25:** మహారాష్ట్ర టీవీ సీరియల్ నటి తునీషా శర్మ ఆత్మహత్య వెనుక లవ్ జిహాద్ కోణంపైనా దర్యాప్తు జరుగుతుందని బిజెపి ఎమ్మెల్యే రామ్‌కదమ్ తెలిపారు. ఆమె కుటుంబానికి నూటికి నూరుపాళ్ల న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. మహారాష్ట్రలో బిజెపి, శివసేన షిండే వర్గం సంకీర్ణ కూటమి అధికారంలో ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో ఆమె సహ నటుడు షీజన్ మహమ్మద్‌ఖాన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమెను ఆత్మహత్యకు పాల్పడేలా ఖాన్ ఒత్తిడి చేశాడని కేసు నమోదైంది. ' అలీబాబా: దాస్తాన్ ఇ కాబూల్' టీవీ షో సెట్స్‌లో తునీషాశర్మ శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. మహారాష్ట్రలోని పాల్ఘర్ జిల్లా వాసాయిలో ఈ ఘటన జరిగింది. ఆమెను ఆత్మహత్యకు



పాల్పడేలా ఖాన్ ప్రేరేపించినట్లు ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తునీషా, ఖాన్ మధ్య కొంతకాలంగా రిలేషన్ ఉన్నదని, 15 రోజుల క్రితం వారు విడిపోయారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ముంబయిలోని వాసాయి కోర్టు షీజన్ మహమ్మద్‌కు నాలుగు రోజుల పోలీస్ కస్టడీ విధించింది.

# భాషను ఆరాధిస్తున్న ఖ్యాతి తెలుగువారిదే

## ప్రపంచ తెలుగు రచయితల మహాసభ ముగింపు సభలో జస్టిస్ ఎవి శేషసాయి

**విజయవాడ,డిసెంబర్25,ప్రభాతవార్తప్రతినిధి:** భావస్వేచ్ఛా ప్రకటనకు మాతృభాషాధ్యయనం అవసరమని విజయవాడలో రెండురోజుల పాటు కొనసాగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో అభిప్రాయం వ్యక్తమైంది.మాతృభాషను నిర్లక్ష్యం చేస్తే ఆ జాతి నిర్వీర్యమవుతుందని ఈ సభలో పలువురు రాష్ట్రీ,ప్రవాస రాష్ట్ర,దేశాలకు చెందిన ప్రతినిధులు వ్యాఖ్యానించారు.ప్రతి అంశంలోను అవగాహన పెరగడానికి మాతృభాష సహకరి స్తోందనే సంఘటిత భావం సభలు వ్యక్తం చేసాయి. సమాజంలో పలు మార్పులు వస్తున్నం దున. మాతృభాష,సంస్కృతులకు ప్రమాదం పొంచి ఉందనే భావనతో పాటుగా వర్తమాన పరిస్థితులకు అనుగణంగా భాషను ఆధునీకరించాలనే భావం వ్యక్తమైంది. ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుభాషను కాపాడు కోవాల్సి న అవసరం ఉందన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల్లో రాత్రి జరిగిన సమాపన సభలో డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ తన అధ్యక్షోపన్యాసంలో ఇతర భాషలను నేర్చుకోవడం తప్పుకాదని,అయితే తెలుగు అక్షరాలను నేర్చుకోవడం తప్పనే వాదన సరికాదన్నారు. స్వభాషను రక్షించుకుందాం,స్వాభిమానం పెంచుకుందా అనే నినాదంతో 5వ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించామని వివరించారు.చరిత్రతో సహా అన్ని తెలుగులో జరగాలన్నారు.మండలి అనంతరం సభల ఉద్దేశాన్ని రచయితల సంఘం ప్రధా న కార్యదర్శి జీవీ పూర్ణచంద్ వివరిం చారు.ఆధునీక సాంకేతిక అంశాలను అందిపుచ్చుకుని తెలుగును ప్రపంచస్థాయి భాషగా నిలపాలని మహాసభయత్నమని తెలిపారు.ఈ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏపీ హైకోర్టు న్యాయమూర్తిజస్టిస్ శేషసాయి ప్రసంగిస్తూ భాషా జ్ఞానం భవిష్యత్తుకు మంచి మార్గద ర్శనమన్నారు.ఎందరో కళాకారులు,రచయితలు, సాహితీవేత్తలకు పుట్టినిల్లు తెలుగునేల అని కొనియాడారు.జాతిన జాగృతం చేసిన. ప్రకృతిలో ఓలలాడించిన ఎందరో మహానుభావుల పుట్టినిల్లుగా మన తెలుభూమి నిలిచిందన్నారు. ఒక భాష పేరు మీద దేవుని రూపం వున్న భాషగా తెలుగుకు అరుదైన గౌరవం ఉందన్నారు. ఉత్తరాన పర్లకిమిడి నుంచి,దక్షిణాన కావేరి తీరం వరకు భాషా పునాదులే తెలుగుకు రక్షణఅన్నారు.అయినప్పటికి అలక్ష్యం సరికాదన్నారు. మాతృభాషను రక్షించుకోవడానికి అప్రమత్తంగా ఉండాలన్నారు. మాతృభాషను రక్షించుకోవడంలో అమ్మలు పాత్ర కీలకమైం



ఆదివారం ప్రపంచ తెలుగు మహాసభల ముగింపు సమావేశంలో మాట్లాడుతునన జస్టిస్ ఎవి శేషసాయి

దన్నారు.ఉపాధ్యాయులు భాషా పరిరక్షణలో కీలకమైన వారన్నారు.తన తెలుగు ఉపాధ్యాయులు చంద్రాజీ వేసిన విత్తనమే తెలుగుపై తనకు అత్యంత మక్కువను పెంచిందన్నారు. మహాత్మాగాంధీ అన్నట్లు ఏ జాతి తన భాష,సంస్కృతులను మరిచి పోతుందో,ఆ భాష మనుగడ ప్రశ్నార్థంగా మారుతుందన్నారు.భాషను రక్షించుకోవడం ఎలా అనే అంశంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని తెలిపారు.ఇప్పటి పరిస్థితుల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. సాహిత్యం,సాంస్కృతిక రంగం.సామాజిక, చరిత్రరంగాలపై మార్పులు ప్రభావం స్పష్టంగా ఉన్న క్రమంలో మాతృభాషను పరిరక్షించుకోవాల్సి న అవసరం ఉందన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో రచయితలు మౌనంగా ఉండకూడదన్నారు.సామాజిక విలువలను కాపాడుకుంటూ ,భాష,సంస్కృతి,దేశీయ కళలను రక్షించుకోవాలన్నారు.మన వ్యవహార సరళిలో అమ్మ భాషను మాట్లాడుకోవడంలో సరళత్వం ఉంటుందన్నారు.కన్నవారిని పరాయి భాషలో సంబోధించడం కన్నా,మన భాషలో పిలిస్తే ఎంతో నిండుగా ఉంటుందన్నారు. రచయితలు భాషా పరిరక్షణ ఉద్యమానికి పూనుకోవడం ప్రశంసనీయమన్నారు.భాషా ప్రయోజనంశాలను అనేకం జస్టిస్ శేషసాయి వివరించారు.ఆధునీకతకు అనుగుణంగా భాషా పరిణామాలు జరగడం మంచిదేనన్నారు.అయితే భాష విస్తృత ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.సభా నిర్వహకుల్లో కీలక పాత్రను వహిస్తున్న మండలిని ఆయన అభినందించారు. ఆధునీక సాంకేతిక ఉపకరణాలతో తెలుగువాడకం పెరగాలన్నారు.ప్రఖ్యాత రచయితలు అందేశ్రీ.జొన్నావిత్తుల రామలింగేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనుసరణగా డాక్టర్ గుమ్మా సాంబశివరావు అధ్యక్షతన సామాజిక మార్పులు, సాహిత్య ప్రక్రియలపై సదస్సు జరిగింది. ఆత్మీయ అతిధులుగా గంధం యాజ్ఞవల్క్య శర్మ,డాక్టర్ రాధశ్రీ తదితర ప్రము ఖులు పాల్గొన్నారు.సభలు నేటితో ముగుస్తున్నాయి.ఈ సందర్భంగా నిర్వాహకులను మండలి తదితరులు ఘనంగా సన్మానించారు.

# రాష్ట్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ఆదివారం క్రిస్మస్ సందర్భంగా విద్యుత్ దీపాలతో అలంకరించిన గుంటూరు, విజయవాడల్లోని చర్చిలు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి,రోమన్ కాథ్యలిక్,ప్రోటస్టెంట్‌లకు చెందిన వివిధ ప్రార్ధనాలయాల్లో నిన్నటి రాత్రి నుంచే వేకువ జాము వరకు క్రిస్మస్ ప్రార్ధనలు జరిగాయి,రాష్ట్రంలోని చర్చిలన్నింటిని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసారు.పలు చర్చిల్లో క్రీస్తు జనన ఘట్టాన్ని ఆవిష్కరించే దృశ్యాలతో కూడిన బొమ్మలను ఏర్పాటు చేసారు.మరియతల్లి క్రీస్తును తన పొత్తిళ్ళలో ఎత్తుకుని ముద్దాడుతున్న శిల్పాలను ఏర్పాటు చేసారు.క్రైస్తవ భక్తులు అర్ధరాత్రి నుంచే క్రీస్తు ఆలయాల్లో ప్రార్ధనలో నిర్వహించారు,అనేక ఆర్సీఎం చర్చిల్లోను,ఇతర డినామినేషన్‌ల మందిరాల్లోను దేవదూతగా శాంతాక్లాజ్ బహుమతులు ఇచ్చి ఆశీర్వచనాలు అందచేస్తున్నారు. పర్వదినం సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌ను విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రీస్తు జననాన్ని తెలియచేసేలా చర్చిల్లో బొమ్మలు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి పులివెందుల సీఎస్ఐ చర్చిలో ప్రార్ధనలను నిర్వహించారు.హోంమంత్రి తానేటి వనిత,సమాచార శాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్,జోగిరమేష్ తదితర మంత్రులు తమ నియోజకవర్గాల్లోని వివిధ చర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ,టిడిపి కార్యాలయాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. విజయవాడలోని పలు డినామినేషనలకు చెందిన క్రీస్తు మందిరాల్లో గుణదల మేరిమాతా ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి, క్రీస్తు గీతాలను ఆలపించారు. కృష్ణాజిల్లా నందిగామలో ప్రార్ధనల కోసం ప్రార్ధనా మందిరాల ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాఘవాపురంలోని పురాతనచర్చిలో ప్రార్ధనలు జరిగాయి. కోటగిరి లంకలో ఆర్సీఎంచర్చిలో ఏర్పాటు చేసిన భారీ క్రిస్మస్ స్టార్ ఆకర్షణగా నిలిచింది. అన్నివర్గాల ప్రజలు ఏసుక్రీస్తును ప్రార్ధించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. నగరంలోని ప్రధాన ప్రాంతాల మందిరాలకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు ప్రకాశంజిల్లాలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి.చీరాల,వేటపాలెం, పరుచూరు ప్రాంతాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది.విజయవాడ పాత బస్తీలోని సిఎస్ఐ చర్చిలోను,ఆర్సీ ఎంచర్చిలోను,నగరంలోని బాపిస్టు,ఎల్ఈఎఫ్ చర్చిల్లోను ప్రత్యేకంగా క్రిస్మస్ ప్రార్ధనలు నిర్వహించారు. అనంతపురం, కడప, కర్నూలు, ఉభయగోదావరి జిల్లాల్లోను,విశాఖ,శ్రీకాకుళం, విజయనగరం,గుంటూరు జిల్లాల్లోని ప్రసిద్ధ క్రైస్తవ ఆరాధనాలయాలు, ప్రార్ధనాస్థలాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. రాష్ట్రంలోని దాదాపు క్రైస్తవ దేవాలయాన్నింటిలోను క్రిస్మస్ సందడి వాతావరణం కన్పించింది

# నేపాల్ నూతన ప్రధానిగా నేడు 'ప్రచండ' ప్రమాణస్వీకారం

**కాఠ్మండ్, డిసెంబరు 25:** నేపాల్ నూతన ప్రధానమంత్రిగా సిపిఎన్..మావోయిస్ట్ సెంటర్ చైర్మన్ పుష్పకమల్ దహాల్(ప్రచండ) సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. నేపాల్ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారి రాజ్యాంగంలోని అధికరణం 76, క్లాజ్ 2 ప్రకారం ప్రచండను ప్రధానిగా నియమిస్తున్నట్లు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు ప్రమాణం చేస్తారని అందులో పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం ఐదు గంటలలోగా ప్రభుత్వ ఏర్పాటుకు ముందుకు రావాలని అధ్యక్షురాలు అంతకుముందు ఆదేశించారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఏర్పాటుకు తనకు తగినంత మద్దతు ఉన్నదని తెలుపుతూ



ప్రధాని కార్యాలయానికి ప్రచండ ఓ లేఖను అందించారు. ప్రచండకు మద్దతుగా అధ్యక్షురాలి కార్యాలయానికి సిపిఎన్..యుఎంఎల్ చైర్మన్ కెపి శర్మ ఓలీ, రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ ప్రెసిడెంట్ రవి లమిచానే,రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ చీఫ్ రాజేంద్ర లింగ్డెన్ వెళ్లారు. ప్రచండను ప్రధానిగా నియ మించాలని వారు వినతి పత్రం అందించారు. మొత్తం 275మంది సభ్యులున్న నేపాల్ ప్రతినిధుల సభలో ప్రచండకు 165 మంది మద్దతు తెలిపారు. వీరిలో సిపిఎన్..యుఎంఎల్‌కు చెందిన 78మంది, సిపిఎన్..ఎంసికి చెందిన 32మంది, ఆర్ఎస్‌పికి చెందిన 20మంది, ఆర్‌పిపికి చెందిన 14మంది, జెఎస్‌పికి చెందిన 12మంది, జనమత్‌కు చెందిన ఆరుగురు, నాగరిక్ ఉన్ముక్తి పార్టీకి చెందిన ముగ్గురు సభ్యులున్నారు. మాజీ ప్రధాని ఓలీ నివాసంలో జరిగిన సమావేశంలో ఈ పార్టీల నేతలంతా పాల్గొన్నారు. ప్రచండ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

# పవర్‌గ్రిడ్‌కు సైబర్ ముప్పు!

- ట్రాన్స్‌మిషన్ సిస్టంపై డేగ కన్ను
- ఇప్పటికే పలుమార్లు హ్యాకర్ల యత్నం
- అప్రమత్తమైన విద్యుత్ శాఖ
- అనుక్షణం తనిఖీ, పర్యవేక్షణ
- లోడ్ డిస్పాచ్ సెంటర్లకు మరిన్ని అధికారాలు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** సైబర్ ఎటాక్‌ల నుండి కీలకమైన జాతీయ విద్యుత్ గ్రిడ్ ముప్పు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రధానంగా సరిహద్దు ప్రాంతానికి సమీపంలోని ఏడు రాష్ట్ర కేంద్రాలతో పాటు, దేశంలోని కీలకమైన వివిధ ప్రాంతాల్లో విద్యుత్ పంపిణీ, గ్రిడ్ నియంత్రణను పర్యవేక్షించే బాధ్యతలను నిర్వర్తిస్తున్న పవర్ సంస్థలను హ్యాకర్లు లక్ష్యంగా చేసుకోవడంతో కేంద్రం అప్రమత్తమైంది. దేశం మొత్తం మీద ఒకే గ్రిడ్ విధానాన్ని అమలు చేస్తుండడంతో ఏ మూలలో ఏదైనా సమస్య ఉంటే మొత్తం గ్రిడ్ వ్యవస్థ కూలిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో ట్రాన్స్‌మిషన్ సిస్టంపై జరుగుతున్న ఈ సైబర్ దాడులను ఎదుర్కోవడం పెద్ద సమస్యగా తయారైంది. దీన్ని అధిగమించేందుకు అప్రమత్తంగా ఉంటూ క్రమం తప్పకుండా తనిఖీలు చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందని కేంద్రం బలంగా విశ్వసిస్తోంది.

ఈ నేపథ్యంలో ఈ సైబర్ దాడులను పరిష్కరించేందుకుగాను పవర్ ట్రాన్స్‌మిషన్ సిస్టంను పరిరక్షించే దిశగా సైబర్ ఎటాక్‌కు చెక్ పెట్టాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. నెట్‌వర్క్‌లో సైబర్ భద్రతను నిర్వహించడానికి జాతీయ గ్రిడ్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసేందుకుగాను విద్యుత్ మంత్రిత్వ శాఖ తాజాగా నిబంధనలు రూపొందించింది. ఇందులో భాగంగా జాతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్‌కు కొన్ని అధికారాలను కల్పించాలని నిర్ణయించినట్లు మంత్రిత్వ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. తద్వారా జాతీయ లోడ్ డిస్పాచ్ సెంటర్ జాతీయ గ్రిడ్‌ను తనిఖీలు చేయడమే కాకుండా ఆదేశాలు కూడా ఇచ్చే అధికారాన్ని కట్టబెడుతోంది. జాతీయ గ్రిడ్ యొక్క రక్షణ, భద్రతను నిర్ధారించడానికి, దేశంలో విద్యుత్ వ్యవస్థకు సంబంధించి ఆర్థిక, సమర్థవంతమైన నిర్వహణ కోసం నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్‌ను మరింత పటిష్టం చేస్తోంది. కాగా చైనా ప్రభుత్వ హ్యాకర్లు దేశంలోని పవర్ గ్రిడ్‌లను లక్ష్యంగా చేసుకుని గూఢచర్యానికి పాల్పడుతున్నారు. ఇప్పటికే గత డిసెంబరు, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, ఏప్రిల్ నెలలో నేషనల్ పవర్ గ్రిడ్‌పై సైబర్ దాడులు జరిగినట్లు కేంద్రం గుర్తించింది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన చైనా ప్రభుత్వ ప్రాయోజిత కమాండ్ అండ్ కంట్రోల్ సర్వర్‌ల నుండి భారతీయ లోడ్ డెస్పాచ్ సెంటర్లలోకి వచ్చి వెళ్లే డేటాను గుర్తించింది. పవర్ గ్రిడ్‌లతో పాటుగా, జాతీయ అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థ, అంతర్జాతీయ లాజిస్టిక్స్ కంపెనీకి చెందిన దేశ అనుబంధ సంస్థల్లోన కూడా హాక్యర్ల సైబర్ దాడులకు గురైనట్లు కనుగొంది. భారత్ పవర్ గ్రిడ్‌లోకి చొరబడిన హ్యాకర్లు కీలక సమాచారన్ని అపహరించినట్లు అనుమానాలు సైతం వ్యక్తమయ్యాయి. ఈ సైబర్ దాడుల విజయవంతం కాకపోయినా ప్రస్తుత పరిస్థితిల్లో ఎదుర్కోవాల్సి న అత్యవసరాన్ని గుర్తించిన కేంద్రం ఆ దిశగా అప్రమత్తం అయింది.

# భారత్‌తో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాం

## చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ

**బీజింగ్, డిసెంబరు 25:** భారత్‌తో కలిసి పని చేసేందుకు చైనా సిద్ధంగా ఉందని ఆ దేశ విదేశాంగమంత్రి వాంగ్ యీ అన్నారు. 2020 నుంచి సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు నెలకొన్నాయని, వాటిని స్థిరంగా పరిష్కరించుకునేందుకు తమ దేశం కట్టుబడి ఉన్నదని వాంగ్ యీ అన్నారు. దౌత్య, సైనిక మార్గాల ద్వారా చైనా, భారత్‌లు నిరంతరాయంగా చర్చలు కొనసాగిస్తున్నాయని ఆయన తెలిపారు. భారత్‌తో మరింత స్థిరమైన సంబంధాల దిశగా కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో ఇటీవల భారత్, చైనా బలగాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న సందర్భంగా చైనా ప్రకటనకు ప్రాధాన్యత ఉంది. సరిహద్దుల వద్ద యథాతథ పరిస్థితిని చైనా ఏకపక్షంగా మార్చాలని చూసిందని, ఆ చర్యలను భారత బలగాలు అడ్డుకున్నాయని తవాంగ్ ఘర్షణపై భారత్ ఇప్పటికే వివరణ ఇచ్చింది. ఆ పరిణామం తర్వాత ఈ నెల 20న చుశుల్..మోల్డో సరిహద్దు ప్రాంతంలోని చైనా భూభాగంలో 17వ విడత ఇరు దేశాల కోర్ కమాండర్లస్థాయి సమావేశం జరిగింది. అయితే, ఆ సమావేశంలో ఎలాంటి నిర్దిష్ట నిర్ణయాలు జరగలేదు. మధ్యంతర పరిష్కారంగా పశ్చిమ సెక్టార్‌లో ప్రస్తుత పరిస్థితిని కొనసాగించాలనపి ఇరు దేశాల సైనికాధికారులు నిర్ణయించారు.

## పౌష్టికాహార లోపంతో 1,52,524 మంది బాలలు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో పోషకాహార లోపంతో 1,52,524 మంది పిల్లలు ఉన్నారు. దేశ వ్యాప్తంగా 33 లక్షల మందికి పైగా పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. వీరిలో తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న పిల్లలు 17,76,902 మంది ఉండగా, పోషకాహార లోపంతో 15.46 లక్షల మంది ఉన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం ఉన్న కేటగిరీలో మహారాష్ట్ర, బీహార్, గుజరాత్‌లు అగ్ర స్థానంలో ఉన్నాయి. ఈ మేరకు వీటి వివరాలను కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. మహారాష్ట్రలో అత్యధికంగా పోషకాహార లోపం ఉన్న పిల్లల సంఖ్య 6,16,772 మంది ఉండగా, వీరిలో పోషకాహార లోపంతో 1,57,984 మంది, తీవ్ర పోషకాహార లోపంతో 4,58,788 మంది ఉన్నారు.

అలాగే రెండో స్థానంలో ఉన్న బీహార్‌లో మొత్తం 4,75,824 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,52,083 మంది తీవ్ర పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. మూడో స్థానంలో ఉన్న గుజరాత్‌లో 3,20,465 మందిలో తీవ్ర పోషకాహార లోపంతో 1,65,324 మంది, 1,55,101 మంది పోషకాహార లోపంతో ఉన్నారు.

ఇక తెలంగాణలో 1,52,524 మంది బాలలు పోషకాహార లోపంతో బాధ పడుతుండగా, వీరిలో 57,491 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 95,033 మంది పోషకాహార లోపంతో ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే 2,67,228 మంది పోషకాహార లోపంతో ఉండగా, వీరిలో 1,97,954 మంది తీవ్ర పోషకాహార లోపంతోను, 69,274 మంది పోషకాహార లోపంతో ఉన్నారు.

# పట్టణాభివృద్ధిలో అగ్రగామి

## మౌలిక సదుపాయాల కల్పనలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్న తెలంగాణ

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పట్టణీకరణ అనేక ఆర్థికాభివృద్ధి నడిపించే ఇంజన్‌గా ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం అతివేగంగా ఆర్థిక రూపాంతరణ చెందుతూనే దేశంలో శరవేగంగా పట్టణ రూపం దాలుస్తూ ఉన్న రాష్ట్రాలలో ఒకటిగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ జనాభాలో అత్యధిక పెరుగుదల నమోదవుతుంది. ఈ నేపథ్యంలో పట్టణ ప్రగతి ప్రణాళికాబద్ధంగా జరగాల్సిన అవసరాన్ని సిఎం కెసిఆర్ ఆదేశంలో ప్రస్తుత అవసరాలే కాకుండా భవిష్యత్తు అవసరాలను సైతం దృష్టిలో పెట్టుకుని కొత్త మున్సిపల్ చట్టాన్ని తీసుకుని వచ్చారు. పట్టణాలలో అభివృద్ధి కోసం పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని చేపట్టింది. మున్సిపాలిటీలు, కార్పోరేషన్ పరిధిలో 10 శాతం గ్రీన్ బడ్జెట్ కోసం కేటాయిస్తుంది. తెలంగాణ రాష్ట్రం పట్టణాభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తూ మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది. పట్టణ స్థానిక సంస్థల సామర్థ్యాన్న పెంపొందించి తద్వారా మెరుగైన సేవలను అందిస్తుంది.




### సమీకృత వెజ్- నాన్‌వెజ్ మార్కెట్లు

పట్టణ స్థానిక సంస్థలలో నివసించే ప్రజలకు తాజా కూరగాయలు, పండ్లు, పూలు, మాంసం ఉత్పత్తులు ఒకే స్థలంలో పరిశుభ్రమైన వాతావరణంలో లభించేలా సమీకృత వెజ్-నాన్ వెజ్ మార్కెట్లను నిర్మించాలన్న సిఎం కెసిఆర్ విజన్ మేరకు రూ.500కోట్లతో నిర్మాణాలను తలపెట్టింది. ఈ మార్కెట్‌ల నిర్మాణాల ద్వారా స్థానికంగా అభివృద్ధి అవకాశాలతో పాటు ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుతాయి. సులభంగా యాక్సెస్ చేయగల సైట్లలలో నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వం 144 పట్టణ స్థానిక సంస్థలతో వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ల నిర్మాణాలకు టెండర్లు పిలిచింది. ఏడు ప్రాంతాలలో నిర్మాణం పూర్తికాగా 125 చోట్ల పనులు పురోగతిలో ఉన్నాయి.

### వైకుంఠదామం

మరణించిన వారి అంత్యక్రియలు గౌరవప్రదంగా జరగాలని ప్రస్తుతం ఉన్న శ్మశాన వాటికలను మెరుగుపరిచి అదనపు సౌకర్యాలు కల్పించి వైకుంఠదామాలుగా అభివృద్ధి పరచాలని నిర్ణయించి 200 కోట్ల ఖర్చుతో నిర్మాణాలను చేపట్టాలని 453 గ్రపంతాలను గుర్తించింది. ప్రస్తుతం 296 పనులు పూర్తికాగా 145 పనులు పురోగతిలో ఉన్నాయి. దేశంలో ఎక్కడా లేని విధంగా వైకుంఠదామాల నిర్మాణంతో మరణించిన వారి బంధువులకు విశ్రాంతి తీసుకోవడంలో ఇబ్బందులు తొలగిపోయి దహ సంస్కారాలకు మంచి సౌకార్యలు ఏర్పాటు చేసింది. చనిపోయిన వారిని తీసుకుని వెళ్లేందుకు 138 పట్టణ స్థానిక సంస్థలకు 174 వైకుంఠరథాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

### మురుగునీటి నిర్వహణ

రాష్ట్రంలోని అన్ని పట్టణ స్థానిక సంస్థలతో 430కోట్ల రూపాయలు 139 ఫెసికల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లు నిర్మించాలని సంకల్పించి 22 పనులు పూర్తిచేయగా, మరో 18 అతి త్వరలో పూర్తిఅవుతాయి. మిగిలిన 101 పురోగతిలో ఉన్నాయని మార్చి 2023 నాటికి పూర్తిచేసేలా పనులు జరుగుతున్నాయి. జాతీయ స్థాయిలో పారిశుధ్య నిర్వహణలో తెలంగాణ రాష్ట్రం స్వచ్ఛ్ సర్వేక్షణ్ 2022-23 సంవత్సరానికి గానూ 19 అవార్డులను ఇండియా స్వచ్ఛ్ లీగ్ విభాగంలో మూడు అవార్డులు సొంతం చేసుకుని యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. టిఎస్ బిపాస్ చట్టం అమలులోకి వచ్చిన తరువాత పట్టణాల్లో ఇండ్ల నిర్మాణ అనుమతుల ప్రక్రియ సులభతరం అయింది. స్థల విస్తీర్ణం 75 చదరపు గజాల వరకు ఉంటే, ఆ ఇంటి నిర్మాణానికి అనుమతి అవసరం లేదు. 75 గజాల విస్తీర్ణం ఉన్న వారు స్వీయ ధృవీకరణతో సింగిల్ విండో ద్వారా ఆన్‌లైన్ అనుమతులు పొందవచ్చు.

### యుఎల్‌బిలో పారిశుధ్య వాహనాలు

పట్టణ స్థానిక సంస్థలలో ప్రస్తుతం 2548 పారిశ/ధ్య వాహనాలు ఉండగా, మరో 2254 కొత్త వాహనాల కొనుగోలు చేసారు. పట్టణ స్థానిక సంస్థలలో ప్రభుత్వం పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చి 1007 నర్సరీల ఏర్పాటుతో పాటు 2021-22లో 264 లక్షల మొక్కలు 2022-23లో ఇప్పటి వరకు 248లక్షల మొక్కలు నాటారు. 3456 పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి 33.82లక్షల మొక్కలను అందులో నాటారు. 1208 కిలోమీటర్ల మల్టీలెవల్ అవెన్యూ ప్లాంటేషన్‌ను చేపట్టడమైంది. 10శాతం గ్రీన్ బడ్జెట్ కింద మూడు సంవత్సరాలలో 775 కోట్లు కేటాయించినట్లుతెలిపారు. జిల్లా కేంద్రంలో 20 ఎనిమల్ కేర్ సెంటర్స్, మున్సిపాలిటీలలో 368 ఓపెన్ జిమ్‌లను, 772 క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు.

## రైలుపట్టాలపై ప్రేమజంట ఆత్మహత్య

### తెగిపడిన ఇద్దరి తలలు

**నారాయణపేట, డిసెంబరు 25, ప్రభాతవార్త:** గుర్తుతెలియని ఓ ప్రేమజంట రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డ ఘటన నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల కేంద్రంలోని చేగుంట రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం జరిగింది. ఈ సంఘటన రైల్వే ట్రాక్ గ్యాంగ్‌మెన్ పోలీసులకు చెప్పగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి యువతి, యువకుడి మృతదేహాలు, తెగిపడిన తలలు గుర్తించి మృతులు ప్రేమజంటగా అనుమానిస్తున్నారు. పోలీసులు, స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం (తాలూకా), కందనాటి గ్రామానికి చెందిన అనిత (16) పార్లపల్లి గ్రామానికి చెందిన మునికుమార్ (25)వీరిద్దరు అప్పర్ ప్రైమరీ హైస్కూల్‌లో 6వ తరగతి వరకు కలిసి చదువుకున్నారు. బతుకుదెరువు కోసం వీరి కుటుంబసభ్యులు ఇతర ప్రాంతాలకు వలసకూలీలుగా వెళ్తుంటారని అదే క్రమంలో ఇటీవల కృష్ణా మండలంలోని చేగుంట పరిసరాల్లో పత్తి తీయడానికి కూలీలుగా వచ్చి పెద్దలింగప్ప పొలంలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తూ ఉండే వారు. చుట్టుపక్కల ప్రాంతాల రైతులు వీరిని కూలీ పనికి తీసుకెళ్తుంటారని అదే క్రమంలో పరిచయం కాస్తా ప్రేమగా మారింది. వీరిద్దరి ప్రేమ విషయం తెలిసిన తల్లిదండ్రులు నిరాకరించడంతో దీనితో ప్రేమ ఫలించదని తెలిసి ఆదివారం తెల్లవారుజామున గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారని అంటున్నారు. అనంతరం కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

### మరొకరికి తీవ్రగాయాలు

**షాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** అతివేగంగా వెళ్తూ ఓవర్‌టేక్ చేయబోయి ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టగా ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. షాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గురువయ్యగౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... హైతాబాద్ నుండి వెల్స్ పన్ కంపెనీవైపు యాక్టివా (టీఎస్07హెచ్9271) వాహనంపై వెళ్తూ ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టెక్‌చేసి ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టారు. ఈ సంఘ టనలో ఇద్దరు వ్యక్తులు హిమాంశు చతుర్వేది, ఇలంజం చల్లన్ మృతి చెందగా మరొకరు కృష్ణమూర్తికి తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం చేవెళ్ల ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం శంషాబాద్ తరలించారు. ఇద్దరు తమిళనాడుకు చెందిన వ్యకు_లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## రాష్ట్ర సర్కారు ప్రజావ్యతిరేక చర్యలను ఎండగట్టాలి

### ఒబిసి మోర్చా ఐటి, సోషల్ మీడియా సెల్ కన్వీనర్ వెంకటేష్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర సర్కార్ బిసి వర్గాలకు చేస్తున్న అన్యాయాలను సోషల్ మీడియా ద్వారా ఎండగట్టాలని బిజెపి ఒబిసి మోర్చా నిర్ణయించింది. పార్టీ కార్యాలయంలో బిజెపి ఒబిసి మోర్చా రాష్ట ఐటి, సోషల్ మీడియా సెల్ కన్వినర్ ప్యారసాని వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఒబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్‌రాజ్, మోర్చా జాతీయ ఐటి, సోషల్ మీడియా సభ్యులు పెరిక సురేష్, రాష్ట్ర ఐటి సెల్ కన్వినర్ వెంకటరమణలు పాల్గొన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తీర్మానించారు. గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా పేదలకు నెలకు ప్రతి ఒక్కరికి అదనంగా ఐదు కిలోల బియ్యం అందిస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. హైవేలు, రహదారులు నిర్మాణంలో కేంద్రం అందిస్తున్న సాయంపై అవగాహన కల్పించాలన్నారు. కెసిఆర్ సర్కార్ చేస్తున్న అన్యాలని సోషల్ మీడియా ద్వారా చర్చకు తీసుకురావాలని ఈ సందర్భంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఐటి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సురేష్ కిరణ్, జిల్లాల మోర్చా, ఐటి, సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

## సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకే ప్రాధాన్యం

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** సింగరేణిలో తగ్గుతున్న కార్మికులకు అనుగుణంగా నియామకాలు చేపట్టడం లేదు. మరోపక్క రెగ్యు లర్ నియామకాలు కాకుండా కాంట్రాక్టు పద్ధతికే సింగరేణి యాజ మా న్యం మొగ్గు చూపుతోందనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. సింగరే ణిలో ఒకప్పుడు 61,800 మంది కార్మికులు పనిచేసేవారు. బొగ్గు ఉత్పత్తి అప్ప ట్లో తక్కువగా ఉన్నా ఇప్పుడు దాని లక్ష్యం సగానికి పెరిగింది. అయితే కార్మి కుల సంఖ్య మాత్రం 42,200 మందికి తగ్గిపోయింది. అదే సమయంలో సింగరేణి సింగరేణిలో 15వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తే ఇప్పుడు వారి సంఖ్య రెట్టింపు చొప్పున 30వేల మందికి పెరిగింది. మెకా నికల్, బ్లాస్టింగ్, ఎలక్ట్రికల్, ఫిట్టర్, అండర్‌గ్రౌండ్ సపోర్ట్‌మెన్లు, రూఫ్‌బోల్డింగ్, బెల్ట్‌క్లీనింగ్ తదితర 54విభాగాల్లో కాంట్రాక్టు కార్మికులను వినియోగిస్తోంది.

## తొలగించిన తూర్పుకాపులను బిసి జాబితాలో చేర్చాలి

### వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ డిమాండ్

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** బిసి జాబితా నుంచి తొలగించిన తూర్పు కాపులను ప్రభుత్వం బిసి జాబితాలో తక్షణమే చేర్చాలని డిమాండ్




సమావేశంలో మాట్లాడుతున్న హేమసుందర్‌రావు తదితరులు

చేసిన తూర్పు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు జల్లు హేమసుందర్‌రావు మాట్లాడుతూ ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రెండు మాసాలల్లోనే బిసి-డిలో ఉన్న తమ కులాన్ని బిసి జాబితా నుంచి తొలగించడం జరిగిందన్నారు. దీంతో విద్యా, ఉద్యోగ, అనేక రంగాల్లో అవకాశాలను కోల్పోయామన్నారు. ఏకులవృత్తి లేని తాము లేబర్‌ల లాగా పనిచేస్తూ కడుదయనీయమైన దుస్థితిలో ఉన్నామన్నారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షలమంది ఉన్న తమను బిసిడిలో చేర్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రరాష్ట్రంలో ప్రస్తుతం తూర్పుకాపులు బిసిడిగా ఉన్నారన్నారు. కానీ స్వరాష్ట్రంలో గుర్తించకపోవడం విచారకరమన్నారు. ప్రభు త్వం స్పందించి న్యాయం చేయకపోతే ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో దేవాది హరినాథ్, పాతసారి వెంకటరావు, శ్రీనివాస్, అక్యా సుందర్, గిరి తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

**● పాల్గొన్న మంత్రి సత్యవతి రాథోడ్**

**మెదక్ అర్బన్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** మెదక్ సిఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో గిరిజన అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంద ర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్నిమతాలను గౌరవిస్తూ రాష్ట్ర శ్రేయస్సును కోరుకుంటున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మతా లకు ప్రాధాన్యత ఇస్తున్నారని, అందులో భాగంగా క్రైస్తవ సోదరులకు క్రిస్టమస్ సంద ర్భంగా గిఫ్ట్ ప్యాకెట్లు ఇస్తూ గొప్పగా సన్మానించుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోనూ అభి వృద్ధి చెందాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని, దానిపై ఏసుప్రభువు చల్లనిచూపు, నిండుమనసు ఉండాలని కోరారు. కుటుంబసభ్యులతో మెదక్ చర్చిని సంద ర్శించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఇంత గొప్ప మహా దేవా లయం మెదక్‌లో ఉండటం అదృష్టమని, పేదవారి కోసం కట్టిన ఈ మహా దేవాలయం ఆసియా ఖండంలోనే రెండో అతిపెద్ద చర్చిగా ప్రసిద్ధి చెందిందన్నారు. ఏసుప్రభువు చూపిన మార్గాలను అనుసరిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అలాగే మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలకు చర్చి నిర్వాహకులు, గురువులు దీవెనలు అందించి శాలువాలతో సన్మానించారు. అంతకుముందు చర్చి ప్రాంగణంలో కేక్ కట్ చేశారు.



క్రిస్టమస్ కేక్‌ను కట్ చేసిన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# నూతన పిఆర్‌సి కమిటీని నియమించాలి

**బదిలీలు, పదోన్నతులకు అవాంతరాలను తొలగించాలి**

**మెడికల్ బిల్లులను త్వరగా జారీ చేయాలి**

**వజ్రోత్సవ సభల్లో తీర్మానాలు చేసిన ఎస్‌టియు**

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్రం ఏర్పడిన తరువాత ఏర్పాటు చేసిన పీఆర్‌సీ కాలపరిమితి త్వరలోనే ముగుస్తున్నందున వెంటనే నూతన పీఆర్‌సీ కమిటీని ఏర్పాటు చేయాలని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర కౌన్సిల్ తీర్మానం చేసింది. అలాగే బదలీలు, పదోన్నతులకు ఉన్న అవాంతరాలను తొలగించి వెంటనే షెడ్యూల్‌ను జారీ చేయాలని రెండు రోజులపాటు జరిగిన ఎస్‌టీయూ వజ్రోత్సవ సభల్లో జరిగిన 76వ కౌన్సిల్ సమావేశం తీర్మానం చేసిందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి సదానందం గౌడ్, ప్రధాన కార్యదర్శి పర్వత రెడ్డి తెలిపారు. సంఘం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎస్‌టీయూ వజ్రోత్సవ సభలను శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లో నిర్వహించింది. సమావేశాల్లో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి సదానందం గౌడ్, పర్వతరెడ్డితోపాటు ఎమ్మెల్సీ అభ్యర్థి భుజంగరావు, రాష్ట్ర నాయకులు బి రవి, ఎల్ఎం ప్రసాద్, అవంచ సుధాకర్, కరుణాకర్‌రెడ్డి, పోల్‌రెడ్డి, నరసింహారెడ్డి, దయానంద్, శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. సభల్లో చివరి రోజైన ఆదివారం 76వ కౌన్సిల్ సమావేశంను నిర్వహించినట్టు వారు తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో మెడికల్ బిల్లుల మంజూరీలో జాప్యాన్ని నివారించాలని, వేతనేతర బిల్లులను కూడా త్వరగా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో అమలుపరుస్తున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని సరళతరం చేయాలని, ఉపాధ్యాయులకు బోధనే తర పనులు చెప్ప కుండా.. కేవలం బోధనకే పరిమితం చేయాల న్నారు. 317 జీవో అమలుతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యా యం చేయాలని, మిగిలిపోయిన 13 జిల్లాలకు స్పౌజ్‌ను అనుమతించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్‌టీయూ టీఎస్ తరపున హైదరాబాద్-రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉద్యమ నాయకుడు భుజంగరావును ఎమ్మెల్సీగా గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపైనా ఉందని కౌన్సిల్ తీర్మానం చేస్తూ.. భుజంగరావును ఎమ్మెల్సీగా గెలిపించాలని తీర్మానం చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి సీఎం కేసీఆర్ చొరవ చూపాలని కౌన్సిల్ విజ్ఞప్తి చేసిందని నాయకులు తెలిపారు.

## ఆర్టీసి బస్ జప్తు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** న్యాయస్థానం ఇచ్చిన తీర్పును అమలు చేయకపోవడంతో ఆర్టీసీ బస్‌ను జప్తు చేశారు. కర్నాటక రాష్ట్రంలోని సింధనూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఈ సంఘటన జరిగింది. 2016 లో జరిగిన కర్నాటక రోడ్డు రవాణా సంస్థ (కెఎస్ఆర్టీసీ)కు చెందిన బస్ ప్రమాదంలో హనమంతప్ప కబ్బేర్ (48) అనే వ్యక్తి మృతి చెందారు. దీనిపై ఆయన భార్య ఆర్టీసీ అధికారులకు వ్యతిరేకంగా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనికి సంబంధించి ఈ ఏడాది జూన్ నెల 7వ తేదీన రాయచూరు సీనియర్ కోర్టు న్యాయమూర్తి బాధితురాలికి 10.74 లక్షల రూపాయలను పరిహారంగా ఇవ్వాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించింది. అయితే ఇప్పటి వరకూ కోర్టు ఆదేశాలను అమలు చేయకపోవడంతో బాధితురాలు తిరిగి కోర్టును ఆశ్రయించింది. దీంతో న్యాయమూర్తి ఆర్టీసీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయచూర్ డివిజన్ పరిధిలో ఉన్న ఆర్టీసీ బస్సును జప్తు చేయాల్సిం ది గా ఆదేశించారు. దీంతో కోర్టు అధికారులు బాధితురాలితో కలిసి సింధనూరు బస్టాండ్‌లో ఉన్న లింగసుగూరు డిపోకు చెందిన కేఏ 36 ఎన్ 1574 నెంబర్ కలిగిన ఆర్టీసీ బస్‌ను జప్తు చేశారు. బస్టాండ్‌లో ఉన్న బస్సు నుండి ప్రయాణికులను దింపి దాన్ని న్యాయస్థానానికి అప్పగించారు.

## అమ్మకానికి రాజీవ్ స్వగృహ టవర్లు

**ఈసారి ఏకంగా టవర్లనే అమ్మకానికి పెట్టిన హెచ్‌ఎండిఎ**

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** హెచ్‌ఎండిఎ ఇప్పటి వరకు అపార్ట్‌మెంట్‌లను అమ్మకాలకు ఉంది. అయితే ఈ సారి ఏకంగా రాజీవ్ స్వగృహ టవర్లను అమ్మకానికి ఉంచింది. పోచారం, గాజుల రామారంలో అసంపూర్తిగా మిగిలిన రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్‌లను గంపగుత్తగా అమ్మకాలు చేయాలని నిర్ణయించింది. ఈమేరకు నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రజలకు కాకుండా డెవలపర్లు, రియల్టర్లు, నిర్మాణ సంస్థలకు మాత్రమే అవకాశం కల్పించింది. ఆసక్తి ఉన్న వారు జనవరి 30 వేతదిలో దరఖాస్తు చేసుకోవాలని నిర్ణయించింది.

గాజుల రామారంలో చదరపు అడుగును రూ.1350 నుంచి రూ.1650 మధ్య ధరను నిర్ణయించగా, పోచారంలో రూ.1650 వరకు ధర నిర్ణయించింది. డోర్లు, కిటికీలు, ప్లంబింగ్, కరెంటు, ఫ్లోర్ నిర్మాణం, ప్లాస్టింగ్, లిఫ్ట్ నిర్మాణం ఇలా పనులు మిగిలిపోయాయి. పోచారంలో నిర్మాణం దాదాపు పూర్తయిన అపార్ట్‌మెంట్లు, ప్లాట్లను ఆరు నెలలుగా సాధారణ ప్రజలకు హెచ్‌ఎండిఏ విక్రయిస్తుది. ఇంకా మిగిలిన, అసంపూర్తిగా ఉన్న నాలుగు అపార్ట్‌మెంట్ ఇప్పుడు అమ్మనుంది. వీటిలో తొమ్మిది అంతస్తులలో నిర్మించిన ఒక్కో అపార్ట్‌మెంట్‌లో 72 నుంచి 198 వరకు ప్లాట్లున్నాయి. ఈ విక్రయం ద్వారా రూ.237.92 కోట్ల ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

### హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన అయ్యప్ప శతకం పుస్తకావిష్కరణ

**గజ్వేల్, డిసెంబరు 25, ప్రభాతవార్త :** హరిహర పుత్రుడు అయ్యప్ప నామ స్మరణ గజ్వేల్‌లో మార్మో గింది. గురుస్వామి ఉప్పల మెట్టయ్య 35వ మహా పడి పూజ కార్యక్ర మాన్ని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో అది వారం ఘనంగా నిర్వ హించారు. ఈ సంద ర్భంగా అలయ ప్రధాన అర్చకులు చాడనంద బాల శర్మ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గణపతి హవనం, మహా పడిపూజ కార్యక్రమా లను ఘనంగా నిర్వహించి భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. మహా పడిపూజ కార్యక్రమం సందర్భంగా మాలధారణ స్వాములు అయ్యప్పస్వామి భజనలతో దేవాలయ ప్రాంగణ మంతా హోరెత్తింది. మహా పడిపూజ కార్య క్రమంలో భాగంగా హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన అయ్యప్ప శతకం పుస్తకాన్ని కార్యక్రమ సమర్ప కులు రాయరావు విశ్వేశ్వరరావు సమక్షంలో ఉప్పల మెట్టయ్యతో కలిసి అవి ష్క రించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ ఎన్.సి. రాజమౌళితోపాటు అయ్య ప్ప మాలధారణ గురుస్వాములు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



హాస్యబ్రహ్మ శంకరనారాయణ రచించిన అయ్యప్ప శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## బిజెపి ఆఫీస్‌లో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు

**హైదరాబాద్, డిసెంబరు 25, ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాజ్‌పేయి జయంతిని గుడ్ గవర్నెన్స్ డేగా కేంద్రం ప్రభుత్వం నిర్వహిస్తుది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో వాజ్‌పేయి



చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పార్టీ కార్యాలయంలో రక్తదాని శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్యే చింతరాంచంద్రారెడ్డి, మాజీ ఎంపి వివేక్‌లు పాల్గొన్నారు.

# బంగ్లాతో టెస్ట్ సిరీస్ క్లీన్ స్వీప్

## రెండోటెస్ట్‌ను కైవసం చేసుకున్న భారత్




**మీర్పూర్(బంగ్లాదేశ్):** భారత్ బంగ్లాదేశ్‌మధ్య జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్‌మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. శ్రేయస్ అయ్యర్; రవిచంద్రన్ అశ్విన్‌లు చివరివరకూ క్రీజులో నిలిచి భారత్‌ను గెలుపుతీరాలకు చేర్చారు. దీనితో రెండు మ్యాచ్ల టెస్ట్‌సిరీస్‌ను భారత్ క్లీన్‌స్వీప్ చేసింది. బంగ్లాదేశ్ నిర్దేశించిన 145పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్ ఆపసోపాలు పడింది. స్పిన్‌కు అనుకూలించిన పిచ్‌పై పరుగులు కూడగట్టడం సవాల్‌గా మారింది. మూడోరోజు చివరిసెషన్‌లో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్23 ఓవర్లు బ్యాటింగ్‌చేసి ఆటముగిసేసరికి 45/4తో నిలిచింది. నాలుగోరోజు ఆదిలోనే మూడు వికెట్లుకోల్పోయిభారత్ కష్టాల్లోపడింది. అదేసమయంలో బ్యాటర్లు శ్రేయస్ అయ్యర్29, అశ్విన్ 42 పరుగులతో నిలకడగా ఆడుతూ కీలకభాగస్వామ్యం తెచ్చారు. అయ్యర్ దూకుడుపెంచి షకీబ్‌వేసిన 41వ ఓవర్‌లో వరుసగా రెండుఫోర్లు బాదాడు. ప్రస్తుతం 42 ఓవర్లు ముగిసేసరికి భారత్ ఏడు వికెట్లనష్టానికి 111 పరుగులతో ఆడుతోంది.

విజయానికి ఇంకా 34 పరుగులు కావాల్సి ఉంది. మెహిదీవేసిన 47 ఓవర్లలో అద్భుతమైన సిక్స్‌కొట్టిన అశ్విన్ అదే ఊపుతో మరో రెండుఫోర్లు కొట్టిభారత్ లక్ష్యాన్ని పూర్తిచేసాడు. ఒకదశలో బంగ్లా బౌలర్ల ధాటికి బ్యాటర్లు చేతులెత్తేశారు. నాలుగోరోజు తొలిసెషన్‌లోనే స్వల్ప వ్యవధిలో మూడు వికెట్లు నష్టపోయింది. మెహిదీవేసిన 30వ ఓవర్‌మూడో బంతికి నిలకడగా ఆడుతున్న అక్షర్‌పటేల్ 34వద్ద ఔట్ అయ్యాడు. బంగ్లా బౌలర్లలో మెహిదీ ఐదు వికెట్లుతీస్తే షకీబ్ రెండు వికెట్లుతీసాడు. బంతి గింగిరాలు తిరుగుతున్న పిచ్‌పై పరుగులు తీయడం సవాలుగా మారి డిఫెన్స్ ఆడటంలో నిపుణులైన పుజారా శుభమన్ గిల్ స్టంపౌట్ అయిపోయారు. కోహ్లీ 22 బంతులాడి ఒక్కపరుగేచేసి వెనుదిరిగాడు. బంగ్లా తొలి ఇన్నింగ్స్‌లో 227 పరుగులుచేయగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 314 పరుగులుచేసి 87 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం బంగ్లా రెండో ఇన్నింగ్స్‌లో 231 పరుగులకే ఆలౌట్‌కావడంతో భారత్‌కు 145పరుగుల లక్ష్యంనిర్దేశించింది. ఈ మ్యాచ్‌లో అటుబౌలింగ్ ఇటు బ్యాటింగ్‌తోరాణించిన స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆల్‌రౌండర్‌ప్రదర్శనచేసారు. దీనితోఏ అశ్విన్‌కు మ్యాన్‌ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు దక్కింది. అత్యధికపరుగులుచేసిన మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా ఛతేశ్వర్‌పుజారా ఎంపికయ్యారు. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ టోర్నీకి భారత్ మరింతచేరువ అయింది.



# బిష్త్ తిరిగి ఇచ్చేస్తే మెస్సీకి మిలియన్ డాలర్లు!

**బ్యూనస్ ఏరీస్:** ఖతార్‌వేదికగా ముగిసిన ఫిఫా వరల్డ్‌కప్‌ను అర్జంటీనా కైవసంచేసుకున్న సంగతి తెలిసిందే. జట్టులో అన్నీ తనై నడిపించిన మెస్సీ ట్రోఫీ గెలడంతోపాటు 17 ఏళ్లకలను సాకారంచేసుకున్నాడు. ఫిఫా వరల్డ్‌కప్‌లో మెస్సీ ఏడుగోల్స్‌చేసి బెస్ట్ ఫుట్‌బాలర్‌గా గోల్డెన్‌బాల్ అవార్డు అందుకున్నాడు. ఇక అవార్డు అందుకునే క్రమంలో అరబ్‌దేశాల్లో ధరించే బిష్త్ నల్లకోటును ధరించాడు. మెస్సీ ధరించిన బిష్త్‌ను ఖతార్‌రాజు షేక్‌తమిమ్ బిన్ హమద్ ఆల్‌థానీ స్వయంగా ధరింపచేసారు. ఆ నల్లకోటుధర పదిలక్షల డాలర్లు.

అంత విలువైన కోటును మెస్సీకి ఒమన్‌కు చెందిన అహ్మద్ అల్‌బర్వాని అనే ఎంపి బహూకరించాడు. మెస్సీ ధరించిన బిష్త్ వెనక్కి ఇవ్వాలంటూ అహ్మద్ అల్‌బర్వానీ ట్వీట్‌చేసాడు. బిష్త్ ధరిస్తే శౌర్యానికి తెలివితేటలకు ప్రతీక. అయితే మెస్సీ దానిని తిరిగి స్తే ఆతడికి మిలియన్ డాలర్లు అంటే 8.2 కోట్లు ఆఫర్‌గా ఇస్తానని ట్వీట్‌చేసాడు. బిష్త్ మా అరబిక్‌సాంప్రదాయానికి ప్రతీక అని మెస్సీ సాధించిన గొప్పతనానికి గుర్తుగా బిష్త్‌ను తొడిగామని, మాదేశంలో ఉంటేనే బిష్త్‌కు గౌరవం అని అందుకే మెస్సీ బిష్త్ తిరిగి ఇస్తే పదిలక్షల డాలర్లు ఇస్తామని ఆఫర్ ఇచ్చాడు.

# శ్రీలంకటూర్‌లో పాండ్యాకే కెప్టెన్సీ!

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్‌తో వన్డేసిరీస్‌చేజార్చుకున్న భారత్ టెస్ట్‌సిరీస్‌ను మాత్రం క్లీన్‌స్వీప్‌చేసింది. వన్డేలో టీమిండియా సారథి రోహిత్‌శర్మకు గాయం అయి తప్పుకున్న సంగతి తెలిసిందే. టెస్ట్‌సిరీస్‌లోకూడా ఆడలేదు. వచ్చే శ్రీలంక సిరీస్‌కు ఆతడు అనుమానమేనని తెలుస్తోంది.

అలాగే కొత్త సెలక్షన్ కమిటీ వచ్చేవరకూ శ్రీలంకతో తలపడే జట్టును కూడా చేతన్‌శర్మ నేతృత్వంలోని పాత సెలక్షన్‌కమిటీయే ఎంపిక చేస్తుంది. వచ్చే జనవరి మూడునుంచి శ్రీలంకతో సిరీస్‌ప్రారంభం అవుతుంది. స్వదేశంలోజరిగే ఈ సిరీస్‌లో భారత్‌కోసం రెండు బృందాలను చేతన్‌శర్మ టీఎం ఎంపికచేస్తుందని సమాచారం. పరిమిత ఓవర్ల సిరీస్‌లో ముఖ్యంగా టి20 సిరీస్‌లో టీమిండియా పగ్గాలను హార్ధిక్‌పాండ్యాకు అప్పగించాలని బిసిసిఐ డిసైడ్ అయిందని అంచనా.

రోహిత్‌శర్మ గాయంనుంచి కోలుకునే పరిస్థితి లేకపోవడం, నెమ్మదైన ఆటతీరుతో ఓపెనర్ కెఎల్‌రాహుల్ పట్ల అంత ఆసక్తి కనిపించకపోవడంతో పొట్టిఫార్మాట్‌కు కూడా రాహుల్ పనికిరాడని బిసిసిఐ భావిస్తోంది. టి20 ప్రపంచకప్ సెమిఫైనల్‌లో ఇంగ్లండ్‌తోజరిగిన మ్యాచ్‌లో రాహుల్, రోహిత్ ఇద్దరూ నిదానంగా ఆడటం వల్లనే భారత్ భారీ స్కోరుచేయలేకపోయింది. ఈక్రమంలోనే ఈఫార్మాట్‌లో రాహుల్‌కెరీర్ దాదాపు ముగిసినట్లేనని బిసిసిఐ భావించింది.

# డోపింగ్‌టెస్టులో దీపా ఫెయిల్

## రెండేళ్లపాటు తప్పని నిషేధం

**న్యూఢిల్లీ:** భారత జిమ్నాస్టిక్స్ అథ్లెట్ దీపాకర్మాకర్ డోపింగ్ టెస్టులో ఫెయిల్ అయింది. యాంటి డోపింగ్‌టెస్టులో ఫెయిల్‌కావడంతో రెండేళ్ల నిషేధాన్ని ఎదుర్కొంటున్నది. ఇంటర్నేషనల్ జిమ్నాస్టిక్స్ సమాఖ్య జిమ్నాస్టిక్స్ భారత ఫెడరేషన్, నేషనల్ యాంటిడోపింగ్ ఏజెన్సీ నిర్దేశించిన మార్గదర్శకాలు దీపా కర్మాకర్ అనుసరించడంలో విఫలం అయిందని తేలింది. అయితే శాయ్‌కానీ భారత ఫెడరేషన్‌కాని దీపా నిషేధంపై అధికారిక ప్రకటన రాలేదు. జాతీయ అంతర్జాతీయ క్రీడాపోటీల్లో పాల్గొనే అథ్లెట్లు రిజిస్టర్డ్ టెస్టింగ్‌పూల్ కింద రిజిష్టరుచేసుకోవాలి. ఇలా రిజిస్టరు అయిన ప్రతి అథ్లెట్‌ప్రతి ఏడాది యాంటిడోపింగ్ టెస్టుకోసం నమూనాలు సమర్పించాల్సి ఉంటుంది.

శాంపిల్స్ మర్పించకపోతే వారిపై ఏడాదినుంచి రెండేళ్లవరకూ నిషేధం విధిస్తారు. 2016 రియో ఒలింపిక్స్‌లో నాలుగోస్థానంలో నిలిచిన దీపా కర్మాకర్ తృటిలోపతకం మిస్‌చేసుకుంది. 2014 కామన్‌వెల్త్‌గేమ్స్‌లో రజతం, 2015 ఏసియన్ ఛాంపియన్‌షిప్స్‌లో దీపా కర్మాకర్ రజతం సాధించింది.

2018 ఆర్టిస్టిక్ జిమ్నాస్టిక్స్ వరల్డ్‌కప్‌లో మెర్సిన్‌లో స్వర్ణం గెలిచిన ఆమె కొట్‌బస్‌లో రజం సాధించింది. 2015లతో అర్జున అవార్డుపొందిన దీపా 2016లో ప్రతిష్టాత్మక మేజర్‌ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డుసాధించింది.




ప్రపంచటెస్ట్ ఛాంపియన్‌షిప్

# పాయింట్లపట్టికలో నంబర్ 2 భారత్

**ఢాకా:** బంగ్లాదేశ్‌తోజరిగిన రెండు టెస్ట్‌మ్యాచ్‌ల సిరీస్‌ను టీమిండియా క్లీన్‌స్వీప్‌చేయడంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలో రెండో స్థానానికి దూసుకువచ్చింది. వచ్చే ఏడాదిజూన్‌లో జరిగే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌ను వరుసగా రెండోసారి ఆడేందుకు టీమిండియాకు మరోఛాన్స్ వచ్చింది. బంగ్లాతో టెస్ట్‌సిరీస్‌ద్వారా ఎనిమిది విజయాలు సాధించినభారత్ 58.93 పర్సంటేజి పాయింట్లతోరెండోస్థానంలో ఉంది. 13 విక్టరీలతో ఉన్న ఆస్ట్రేలియా 76.92 పాయింట్లతో తొలిస్థానంలో ఉంది. ఇకమూడోస్థానంలో 54.55 పర్సంటేజి పాయింట్లతో దక్షిణాఫ్రికా ఉంది. డిసెంబరు 26నుంచి ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికామధ్య మొదలవుతున్న బాక్సింగ్‌డే టెస్టులో వచ్చే ఫలితంతో ఇపుడున్న స్థానాలుకూడా మారే అవకాశం ఉంది. తర్వాత శ్రీలంక 53.33, ఇంగ్లండ్ 46.97 పర్సంటేజి పాయింట్లతో ఐదారుస్థానాల్లోనిలిచాయి. న్యూజిలాండ్ 25.93 పర్సంటేజి పాయింట్లతోఎనిమిదోస్థానంలో ఉంది. టీమిండియాతో క్లీన్‌స్వీప్ అయిన బంగ్లాదేశ్ 11.11 పర్సంటేజిపాయింట్లతో చివరిస్థానంలోనిలిచింది.

# వాణిజ్యం

# ఈక్విటీ బుల్లిష్, బేరిష్‌లపై అవగాహన ముఖ్యం




**ముంబై, డిసెంబరు 25:** చాలా మంది మార్కెట్లు పడిపోతున్న సమయంలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా మంచి లాభాలను సంపాదించవచ్చని ప్లాన్ చేస్తుంటారు. అయితే ఈ క్రమంలో ఫిజికల్ షేర్లను కొనడంతో పాటు స్టాక్ ఆప్షన్ స్ట్రాటజీలను కూడా ఫాలో అవుతుంటారు. వీటిలో పెట్టుబడి తక్కువ అవసరం ఉండడంతో చాలా మంది ప్రస్తుతం వీటిపై ఎక్కువగా మక్కువ చూపుతుంటారు. ఈ రోజుల్లో చాలా మంది స్టాక్ మార్కెట్లలోకి అనుభవం లేని ఇన్వెస్టర్లు తెలుసుకోవాల్సిన విషయం స్టాక్ ధరలు- బుల్లిష్, బేరిష్, న్యూట్రల్‌అనే మూడు మూమెంట్ కలిగి ఉంటాయి. వార్తలతో సంబంధం లేకుండా ఫండమెంటల్స్ లేదా టెక్నికల్ మార్పుల కారణంగా స్టాక్స్ ధరలు బుల్లిష్, బేరిష్ లేదా న్యూట్రల్ ట్రెండ్‌ను అనుకరిస్తాయని తెలుసుకోవాలి. బుల్లిషన్ ట్రెండ్ అంటే మీరు ఒక స్టాక్ లేదా స్టాక్‌ల సెట్ ధరల్లో కదలికలు భారీగా పాజిటివ్‌గా ఉండాలని ఇన్వెస్టర్ ఆశించడం, ఇలాంటి సందర్భంలో ఇన్వెస్టర్లు షేర్లను ఎక్కువగా కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతున్నారని అర్థం. అంటే వారు లాంగ్ పొజిషన్లను కలిగి ఉన్నారని అర్థం చేసుకోవాలి. బేరిష్ ట్రెండ్ అనేది మనం పైన మాట్లాడుకున్న దానికి పూర్తిగా వ్యతిరేకంగా పని చేస్తుంది. ఇన్వెస్టర్ బేరిష్ మైండ్ సెట్ తో ఉన్నట్లయితే, అతను సెల్లర్‌గా ఉన్నట్లు అర్థం. అలాంటి వారు షార్ట్ పొజిషన్‌తో షేర్లను విక్రయించడానికి సిద్ధంగా ఉంటారు. మీరు స్టాక్‌పై బుల్లిష్‌గా ఉన్నట్లయితే కాల్ ఆప్షన్లను కొనుగోలు చేస్తారు. మీరు కాల్‌ని కొనుగోలు చేసినప్పుడు భవిష్యత్తులో నిర్దిష్ట స్ట్రైక్ ధరకు స్టాక్‌ను కొనుగోలు చేసే హక్కు ఉంటుంది. కాంట్రాక్ట్ గడువు ముగిసే సమయానికి మీరు అంగీకరించిన స్ట్రైక్ ధర కంటే రేటు పెరిగితే, అది మరు చెల్లించిన ప్రీమియంను కూడా కవర్ చేస్తే మీరు లాభం పొందుతారు. మీరు పుట్ ఆప్షన్‌ను స్టాక్ స్ట్రైక్ ధర కంటే తక్కువగా ఉండదని మీరు ఊహిస్తూ పనిచేస్తారు. ఇది ప్రీమియానికి బదులుగా చేయబడుతుంది. స్టాక్ ధర స్ట్రైక్ కంటే ఎక్కువగా ఉంటే పుట్ వ్రాసే వ్యక్తి లాభం పొందుతాడు. వీరికి ప్రీమియం లభిస్తుంది.

# రెండు బ్యాంకులు వడ్డీరేట్లు పెంపు




**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** దేశంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి 2022 సంవత్సరంలో మే నుంచి రిజర్వ్ బ్యాంకు రెపో రేటును పెంచుతూ వస్తుంది. ఆర్‌బిఐ ఈ సంవత్సరం ఇప్పటి వరకు మొత్తం 5 సార్లు రెపోరేటు పెంచింది. ఈ యేడాది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటు దాదాపు 2.25 శాతం పెరిగింది. చివరిసారిగా డిసెంబరు 7, 2022న రిజర్వ్ బ్యాంకు రెపోరేటును 0.35శాతం పెంచిన విషయం విదితమే. ఆర్‌బిఐ రెపో రేటు పెంచడంతో చాలా బ్యాంకులు రుణాలపై వడ్డీరేట్లు పెంచాయి. ఇప్పటికే ఎస్‌బిఐ, బ్యాంకు ఆఫ్ బరోడా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకులు వడ్డీరేట్లు పెంచాయి. తాజాగా ఇండస్ ఇండ్ బ్యాంకు, ఆర్‌బిఎల్ బ్యాంకులు కూడా వడ్డీరేట్లను పెంచాయి. ఈ రెండు బ్యాంకులు తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్ ఆధారిత రుణ రేటును పెంచాయి. రెండు బ్యాంకుల కొత్త ఎంసిఎల్ఆర్ ఎంత పెరిగిందంటే, ఇండస్ ఇండ్ ఎంసిఎల్‌ఆర్‌ని 5 నుంచి 15 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రుణాలు తీసుకున్న వారిపై భారం పడే అవకాశం ఉంది. వడ్డీరేటు పెంపుతో ఇఎంఐ భారం పెరుగుతుంది. బ్యాంకు కొత్త రేట్లు అమల్లోకి వచ్చాయి. ఈ బ్యాంకు రుణాలపై 8.80 శాతం వడ్డీని అందిస్తోంది. ఈ బ్యాంకు 2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల ఎంసిఎల్ఆర్ 10.15శాతానికి పెంచింది. ఆర్‌బిఎల్ బ్యాంకు కూడా వడ్డీ రేట్లు పెంచింది. ఎంసిఎల్‌ఆర్‌ను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. బ్యాంకు అధికారిక వెబ్‌సైట్ ప్రకారం ఆర్‌బిఎల్ బ్యాంకు ఓవర్‌నైట్ ఎంసిఎల్ఆర్ 8.70 శాతానికి చేరుకుంది. కాగా ఒక నెల ఎంసిఎల్ఆర్ 8.80 శాతానికి, 3 నెలల ఎంసిఎల్ఆర్ 9.10శాతానికి, 6 నెలల ఎంసిఎల్ఆర్ 9.50శాతానికి ఒక సంవత్సరం ఎంసిఎల్ఆర్ 9.90 శాతానికి తగ్గించింది.

# జనవరిలో బ్యాంకు హాలీడేస్..




**ముంబై, డిసెంబరు 25:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రతి నెల బ్యాంకు సెలవు దినాల జాబితాను విడుదల చేస్తుంది. ఈ క్రమంలో జనవరి నెలలో బ్యాంకులకు ఎన్ని రోజులు సెలవులో తెలుసుకుందా. జనవరి 1 న్యూ ఇయర్, ఆదివారం కనుక అన్ని చోట్ల సెలవే. జనవరి 2, మిజోరామ్‌లో బ్యాంకులకు సెలవు. జనవరి 3 ఇంఫాల్‌లో బ్యాంకులు క్లోజ్. జనవరి 5 గురు గోబింద్ సింగ్ జయంతి కారణంగా హర్యానా, రాజస్థాన్‌లో సెలవులు. జనవరి 8 ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 14, మకర సంక్రాంతి, రెండవ శనివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 15 కనుమ, ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 22 ఆదివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కారణంగా త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లో బ్యాంకులు పనిచేయవు. జనవరి 25 రాష్ట్ర దినోత్సవం కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో బ్యాంకులు క్లోజ్, జనవరి 26 గణతంత్ర దినోత్సవం కారణంగా అన్ని రాష్ట్రాలకు సెలవు. జనవరి 28 నాల్గోవ శనివారం అన్ని చోట్ల సెలవే. జనవరి 29 ఆదివారం అన్ని చోట్ల సెలవే.

# బైజూస్ సేవలు నిలిపివేత !


**ముంబై, డిసెంబరు 25:** తక్కువ-ఆదాయ కుటుంబాలకు చెల్లించడం కష్టంగా భావించేవారికి ట్యూషన్‌లను విక్రయించడాన్ని నిలిపివేస్తామని బైజూస్ తెలిపింది. నెలవారీ ఆదాయం రూ.25వేల కంటే తక్కువ ఉన్న కుటుంబాలకు దాని కోర్సులను విక్రయించడాన్ని లేదా రుణాలను అందించడాన్ని నిరోధించడానికి, వ్యవస్థాపక భాగస్వామి ప్రవీణ్ ప్రకాష్ కంపెనీ స్థోమత తనిఖీలు చేయడం ప్రారంభిస్తుందని ప్రకటించారు. తల్లిదండ్రులను ప్రలోభపెట్టడానికి కంపెనీ అనైతిక వ్యాపార కార్యకలాపాలకు పాల్పడిందని బైజు కార్యాలయం, కస్టమర్ సేవా విధానాలపై పలు ఆరోపణలు రావడంతో నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపిసిఆర్) సమన్లు జారీచేసింది. వినియోగదారులుకోర్సులను కొనుగోలుచేయడంలో మోసపోయామనిఆరోపించారు. విక్రయ పద్ధతుల కోసం భారతీయ ఎడ్‌టెక్ కంపెనీకి ఈ రకమైన నోటీసు పంపడం ఇదే మొదటిగా భావిస్తున్నారు. కంపెనీ దూకుడు విధానాల వల్ల పిల్లలు, వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల నుంచి కొంత ఉపశమనం పొందారని ఎన్‌సిపిసిఆర్ చైర్‌పర్సన్ తెలిపారు.

# మిడ్ క్యాప్ స్టాక్స్‌ల్లో రిటర్నులు ఎక్కువే!




**ముంబై, డిసెంబరు 25:** 2022 సంవత్సరంలో స్టాక్ మార్కెట్ చాలా ఒడుదుడుకులు ఎదుర్కొంది. 2021లో 24 శాతం ర్యాలీ చేసిన తర్వాత, నిఫ్టీ 50 ఈ సంవత్సరం ఫ్లాట్‌గా ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఈ సంవత్సరం నష్టాల్లో ఉంది. అధిక ద్రవ్యోల్బణం, కఠినతరమైన ద్రవ్య పరిస్థితులు, యుఎస్, ఐరోపాలో మాంద్యం భయం ఈక్విటీలను కుంగదీశాయి. అయినప్పటికీ, నిఫ్టీ దాని మునుపటి ఆల్-టైమ్ గరిష్ట స్థాయిని అధిగమించింది. మరోవైపు నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 2021లో 33,243 గరిష్టస్థాయికి చేరి ఇంకా ఎనిమిది శాతానికి పైగా దూరంలో ఉంది. 2022 చాలా స్టాక్‌లు పడిపోయినప్పటికీ, మిడ్‌క్యాప్‌లు ఇప్పటికీ ఖరీదైనవిగా ఉన్నాయి. నిఫ్టీ 50, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100వాటి 10 సంవత్సరాల సగటు కంటే కొంచెం ఎక్కువగా వాల్యుయేషన్స్‌తో ట్రేడవుతుండగా, నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 దాని దీర్ఘకాలిక సగటు కంటే 30శాతం ప్రీమియంతో ఉంది. 2023 ద్వితీయార్థంలో నిజమైన మిడ్ క్యాప్ మ్యాజిక్ ప్రారంభమవుతుందని షా అభిప్రాయపడ్డారు. అప్పటికి అన్ని అధిక ధర జాబితా లిక్విడేట్ చేయబడి ఉంటుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది, కేంద్ర బ్యాంకులు వృద్ధిని ప్రోత్సహించడానికి వడ్డీరేట్లను తగ్గించడం ప్రారంభిస్తాయి అని ఆయన చెప్పారు. గత 20 సంవత్సరాల డేటా ప్రకారం నిఫ్టీ మిడ్‌క్యాప్ నిఫ్టీ 50 కంటే మూడింట రెండు వంతుల సగటు అవుట్‌పెర్ఫార్మెన్స్ 8శాతంగా ఉంది. గత 10 యేళ్లలో చూస్తే మిడ్‌క్యాప్ ఇండెక్స్ నిఫ్టీ 50 కంటే 25-30శాతం కంటే ఎక్కువగా ఉంది. మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఆదాయ వృద్ధి, 15శాతం వద్ద, ఈ సంవత్సరం నిఫ్టీ కంటే 7శాతానికి మించిపోయిందని గ్లోబల్ బ్రోకరేజ్ సంస్థ జెఫరీస్ తెలిపింది. లార్జ్‌క్యాప్‌ల మాదిరిగానే, మిడ్‌క్యాప్‌లలో కూడా బ్యాంకులు హాట్ ఫేవరెట్‌గా ఉన్నాయి.

# ముడి చమురు ధరలు పైపైకి




**ముంబై, డిసెంబరు 25:** భారతదేశంలో ద్రవ్యోల్బణం ఇప్పటికే అధిక స్థాయిలో కొనసాగుతోంది. ఇక పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై కొత్త ఆందోళన తెరపైకి వస్తోంది. క్రూడాయిల్ ధరలు పెరిగిపోతున్నాయి. గత వారం రోజులుగా అంతర్జాతీయ మార్కెట్లో బ్యారెల్ ధరలో 5డాలర్ల వరకు వ్యత్యాసం ఉంది. అంతర్జాతీయ ముడి చమురు ధరలో 2 శాతం పెరుగుదల కనిపించింది. రష్యా నుంచి ఎగుమతి అవుతున్న ముడి చమురు తగ్గడం వల్ల ఈ బూమ్ కనిపించింది. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 1.4డాలర్లు పెరిగి 82.38 డాలర్లకు చేరుకుంది. నవంబరుతో పోలిస్తే డిసెంబర్‌లో రష్యా బాల్టిక్ చమురు ఎగుమతులు 20శాతం పడిపోయాయి. యూరోపియన్ యూనియన్, జి7 దేశాల తాజా ఆంక్షల తర్వాత రష్యా నుంచి వస్తున్న ముడిచమురు ధరలు తగ్గుముఖం పట్టాయి. మరోవైపు డిసెంబరు 5న రష్యా ముడిచమురు ధరలపై ధర పరిమితి విధించడం జరిగింది. ఇది దాని ఎగుమతులను కూడా ప్రభావితం చేసింది. ధర పరిమితికి ప్రతి స్పందనగా, రష్యా 2023 ప్రారంభంలో ముడి చమురు ఉత్పత్తిని 5 నుంచి 7శాతం తగ్గించవచ్చు. అదే సమయంలో చైనాలో పెరుగుతున్న కరోనా వ్యాప్తి దాని డిమాండ్‌ను తగ్గిస్తుంది. దీంతో గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధర మరింత పెరిగే అవకాశం ఉంది. అలాగే మాంద్యం వచ్చే అవకాశం ఉన్నందున పెట్రోల్, డీజిల్ వాడకంలో తగ్గుదల ఉండవచ్చు. గత వారం రోజులుగా పెరుగుతున్న క్రూడాయిల్ ధరల ట్రెండ్‌ను పరిశీలిస్తే, అందులో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తుంది. డిసెంబరు 19 వారంలో మొదటి రోజు, డబ్ల్యూటిఐ ముడి చమురు ధర బ్యారెల్‌కు 75.89 డాలర్లుగా ఉంది. డిసెంబరు 23న బ్యారెల్‌కు 80 డాలర్ల స్థాయిని దాటింది. అంటే దాని ధరలో 7.23శాతం మార్పు వచ్చింది. అదే సమయంలో దాని ధరలో దాదాపు 5 డాలర్ల వ్యత్యాసం కనిపించింది. మే 21 నుంచి భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14